# సేంద్రీయ వ్యవసాయంతో అధిక దిగుబడులు



మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు 16లో..

వరంగల్ వార్త



వరంగల్, హనుమకొండ, మహబూబాబాద్, జయశంకర్, జనగామ, ములుగు

శుక్రవారం16, డిసెంబర్, 2022 16 పేజీలు

## దండకారణ్యంలో డిజీపి పర్యటన

ఆలుబాక లోని క్యాంప్ కార్యాలయం ప్రారంభం

మవోయిస్టుల చోరబాట్లకు అడ్డుకట్ట

సరిహద్దుల్లో నిరంతర నిఘా

ప్రజల భాగస్వామంతో మందుకు వెళ్తాం

వెంకటాపురం(నూగూరు),ప్రభాతవార్త: మండల పరిధిలోని ఆలుబాకలో నూతనంగా నిర్మించిన క్యాంప్ కార్యాలయాన్ని ప్రారంభించడానికి గురువారం నాడు దండకారణ్యంలో తెలంగాణరాష్ట్ర డిజిపి మహేందర్‌రెడ్డి పర్యటించారు. ప్రత్యేక చాపర్‌లో ఇక్కడికి చెరుకున్న అయన మొదటగా ఇక్కడ ఏర్పాటు చేసిన నూతన క్యాంప్ కార్యాలయాన్ని ప్రారంభించి అనంతరం తెలంగాణ, చత్తీస్‌ఘడ్ సరిహద్దుల్లో తెలంగాణ పోలీసులు అనుసరించాల్సిన వ్యూహం పట్ల దిశానిర్దేశం చేశారు.



2 లో..

## మినీమేడారానికి తగిన ఏర్పాట్లు!

5 శాఖల అధికారులు సమన్వయంతో చూడండి

శాఖల వారీగా అధికారులు చేపట్టిన పనులు వెల్లడి

ఈ సమస్యకు ప్రధాన శాఖల ఉన్నతాధికారులు డుమ్మా కొట్టడంపై పీవో అసంతృప్తి

పూజారుల సమస్యలను కూడా పరిగణలోకి తీసుకుంటాం

ఇంకా నిర్లక్ష్యాన్ని వీడకపోతే కలెక్టర్ దృష్టికి తీసుకుపోతా ఐటిడిఏ పీవో అంకిత్



2 లో..

తాడ్వాయి, ప్రభాతవార్త: మినీ మేడారం జాతరకు భక్తుల రద్దీ పెరుగుతున్నందున్న వచ్చే ఏడాది ఫిబ్రవరిలో నిర్వహించే మినీ మేడారం జాతరకు తగిన ఏర్పాట్లు చేస్తామని ఐటిడిఏ పీవో అంకిత్ అన్నారు. మేడారంలోని ఐటిడిఏ క్యాంపు కార్యాలయంలో సర్పంచ్ చిడం బాబురావు అధ్యక్షతన సమీక్ష నిర్వహించారు. మొదటిసారిగా 5 శాఖల అధికారులు తాము చేపట్టే పనులను వివరించాలని ఏపీవో వసంతరావు సూచించారు.



2 లో..

## మాంగళ్యానికి విలువ రూ.12 లక్షలా..

వేలేరు మండలం పెద్ద మనుషులు చేసిన ఘనకార్యం

పోలీసులను ఆశ్రయించినా ప్రియురాలికి అందని న్యాయం

ఆ నాలుగు లక్షలు పంచుకున్న పెద్ద మనుషులు ఎవరూ

స్టేషన్‌లోనే మందు తాగి ఆత్మహత్యకు పాల్పడిన బాధితురాలు

వేలేరు/వరంగల్ క్రైమ్,ప్రభాతవార్త: ప్రపంచం ఆధునికత వైపు అడుగులు వేస్తున్నా కులాల మాటున ఆడ బిడ్డలు బలి అవుతూనే ఉన్నారు. కుల రాక్షసి మహమ్మారి బారిన పడి ఎందరో జీవితాలు నాశనం చేసు కుంటున్నారు. వివాహం వరకు చేరకుండానే ప్రేమ విషయంలో అడుగడుగునా అంతరంగాల గోడ అడ్డుపడుతూనే ఉంది. తాజాగా ఓ ఆడపిల్ల జీవితం కులం మహమ్మారికి ఆహుతై జీవితాన్ని నాశనం చేసుకోబోయింది.

## పట్టణం పచ్చదనం పరిశుభ్రంగా ఉండేందుకు ప్రణాళికాబద్ధంగా చర్యలు



16లో..

పురపాలకసంఘం అభివృద్ధిపై జిల్లా కలెక్టర్ సమీక్షా సమావేశం

ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ : జనగామ పట్టణం పచ్చదనం పరిశుభ్రతతో ఉండేందుకు ప్రణాళికాబద్ధంగా చర్యలు తీసుకుంటున్నట్లు జిల్లా కలెక్టర్ సిహెచ్.శివలింగయ్య తెలిపారు. గురువారం కలెక్టరేట్ మినీ కాన్ఫరెన్స్ హాల్‌లో జనగామ పురపాలకసంఘం అభివృద్ధిపై అదనపు కలెక్టర్ ప్రఫుల్‌దేశాయ్, కమిషనర్ రజితలతో కలిసి జిల్లా కలెక్టర్ శివలింగయ్య సమీక్ష సమావేశం నిర్వహించారు.

## వైద్యుల నిర్లక్ష్యంతో పసికందు మృతి

2 లో..

భూపాలపల్లి, డిసెంబర్ 15, ప్రభాతవార్త: పుట్టిన పసికందుకు డాక్టర్లు సరైన వైద్యం అందించనందున మృతి చెందిన సంఘటన జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని 100 పడకల ఆసుపత్రిలో గురువారం చోటుచేసుకుంది. పుట్టిన వెంటనే తమ శిశువు మరణం చెందటాన్ని జీర్ణించుకోలేని తల్లిదండ్రులు ఆగ్రహం వ్యక్తం చేసి ఆసుపత్రిలో నిరసన చేపట్టారు. తమ బిడ్డ చనిపోవటానికి డాకర్లు కారణమని ఆరోపిస్తూ స్థానిక పోలీసులకు పిర్యాదు చేశారు.

100 పడకల ఆసుపత్రిలో సంఘటన

సదరు డాక్టర్‌పై చర్యలు తీసుకోవాలని డిమాండ్

పోలీసులకు ఫిర్యాదు చేసిన తల్లిదండ్రులు



# దండకారణ్యంలో డిజీపి పర్యటన

(మొదటి పేజీ తరువాయి..)
విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం మవోయిస్టు రహితరాష్ట్రంగా ఉంచడానికి తెలంగాణ పోలీసులు అహర్నిశలు కృషిచేస్తున్నారని ఇందులో భాగంగానే ఆదిలాబాద్ నుండి కొత్తగూడెం వరకు రాష్ట్ర సరిహద్దులు మొత్తం ప్రతి క్షణం నిఘా ఉంచుతూ ఎక్కడ నుంచి మవోయిస్టులు చొరబడకుండా స్థానిక ప్రజలతో మమైకమై భాగస్వామ్య పద్ధతిలో ప్రజలసహకారంతో అన్ని తెలుసుకోవడం జరుగుతుందన్నారు. అప్పుడే ఇక్కడ ప్రజల అభివృద్ధి సాధ్యం దానితోనే వీరి జీవనప్రమాణాలు మెరుగవుతాయి అని అన్నారు. వారి భాగసామ్యంతో ముందుకు వెళ్తున్నామన్నారు. ఇందులో భాగంగానే ములుగు జిల్లాలో పర్యటించడం జరుగుతుంది అని జిల్లా వ్యాప్తంగా పోలీసుల పనితీరు పరిశీలించడం జరుగుతుందని, ఇక్కడ పనిచేస్తున్న పోలీసుల పనితీరు పట్ల అయన సంతృప్తి వ్యక్తం చేయడంతోపాటు జిల్లా ఎస్పీ సంగ్రామ్‌సింగ్‌పాటిల్‌ను ఆయన అభినందించారు. ఇక్కడి పర్యటన అనంతరం ఆయన ఇక్కడి నుండి భద్రాద్రికొత్తగూడెం జిల్లా కొత్తగూడెంకు చెరుకున్నారు.

**డిజిపి పర్యటన నేపథ్యంలో భారీ బందోబస్తు:**
దండకారణ్యంలో తెలంగాణ డిజిపి పర్యటన నేపథ్యంలో జిల్లా పోలీస్ యంత్రాంగం భారీబందోబస్తు ఏర్పాటు చేసింది. పర్యటన నేపథ్యంలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోండా పూర్తిస్థాయి నిఘా ఏర్పాటు చేయడంతోపాటు పూర్తిస్థాయిలో భద్రతా ఏర్పాట్లు చేసారు. ఈకార్యక్రమంలో ఆయనతోపాటు ఎడిజిపిలు గ్రెహౌండ్స్ శ్రీనివాస్‌రెడ్డి, నాగిరెడ్డి, ఐజిపిలు ప్రభకర్‌రెడ్డి, మహేష్‌లడ్డా, ఎస్పీ సంగ్రామ్‌సింగ్‌పాటిల్, ఏఎస్‌పి అశోక్‌కుమార్, సిఐ శివప్రసాద్, ఎస్సైలు తిరుపతి, ఆర్ అశోక్ పాల్గొన్నారు.






# మాంగళ్యానికి విలువ 12 లక్షలా..

ఆ ప్రేమ ఘనకార్యానికి గ్రామాలలోని కొంత మంది పెద్ద మనుషులు ఇంకా పంచాయితీలు చేస్తూ ఆడపిల్లల జీవితానికి ఓ రేటు కడుతూ కాలం వెళ్లదీస్తున్నారు. పోలీస్ స్టేషన్‌లో ఒప్పందం పేరుతో పెద్ద మనుషులు చేసే అరాచకాలు పెరుగుతూనే ఉన్నాయి. వేలేరు మండలంలోని పీచరు గ్రామంలో ఏకంగా పెద్దమనుషులు పంచాయితీ చేసి అమ్మాయికి అబార్షన్ చేయించి మరీ డబ్బులు ఇవ్వచూపారు. ఈ ఘనకార్యం హన్మకొండ జిల్లాకు కూతవేటు దూరంలో జరగడం ఉమ్మడి జిల్లాలో సంచలనం సృష్టించింది.

**న్యాయ పోరాటం:**
హన్మకొండ జిల్లా వేలేరు మండలం పీచర గ్రామానికి చెందిన మాచర్ల నితిన్ అనే వ్యక్తి తనని ప్రేమించి మోసం చేశాడని ధర్మసాగర్ మండలం ఎలుకుర్తి గ్రామానికి చెందిన బాధితురాలు మాదాసి దివ్య ప్రియుడు ఇంటి ముందు గత మూడు రోజులుగా న్యాయ పోరాటం చేస్తుంది. ప్రియుడు మాచార్ల నితిన్ కుటుంబ సభ్యులు ఇంటికి తాళం వేసి పరారీలో ఉడడంతో ఎం చేయాల్లో అర్థం కాకపోవడంతో వేచి చూస్తోంది. గత కొన్ని సంవత్సరాలుగ ప్రేమించు కుంటున్నామని కొన్ని నెలల కిత్రం కాళేశ్వరంలో పెళ్లి చేసుకొని వరంగల్‌లో రూమ్ తీసుకొని కొన్ని నెలలుగా అక్కడే ఉంటు కాపురం చేశామని అక్కడ తనకి గర్భం దాల్చడంతో వాని కుటుంబ సభ్యులకు విషయం తెలిసి నీది ఏకులం మాది ఏకులం అని తిట్టి వెల్లగొట్టడం జరిగిందని ఆవేదనా వ్యక్తం చేసింది. ధర్మసాగర పోలీస్ స్టేషన్లో పలు మార్లు ఫిర్యాదు చేసానని కొన్ని రోజులకు పెద్ద మనుషులు తన పై ఒత్తిడి తెచ్చి పోలీస్ స్టేషన్‌లో పిటిషన్ వెనక్కి తేచ్చేలా చేశారని నీ కాపురం నిలబెడతాం కేసులు ఎందుకని చెప్పి మా ఇద్దరితోఒక ఒప్పంద పత్రం రాయించుకొని ఇక నుండి ఇరువురు కలసి కాపురం చేసుకుంటామని ఒప్పందం చేసుకొని పోలీస్ స్టేషన్ నుండి పిర్యాదు వెనక్కి తేవడం జరిగిందని తెలిపింది. పెద్ద మనుషులు న్యాయం చేస్తానాని చెప్పి న్యాయం చేయక పోగ అన్యాయం చేశారని అబ్బాయి తల్లిదండ్రులు నన్ను నీది ఏకులం మాది ఏకులం కులం పేరు అడ్డు పెట్టి తన భర్తను విడదీసారని కొంత మంది పెద్ద మనుషుల సమక్షంలో పంచాయితీ చేసి తనని బయపెట్టి ఒప్పించి సంతకాలు తీసుకున్నారని చెప్పింది. ఆ తరువాత నాకు అబార్షన్ జరిగే వరకు నా వెంట తిరుగుతూ నాకు అబార్షన్ చేయించాగానే ముఖం చాటేశారని నాకు అబార్షన్ చేయించు కోడానికి 85000వేల రూపాయాలు నా ఫోన్ పే ద్వారా పంపించారని అబార్షన్ జరిగాక నితిన్ అడ్రస్ లేకుండా పోయాడని తెలియజేసింది.





**నాలుగు లక్షలు ఎక్కడా:**
రెండు గ్రామాలకు చెందిన కొంతమంది పెద్దమనుషులు పోలీస్ స్టేషన్‌లో అమ్మాయి పిర్యాదు చేయడంతో రంగ ప్రవేశం చేసి అమ్మాయిని ఒప్పించి న్యాయం చేస్తానని చెప్పి తెలివిగా పోలీస్ స్టేషన్ నుండి ఫిర్యాదు కాగితాన్ని ఆ అమ్మాయి ద్వారానే తెప్పించి ఆ అమ్మాయికి మంచి చేస్తామని ఇరు గ్రాయాల పెద్దమనుషులు పంచాయితీ చేసి ఎనిమిది లక్షల రూపాయలకు అబ్బాయి తల్లిదండ్రులు దగ్గర ఒప్పందం చేసి అమ్మాయితో అబ్బాయితో సంతకాలు చేయించి ఇరువురిని విడగొట్టి ఆ అమ్మాయికి హన్మకొండలోని ఓ ప్రయివేటు హస్పటల్ లో అబార్షన్ చేయించి నట్టుగా బాధితురాలు చెబుతోంది. ఆ అమ్మాయిని బెదిరించి ఒప్పించడం జరిగిందని బాధితురాలు తెలిపాజేసి తనకు తన భర్తే కావాలనే కేవలం కులం పేరుతో నన్ను వెల్లగొట్టడం న్యాయం కాదని తనకు తగు న్యాయ్యం చేయాలని తిరుగు బాటు చేయడంతో పంచాయితీ వెనకాల ఉన్న పెద్ద మనుషులు తలలు పట్టుకుంటున్నారు. అమ్మాయికి డబ్బులు సకాలంలో చెల్లిస్తే ఈ నాలుగు లక్షల పంచాయాతీ బయటకు వచ్చేది కాదని కక్కలేక మింగలేక దిక్కులు చూస్తున్నారని మండలంలో గుస గుసలు వినిపిస్తున్నాయి.

**సిఐ ఒంటేరు రమేష్ వివరణ కోరగా:**
అమ్మాయి తన భార్య తనకే కావాలని అబ్బాయి ఇంటి ముందు నిరసన చేయడంతో ఇరువురికి కౌన్సిలింగ్ ఇవ్వడం జరిగిందని అన్నారు. ఈ మధ్యకాలంలో ఎం జరిగిందో గురువారం పోలీస్ అవరణలో మందుతాగి ఆత్మహత్య కు పాల్పడిందని అబ్బాయిని అదుపులోకి తీసుకుని విచారణ చేస్తున్నామని తెలిపారు.

నూతన కలెక్టరేట్ భవన సముదాయంలో

# గ్రీనరీ పనులు పూర్తి చేయండి

ఖమ్మం, డిసెంబర్ 15, ప్రభాతవార్త ః
సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలో గ్రీనరీ పనులు త్వరితగతిన పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ విపి గౌతమ్ గురువారం పేర్కొన్నారు. కలెక్టర్, ఖమ్మం మున్సిపల్ కమీషనర్ ఆదర్శ సురభితో కలిసి సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో గ్రీనరీ పనులు పురోగతిని క్షేత్రస్థాయిలో పరిశీలించారు. అగ్రిమెంటులో సూచించిన ప్రకారం గ్రీనరీ పనులు, మొక్కలు నాటడం చేయలన్నారు. ప్లాన్ ప్రకారం ఏఏ మొక్కలు ఎక్కడ నాటాలో కలెక్టర్ పరిశీలించారు. గ్రీనరీకి సంబందించి మొక్కలు చేరుకున్నట్లు ఆయన తెలిపారు. నాటడం, సంరక్షణ చర్యలు చేపట్టడం చేయాలన్నారు. భవన నిర్మాణ పనుల పురోగతిని పరిశీలించారు. లిప్టుల ఏర్పాటు పూర్తి అయినట్లు ఆయన అన్నారు. మిగులు పనులు వేగంగా పూర్తి చేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. కలెక్టర్ తనిఖీలో జిల్లా ఉద్యానవన అధికారిని అనసూయ, ఆర్అండ్‌బి ఇఇ శ్యామ్‌ప్రసాద్, ఏఈఈ విశ్వనాథ్, అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# మినీమేడారానికి తగిన ఏర్పాట్లు!

(మొదటి పేజీ తరువాయి..)
ఈ క్రమంలో ఆయా శాఖల అధికారులు తాము చేపట్టబోయే పనులను సమీక్షలో వెల్లడించారు. మినీ మేడారం జాతరకు పారిశుద్ధ్య పనుల కోసం 200ల మంది కూలీలను ఏర్పాటు చేస్తామని జాతరలో పారిశుద్ధ్యం లేకుండా చూస్తామన్నారు. అదేవిధంగా ఆర్టీసీ బస్సులను భక్తులకు అనుగుణంగా నడుపుతామన్నారు. త్రాగునీటి సమస్య లేకుండా జాతర పరిసరాలలోని ప్రధాన ఏరియాలో బ్యాంకులను ఏర్పాటు చేస్తామన్నారు. విద్యుత్ శాఖ అధికారులు మాట్లాడుతూ .. మినీ జాతరకు ముందుగానే కరెంటు పనులను సిద్ధం చేస్తామన్నారు. ఈ సందర్భంగా ఐటిడిఏ పీవో మాట్లాడుతూ .. 5 శాఖల అధికారులు ఐటిడిఏ ఆధ్వర్యంలో చేపట్టేందుకు ప్రణాళికను సిద్ధం చేయాలని అన్నారు. దేవాదాయ శాఖ అధికారులు కూడా వీరితో కలిసి నివేదిక రూపొందించి కలెక్టర్‌కు సమర్పించాలని అన్నారు. మినీ జాతరపై ఉన్నతాదికారులు దుమ్మా కొట్టడంతో అసంతృప్తిని వ్యక్తం చేశారు. ఇప్పటికైనా అదికారులు నిర్లక్ష్యం వీడకపోతే కలెక్టర్ దృష్టికి తీసుకుపోతామన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్టీసీ, విద్యుత్‌శాఖ, నీరుపారుదల శాఖ, మిషన్‌భగీరథ, శిశుసంక్షేమశాఖ అదికారులు, సమ్మక్కసారలమ్మ పూజారులు సిద్దబోయిన జగ్గారావు, మునేందర్, సమ్మయ్య, స్వామి, బొక్కెన్న తదితరులు పాల్గొన్నారు.
ఫోటో రైటప్

# వైద్యుల నిర్లక్ష్యంతో పసికందు మృతి

(మొదటి పేజీ తరువాయి..)
శిశువు మృతి విషయంలో విచారణ చేపడతామని ఆసుపత్రి సూపరెండెంట్ డాక్టర్ ఆకుల సంజీవయ్య వెల్లడించటంతో తల్లిదండ్రులు తమ నిరసన కార్యక్రమంను విరమించారు. వివరాలు ఇలా ఉన్నాయి. జయశంకర్ భూపాలపల్లి జిల్లా బస్వరాజుపల్లి గ్రామానికి చెందిన ఈరగాని మమత పురిటి నొప్పులతో బుధవారం రాత్రి మంజూర్‌నగర్‌లోని ప్రభుత్వ 100 పడకల ఆసుపత్రిలో చేరారు. గురువారం తెల్లవారుజామున సాధారణ ప్రసవం చేసిన క్రమంలో శిశువుకు ఊపిరిఆడక పోవటంతో మృతి చెందింది. కాగా శిశువు మృతి చెందుటకు గల కారణాలను ఆసుపత్రికి చెందిన డాకర్లు తల్లిదండ్రులు మమత, తిరుపతికి తెలిపకపోగా పట్టించుకోకుండా శిశువును వదిలి వెళ్లారు. ఆగ్రహం వ్యక్తం చేసిన శిశువు తండ్రి తిరుపతి ఆందోళన చేపట్టారు. డాక్టర్ల నిర్లక్ష్యం వలన తన శిశువు మృతి చెందిందని ఆరోపించారు. దీంతో ఈ విషయం తెలుసుకున్న పోలీసులు ఆసుపత్రికి వెళ్లి సమస్యను అడిగి తెలుసుకున్నారు. నిర్లక్ష్యంగా వ్యవహరించిన డాక్టర్లపై చర్యలు తీసుకోవాలని పోలీసులకు పిర్యాదు చేశారు. శిశువు మృతి పట్ల స్పందించిన ఆసుపత్రి సూపరెండెంట్ డాక్టర్ ఆకుల సంజీవయ్య ఈ విషయంలో విచారణ చేపట్టి ఈ సంఘటనకు బాధ్యులైన వారిపై చర్యలు తీసుకుంటామని వెల్లడించారు.

# చర్లలో కలెక్టర్ పర్యటన

**-ప్రభుత్వ హాస్పటల్ పరిశీలన**

చర్ల ప్రభాతవార్త:
చర్ల మండలంలోని ప్రభుత్వ వైద్యశాలను జిల్లా కలెక్టర్ దురిశెట్టి అనుదీప్ గురువారం సందర్శించారు. మొదట మండల కేంద్రంలోని వైద్యశాలలో సుమారు కోటి నలభై లక్షల రూపాయల వ్యయంతో నూతనంగా నిర్మితం అవుతున్న ఎన్‌సిహెచ్ భవన నిర్మాణ పనులను పరిశీలించారు. పనులు జరుగుతున్న తీరుపై సంబంధిత ఇంజనీరింగ్ అధికారులను అడిగి తెలుసుకున్నారు. త్వరితగతిన పనులు పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. హాస్పిటల్‌కి వచ్చే రోగుల గురించి వైద్యాధికారులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం కొయ్యూరు సిహెచ్‌సీ సందర్శించి యునైసెఫ్ సహకారంతో ఏర్పాటు చేసిన వాటర్ ప్లాంట్‌ను ప్రారంభించారు. అనంతరం రికార్డులను పరిశీలించగా సరిగా అప్ డేట్ లేకపోవడంతో సిబ్బందిని మందలించారు. రోగులకు సత్వర వైద్య సేవలు అందించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్యాధికారి శిరీష, అడిషనల్ డిఎం అండ్ హెచ్‌వో రాజ్‌కుమార్, తహసీల్దార్ భరణిబాబు, వైద్యాధికారి శ్రీధర్, ఎపి ఎంవో చింతా సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.



# రైలుకిందపడి వ్యక్తి ఆత్మహత్య



జనగామ టౌన్, డిసెంబరు15 ప్రభాతవార్త : ఆర్థిక ఇబ్బందులతో రైలుకిందపడి ఓ వ్యక్తి ఆత్మహత్య చేసుకున్న సంఘటన గురువారం జరిగింది. రైల్వే పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. దేవరుప్పుల మండలం చిన్నమడూరు గ్రామానికిచెందిన అక్కనపెల్లి ప్రశాంత్ (28) అనే వ్యక్తి వృత్తిరిత్యా బంగారం పని చేసుకుంటు జీవనం సాగిస్తున్నాడని, ప్రస్తుతం జనగామలో నివాసం ఉంటున్న ప్రశాంత్ ఆర్థిక ఇబ్బందులతో గురువారం జనగామ రైల్వేస్టేషన్ పరిధిలో గుర్తు తెలియని రైలుకిందపడి ఆత్మహత్యకు పాల్పడినట్లు తెలిపారు. పంచనామ అనంతరం మృతదేహాన్ని కుటుంబ సభ్యులకు అప్పగించి కాజీపేట ఎస్ఐ కె.అశోక్‌కుమార్ కేసు దర్యాప్తు చేస్తున్నారన్నారు.

# 31 వ రోజు మహా అన్నదానం అభిషేకాలు

నర్సంపేట, డిసెంబర్ 15, ప్రభాతవార్త

31 వ రోజు మహా అన్నదానం అభిషేకాలు నర్సంపేట పట్టణం యందు శ్రీ శ్రీ ధర్మశాస్త్ర అయ్యప్ప దేవాలయం ప్రాంగణంలో ఆలయ సేవ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ శింగిరికొండ మాదవశంకర్ గుప్తా ఆధ్వర్యంలో 31 వ రోజు కొనసాగుతున్న మండల పూజ మహక్షత్సవం మహా అన్నదానం కార్యక్రమంలో పాల్గొన్న వంగేటి కిషోర్ కుమార్ గుప్తా సన్మదిన వేడుకలు, షష్టిపూర్తి సందర్భంగా ఆలయంలో స్వామివారికి అభిషేకాలు జరిపించగా అన్నదాతలు వగేటి కిషోర్ కుమార్ అనురాధ, ఎస్.కె అరాఫత్ తల్లి అమీరాభీ, మోతే జైపాల్ రెడ్డి, వెనుక తల ఇంద్రయ్య, వీరమ్మ, నిహారిక, అనిల్, రాయప్స్‌లు పాల్గొనగా, ఆలయ చైర్మన్ చేతుల మీదుగా నూతన వస్త్రాలు స్వీకరించి స్వామివారికి శిరస్సు పై నైవేద్యం శరణు ఘోష కీర్తనలతో పడిమెట్ల జ్యోతులు వెలిగిస్తూ మాలదర స్వాములకు భిక్ష వడ్డించగా అన్నదాత సుఖీభవతో భక్తులు స్వాములు భక్తి పరవశం అయ్యారు. ఈ కార్యక్రమంలో మాదారపు చంద్రశేకర్ గుప్తా, శ్రీరం ఈశ్వరయ్య, వంగేటి గోవర్ధన్ గుప్తా పద్మావతి, బాల్నే సర్వేషం, శ్రీరాముల శంకరయ్య, భూపతి



అక్ష్మీనారాయణ, దోమకుంట్ల సదానందం(నందయ్య), బండారి దామోదర్ గుప్తా, పుల్లూరి కపిల్ స్వామి గౌడన, అడ్డగట్ల మల్లయ్య, గోగుల రాణా ప్రతాపరెడ్డి, గందే సంజీవరావు, మర్రి యాదగిరి, గురుస్వాములు, ఆలయ నిత్య అర్చకులు నిరాకర సాహూ, దేవిష్ మిశ్రా, ఆలయ సిబ్బంది గుమస్తా దేశి రాము సాయి, వంటశాల గోపి సుమన్, మహిళలు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# నిరుపేద కుటుంబానికి బియ్యం అందజేత



దుగ్గొండి, డిసెంబర్ 15, ప్రభాతవార్త

మండలంలోని చాపలబండ గ్రామానికి చెందిన మాటూరి రమ్య వివాహానికి ఆపద్భాందువుల ఫౌండేషన్ సౌజన్యంతో 50 కేజిల బియ్యం, నిత్యవసర సరుకులను ఆపద్భాందవుల ఫౌండేషన్ ప్రతినిధి మందపల్లి పాఠశాల ప్రధానోపాధ్యాయులు కర్ణకంటి రాంమ్మూర్తి అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిరుపేద కుటుంబానికి చెందిన మోటూరి రమ్య ఈ నెల 18న వివాహం జరుగుతుందన్నారు. పెళ్లి కూతురికి అండగా నిలిచి మనోధైర్యం కల్పిస్తారన్నారు. ఆప ద్భాందవుల ఫౌండేషన్ నిరుపేద లకు అండగా నిలిచి అనునిత్యం సేవలందిస్తామన్నారు. మందపల్లి సర్పంచ్ మొగ్గం మహేందర్, స్థానికులు మాచినపల్లి రాజేందర్, సలేంద్ర, బిక్షపతి, ఆచార్యులు, శ్రీధర్, మాటూరి దక్షిణమూర్తి తదితరులు ఉనారు.

# నాణ్యత ప్రమాణాలతో నిర్మాణం చేపట్టాలి

దుగ్గొండి, డిసెంబర్ 15, ప్రభాతవార్త

నాణ్యత ప్రమాణాలతో నిర్మాణ పనులు చేపట్టాలని మండల ప్రత్యేకాధికారి శ్రీనివాస్‌రావు అన్నారు. మండలంలోని దేశాయి పల్లి, అడవిరంగాపురం గ్రామాల్లో గురువారం మన ఊరు మనబడి నిర్మాణ పనులను పరిశీలించారు. అనంతరం నిర్మాణ పనులు తిరిగి వివరాలు సేకరించారు. గదులను ఎలా నిర్మాణం చేస్తున్నారు. మౌళిక వసతులు కల్పించే విధంగా చేయాలన్నారు. త్వరగా పూర్తి



చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో డీఈ ఇజ్జగిరి, పిఆర్ఎఇ వెంకటేశ్వర్లు, ఎంఇవో చదువుల సత్యనారాయణ, సర్పంచ్ కొండెం రమాదేవి, విజేందర్‌రెడ్డి, హెచ్‌ఎం కనకయ్య ,బాబు తదితరులు పాల్గొన్నారు.

## నేరాలు-దారుణాలు

## ప్రజాసంగ్రామ యాత్రకు తరలిన బిజెపి శ్రేణులు



నెక్కొండ, డిసెంబర్ 15, ప్రభాతవార్త

బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్ ఐదో విడత ప్రజా సంగ్రామ యాత్ర ముగింపు సమావేశానికి కరీంగర్‌లో జరగనున్నదని ఇట్టి సమావేశానికి మాజీ ఎంపిపి గటిక అజయ్‌కుమార్ వాహనాలను జెండా ఊపి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సొంటిరెడ్డి వేణుగోపాల్‌రెడ్డి, పులి ప్రసాద్, శ్రీరాంగం శ్రీనివాస్, సొల్లేరి రవి, కక్కెర్ల అనిల్ తదితరులు పాల్గొన్నారు.

## నేడు గణిత ప్రతిభా పరీక్షా

నెక్కొండ, డిసెంబర్ 15, ప్రభాతవార్త

గణిత మేధావి శ్రీరామానుజన్ జన్మదినాన్ని పురస్కరించుకొని మండల స్థాయి గణిత ప్రతిభ పరీక్ష నెక్కొండ హైస్కూల్ నందు నిర్వహించారు. మండలంలోని ఉన్నత పాఠశాలల విద్యార్థులు పాల్గొని నెకొనంకడ టీఎంఎఫ్ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు బీవీ భాస్కర్‌రెడ్డి, టీ.రవీంద్రనాథ్‌లు ఒక ప్రకటనలో తెలిపారు. ప్రతి పాఠశాల నుండి ముగ్గురు విద్యార్థుల చొప్పున పాల్గొనాలని కోరారు. వారిని ఉపాధ్యాయులు ప్రోత్సహించి కార్యాలయం విజయవంతం చేయాలని కోరారు.

## అధిక మెజారిటీ లక్ష్యంగా ముందుకు దూసుకెళ్తున్న బిఆర్ఎస్ అభ్యర్థి

ఎల్లారెడ్డిపేట, ప్రభాతవార్త :



రాజన్న సిరిసిల్ల విద్యుత్ సహకార సంఘం(సెస్) ఎన్నికల్లో భాగంగా బిఆర్ఎస్ పార్టీ ఎల్లారెడ్డిపేట సెస్ డైరెక్టర్ అభ్యర్థి వరుస కృష్ణహరి, జడ్పీటీసీ చీటి లక్ష్మణరావు, ప్యాక్స్ చైర్మన్ కృష్ణారెడ్డితో కలిసి పోతిరెడ్డిపల్లె గ్రామంలో గురువారం తొలిరోజు ప్రచారం ప్రారంభించారు. అభ్యర్థి కృష్ణహరి ప్రతి ఓటరు రైతులను కలిశారు. పోతిరెడ్డిపల్లె గ్రామ రైతులందరూ ముక్కుసూటిగా ఏకగ్రీవంగా మంత్రి కేటిఆర్ బలపరిచిన తనను భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ తిరుపతి, బిఆర్ఎస్ మండల సోషల్ మీడియా కన్వీనర్ సుధాకర్‌రావు, కేడిసిసి డైరెక్టర్ సుధాకర్, గ్రామశాఖ అధ్యక్షుడు తిరుపతి, యూత్ అధ్యక్షుడు సతీష్, బిఆర్ఎస్ నాయకులు రఘు రాములు, శ్రీనివాస్‌రెడ్డి, తిరుపతి, నర్సయ్య, ఎల్లయ్య, లింగయ్య, ప్రభాకర్, రమేష్, బాబు, మల్లయ్య, పెద్దుల్, రాజేశం, మల్లయ్య, శంకరయ్య, వెంకట్రావు, రాజయ్య, లింగయ్య, నర్సయ్య, రామస్వామి, సంతోష్, పాల్గొన్నారు.

## నిరుపేద ఆడబిడ్డ పెళ్లికి లగిశెట్టి చేయూత

**– పుస్తెమట్టెలు అందజేత**



తంగళపల్లి, ప్రభాతవార్త : తంగళపల్లి మండలంలోని మండేపల్లి గ్రామంలో ఇద్దరు నిరుపేద ఆడబిడ్డ పెళ్లిళ్లకు పుస్తెమట్టెలను లగిశెట్టి శ్రీనివాస్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ లగిశెట్టి శ్రీనివాస్ అందజేశారు. ఈ సందర్భంగా లగిశెట్టి శ్రీనివాస్ మాట్లాడుతూ ఆడబిడ్డల పెండ్లిలకు తనవంతు సాయంగా పుస్తె, మట్టెలు అందించడం సంతోషంగా ఉందన్నారు. అనంతరం వధువు కుటుంబ సభ్యులు లగిశెట్టి శ్రీనివాస్‌కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక గ్రామ సర్పంచ్ గణప శివజ్యోతి, ఎంపీటీసీ బుస్స స్వప్న లింగం, చిన్నలింగాపూర్ ఎంపిటిసి బైరినేని రాము, గ్రామ నాయకులు సింగం శశికుమార్, ఆశ రాజేష్, రెడ్డి పరశురాం, రెడ్డి రాకేష్, బైరి అనిల్, గుర్రం శ్రీకాంత్, గోనపల్లి రాము, గోనపల్లి వెంకన్న, ట్రస్టు సభ్యులు ద్యావనపల్లి రామకృష్ణ, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

02బి
-----
ఫోటో

పరకాల వార్త

# అంగన్‌వాడి కేంద్రాన్ని పరిశీలించిన ఎంపిపి

రాయపర్తి, డిసెంబర్ 15, ప్రభాతవార్త



తెలంగాణ రాష్ట్ర పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధిఅండ్ ఆర్‌డబ్ల్యుఎస్‌శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు ఆదేశాల మేరకు మండలంలోని రాగన్నగూడెం గ్రామఅంగన్వాడి కేంద్రాన్ని ఎంపిపి జినుగు అనిమిరెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా చిన్న పిల్లలతో మాట్లాడి వారి సౌకర్యాలు అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి రంగుకుమార్‌గౌడ్, సర్పంచ్ రెంటాల గోవర్ధన్‌రెడ్డి, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి పూస మధు, ఎంపిటిసిల ఫోరమ్ మండల అధ్యఓఉడు ఐత రామ్‌చందర్, ఎంపిటిసి నెకొనంకడ రజితవీరస్వామి, మాజీ ఎంపిటిసి కంది ప్రభాకర్, మండల పార్టీ మహిళా ఉపాధ్యక్షులు సరికొండ నవల, గ్రామ పార్టీ అధ్యక్షుడు రెంటల రాజ్‌రెడ్డి, మండల నాయకులు చందురామ్, కిషన్ తదితరులు పాల్గొన్నారు.

# లంక దశ దిన కర్మలకు హాజరైన సూర్య

అశ్వాపురం,డిసెంబర్15,ప్రభాతవార్త.



నెల్లిపాకబంజర పంచాయతీలోని టేకులగుట్టలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్త లంక సత్యనారాయణ ఇటీవల మృతిచెందగా గురువారం దశ దిన కర్మలు నిర్వహించారు.ములుగు ఎమ్మెల్యే దనసరి సీతక్క తనయుడు సూర్య కార్యక్రమానికి హాజరై మృతుని చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించి,కుటుంబ సభ్యులకు మనోధైర్యాన్ని కల్పించారు. పార్టీ సీనియర్ నాయకులు గాదె కేశవరెడ్డి,మండల అధ్యక్షులు ఒరుగంటి బిక్షమయ్య,బీసీ సెల్ మండల అధ్యక్షుడు బచ్చు వెంకటరమణ,ఎస్సీ సెల్ అధ్యక్షుడు మచ్చా నర్సింహారావు,నాయకులు బొల్లినేని సురేష్,గజ్జి మనోజ్,మల్లెం కరణ్‌కుమార్,పర్షిక ఆది పాల్గొన్నారు.

# బీటీపీఎస్ బూడిదను వెంటనే తొలగించేలా చర్యలు తీసుకోవాలి

## -బీజేపీ ఆధ్వర్యంలో సీఈకి వినతి

మణుగూరు, ప్రభాతవార్త, డిసెంబర్15:



భద్రాద్రి థర్మల్ పవర్‌స్టేషన్(బీటీపీఎస్) నుంచి వచ్చే బూడిదతో గోదావరి ప్రాంతంలో ఒక పాయ సుమారు 15 అడుగుల వరకు బూడిద చేరి రైతులకు నీరు అందే పరిస్థితి లేనందున సుమారు 200 ఎకరాలు యాసంగి వరి పంట వేసే అవకాశం లేదని వెంటనే బూడిద తొలగింపుకు చర్యలు తీసుకోవాలని కోరుతూ బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు జంపన సీతారామరాజు గురువారం బీటీపీఎస్ సీఈ బి. బిచ్చన్నను కలిసి వినతి పత్రం అందజేశారు.ఈ కార్యక్రమంలో రైతులు రాములు, జనార్ధన్, రమేష్, రామచంద్రయ్య, సర్వయ్య, రామచంద్రు పాల్గొన్నారు.

# పేద ప్రజలకు భరోసా సీఎంఆర్ఎఫ్

రాయపర్తి, డిసెంబర్ 15, ప్రభాతవార్త



పేద ప్రజలకు సీఎం రిలీఫ్‌ఫండ్ భరోసాను ఇస్తుందని రాష్ట్ర పంచాయతీరాజ్ గ్రామీణ అభివృద్ధి శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు మండలంలోని రాగన్నగూడెం గ్రామంలో వివిధ గ్రామాలకు చెందిన లబ్ధిదారులు రాములమ్మ 60వేలు, సీహెచ్ విజయ 25000 హెచ్ మౌనిక 60వేలు(ఏకతండా) ఎం అరుణ్‌కుమార్ ఒకలక్ష రెండు లక్షల 45వేల రూపాయల సీఎం రిలీఫ్‌ఫండ్ చెక్కులను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి జినుగు అనిమిరెడ్డి, జడ్పిటిసి రంగుకుమార్‌గౌడ్, టిఆర్ఎస్ మండల పార్టీ ప్రధాన కార్యదర్శి పూస మదు, సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షుడు రెంటాల గోవర్ధన్‌రెడ్డి, సర్పంచ్‌లు భూక్య దీప్లానాయక్, మునావత్ అమ్మి మాంజ్యనాయక్ పాల్గొన్నారు.

# మన ఊరు మన బడి పనులు త్వరిత గతిన పూర్తి చేయాలి

రాయపర్తి, డిసెంబర్ 15, ప్రభాతవార్త

ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధే ధ్యేయంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా ప్రవేశపెట్టిన మన ఊరు మనబడి పనులను త్వరగా పూర్తి చేయాలని స్పెషల్ ఆఫీసర్ నరేష్‌కుమార్ నాయుడు అన్నారు. గురువారం మండల కేంద్రంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో మన ఊరు మన బడి పథకం నుండి మంజూరైన అభివృద్ధి పనులపై అధికారులు, పాఠశాల ఉపాధ్యాయులు, స్కూల్ చైర్మన్‌లతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఎంపిపి జినుగు అనిమిరెడ్డి, జడ్పిటిసి రంగుకుమార్‌గౌడ్, ఎంపిడిఓ జీ.కిషన్, ఎంఈవో నోముల రంగయ్య, ఎంపీవో రామ్మోహన్, డీఈలు, ఏఈలు వివిధ గ్రామాల సర్పంచ్‌లు, ఎంపిటిసిలు స్కూల్ కమిటీ చైర్మన్లు తదితరులు పాల్గొన్నారు.



# ప్రభుత్వం ఆధ్వర్యంలో క్రిస్మస్ వేడుకలను నిర్వహించుకోవాలి

ప్రభాతవార్త ప్రతినిధి- హన్మకొండ:

ప్రభుత్వం ఆధ్వర్యంలో క్రిస్మస్ వేడుకలను ఘనంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేయాలని రాష్ట్ర ప్రభుత్వ చీఫ్ విప్ వినయ్‌భాస్కర్ అధికారులను ఆదేశించారు. గురువారం కలెక్టరేట్ మీటింగ్ హాల్ నందు ప్రభుత్వ చీఫ్ విప్ జిల్లా కూడా చైర్మన్ సుందర్‌రాజ్ యాదవ్, కలెక్టర్ రాజీవ్‌గాంధీ హనుమంతుతో కలిసి క్రిస్మస్ వేడుకల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా చీఫ్‌విప్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు ఆదేశాల మేరకు అన్ని పండులను ప్రభుత్వం ఆధ్వర్యంలో ప్రజలు ఎంతో సంతోషంగా జరుపుకుంటున్నారన్నారు. ఈ సంవత్సరం కూడా క్రిస్మస్ సందర్భంగా



ప్రభుత్వం అన్ని ఏర్పాట్లు చేస్తుందని తెలిపారు. క్రిస్మస్‌ను పేదలు కూడా సంతోషంగా జరుపుకోవాలని ఆలోచనతో పేదలలకు ప్రభుత్వం గిఫ్ట్ ప్యాక్‌లు దుస్తులు పంపిణి చేస్తున్న విషయాన్ని గుర్తు చేశారు. క్రిస్మస్ పండుగా సందర్భంగా ప్రభుత్వం రెండు వేల మంది నిరుపేదల క్రైస్తవులకు దుస్తుల పంపిణి కార్యక్రమాన్ని చేపట్టిందని ఈ కార్యక్రమాన్ని ఉత్సవ కమిటీ స్థానిక తహసీల్దార్ పరిశీలించి అర్హులైన నిరుపేద క్రైస్తవులను ఎంపిక చేసి పంపిణీ చేయడం జరిగిందన్నారు. రాజీవ్‌గాంధీ హనుమంతు మాట్లాడుతూ ప్రభుత్వ సూచించిన మేరకు క్రిస్మస్ వేడుకలు నిర్వహిస్తామని తెలిపారు. చీఫ్‌విప్ కేక్ కట్ చేసి పాస్టర్‌లకు అందజేశారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ సంధ్యారాణి, డీఆర్వో వాసుచంద్ర, పరకల, ఆర్డీవో రాము, జిల్లా మైనార్టీ సంక్షేమ అధికారి శ్రీనివాస్, రెవిన్యూ, మున్సిపల్ అధికారులు పాల్గొన్నారు.

# గిరివికాసంలో పెండింగ్‌లో ఉన్న సర్వీసులను వెంటనే మంజూరి చేయాలి

ప్రభాతవార్త ప్రతినిధి- హన్మకొండ:



గిరివికాసంలో పెండింగ్‌లో ఉన్న సర్వీలను వెంటనే మంజూరు చేయాలని ఎన్‌పీడీసీఎల్ సంస్థ చైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్ అన్నమనేని గోపాల్‌రావు అన్నారు. గురువారం విద్యుత్ భవన్‌లో చైర్మన్‌తో పాటు డైరెక్టర్లు బి.వెంకేశ్వరరావు, పి.గణపతి, పి.మోహన్‌రెడ్డి, వి.తిరుపతిరెడ్డి ఆదిలాబాద్, మంచిర్యాల, నిర్మల్, ఆసిఫాబాద్ జిల్లాల ఎస్ఈలతో, డీఈలతో, ఎస్ఏవోలతో వీడియాఓ కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సమీక్షలో గిరివికాసంలో పెండింగ్‌లో ఉన్న సర్వీసులను వెంటనే మంజూరు చేయాలన్నారు. వ్యవసాయ సర్వీసుల మంజూరులో జాప్యం లేకుండా త్వరితగతిన రిలీజ్ చేయాలన్నారు. నాయిబ్రాహ్మణ సర్వీసులు పెండింగ్ లేకుండా చూడాలన్నారు. అంతరాయాలు కాకుండా సమస్యలను శాశ్వతంగా పరిష్కరించాలన్నారు. ట్రాన్స్‌ఫార్మర్ల తరలింపు డిపార్ట్‌మెంట్ వెహికల్లలోనే చేపట్టాలన్నారు. ఓవర్‌లోడ్ ఫీడర్లను గుర్తించి వాటిపై భారం పడకుండా తగిన చర్యలు తీసుకోవాలన్నారు. రానిబాకీలను వసూళ్లు చేయాలన్నారు. మీటర్ల రీడింగ్‌లను చెక్ చేయాలన్నారు. మీటర్లకు సరిగ్గా సీల్ వేస్తున్నారో లేదో చెక్ చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్లు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# సింగరేణి డే వేడుకల్లో సేవా సభ్యులు ప్రత్యేకతను చాటాలి

మణుగూరు, ప్రభాతవార్త, డిసెంబర్15:

సింగరేణి సంస్థ మణుగూరు ఏరియా నందు ఈ నెల 23న జరిగే సింగరేణి డే వేడుకల్లో ఏరియ సేవా సభ్యులు ప్రత్యేకతను చాటాలని, పండుగ వాతావరణం తలపించేలా ప్రతి ఇంటిని పచ్చని తోరణాలు, అందమైన రంగ వల్లులతో అలంకరించేలా చూడాలని ఏరియా సేవా అధ్యక్షురాలు జి. సునీత అన్నారు. ఆమె గురువారం మణుగూరు ఏరియా పీవీకాలనీ సీఈఆర్ క్లబ్ నందు సేవా సభ్యులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. అన్నింటా సేవా సభ్యులు కీలక భూమిక పోషించాలని, సేవా స్టాల్‌ను ఏర్పాటు చేయాలన్నారు.ఈ సమావేశంలోఏరియా అధికారులు సింగు శ్రీనివాస్, ఇల్లందు లేడీస్ క్లబ్ కార్యదర్శి డి. అనిత, షాకీరా బేగం, జాన్‌వెస్లీ, సేవా సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



# గవర్నర్ చే రెడ్‌క్రాస్ అవార్డు అందుకున్న కేయూ వీసీ

ఎడ్యుకేషన్ కేయూ, డిసెంబరు 15 ప్రభాతవార్త :
ప్రతిష్టాత్మక ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ వారి సేవా అవార్డును కాకతీయ విశ్వవిద్యాలయం దక్కించుకుంది. కాకతీయ విశ్వవిద్యాలయ పరిధిలోని వివిధ కళాశాలలోని విద్యార్థులను రక్తదాన ఆవశ్యకత, రక్తదానం చేయడానికి ప్రోత్సాహం, రక్తదానం వల్ల సమాజానికి, వ్యక్తిగతంగా వచ్చే లాభాలను పెద్దఎత్తున క్యాంపులు నిర్వహించి రక్తదాన కార్యక్రమాలు నిర్వహించినందుకు గాను ఈ అవార్డును పొందినట్లు రిజిస్ట్రార్ ఆచార్య టి.శ్రీనివాసరావు తెలిపారు. దీనికి సంబంధించిన ఆహ్వానం అంది నట్లు, గురువారం హైదరాబాద్‌లోని రాజ్‌భవన్ దర్బార్ హాల్‌లో జరిగిన ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ వార్షిక సమావేశంలో రాష్ట్ర గవర్నర్ తమిళిసై సౌందర్యరాజన్ నుంచి వైస్ ఛాన్సలర్ ఆచార్య తాటికొండ రమేష్ తీసుకున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా విద్యారు ్థలను, అధ్యాపకులను,



సిబ్బందిని వైస్ ఛాన్సలర్ రిజిస్ట్రార్ అభినందించారు.

## సీపీని కలిసిన ఎమ్మెల్యే చల్లా



ప్రభాతవార్త ప్రతినిధి- హన్మకొండ:
వరంగల్ పోలీస్ కమీషనర్‌గా నూతనంగా బాధ్యతలు చేపట్టిన ఏవీ రంగనాథ్ ఐపీఎస్‌ను పరకాల శాసన సభ్యులు చల్లా ధర్మారెడ్డి మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు.

## అనఘాష్టమి వ్రతంలో భారీ సంఖ్యలో భక్తులు పాల్గొనాలి

### వ్రతానికి అన్ని శాఖల సమన్వయంతో ఏర్పాట్లు చేయాలి



ప్రభాతవార్త ప్రతినిధి- హన్మకొండ:
వరంగల్ దత్తక్షేత్రం వారి ఆధ్వర్యంలో మైసూరు దత్తపీఠం గణపతి సచ్చితానంద స్వామిజీ, విజయానంద తీర్థ సన్నిధిలో మన నగరంలో పదివేల మంది జంటలతో నిర్వహిస్తున్న అనఘాష్టమి వ్రతంలో నగర ప్రజలు పాలనఒగని దత్త స్వామీజీ ఆశీస్సులు పొందాలని రాష్ట్ర ప్రభుత్వ చీఫ్ విప్ దాస్యం వినయ్‌భాస్కర్ అన్నారు. వ్రతానికి దేశవిదేశాల నలుమూలల నుండి వచ్చే భక్తుల సౌకర్యార్థం అన్ని శాఖల సమన్వయంతో ఏర్పాట్లు చేశారు. ట్రాఫిక్, శాంతి భద్రతలు, హెల్త్ మున్సిపాలిటి ఆధ్వర్యంలో శానిటేషన్, విద్యుత్‌శాఖల అధికారులు ఇప్పటికే అన్ని ఏర్పాట్లను పూర్తి చేశారు. ఈ కార్యక్రమంలో మైసూరు దత్త పీఠం సభ్యులు కళ్యాణ్‌శర్మ, కూడా చైర్మన్ సుందర్‌రాజ్‌యాదవ్, వరంగల్ దత్తపీఠం నిర్వాహకులు వామన్‌రావు, అర్జున్‌రావు, కార్పొరేటర్లు తదితరులు పాల్గొన్నారు.

## పెన్షన్ మూడు వేలకు పెంచాలి



ప్రభాతవార్త ప్రతినిధి- హన్మకొండ:
తెలంగాణ రాష్ట్రంలో వృద్ధాప్యపు పెన్షన్లతో పాటు వివిధ వర్గాలకు ఇస్తున్న సామాజిక పెన్షన్లను మూడు వేల రూపాయలకు పెంచాలని ప్రజా వేదిక రాష్ట్ర చైర్మన్ డాక్టర్ తిరుణాహరి శేషు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. సుబేదార్‌లో జరిగిన సమావేశంలో పాల్గొన్న శేణు మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్‌లోని 62లక్షల మందికి 2750 రూపాయల పెన్షన్ అందజేయాలని ప్రభుత్వం నిర్ణయించింది కాబట్టి తెలంగాణ రాష్ట్రంలో కూడా పెన్షన్‌ని 3వేల రూపాయలకు పెంచాలని విజ్ఞప్తి చేశారు. తెలంగాణ రాష్ట్రంలో 44 లక్షల మందికి మాత్రమే పెన్షన్లు ఇస్తున్నారు. కాబట్టి అర్హత ఉండి దరఖాస్తు చేసుకున్న ప్రతి ఒక్కరికి పెన్షన్ మంజూరి చేయాలని ఇప్పటికే తెలంగాణ రాష్ట్రంలో నాలుగు లక్షల పెన్షన్ దరఖాస్తులు పెండింగ్‌లో ఉన్నాయని అభిప్రాయపడినారు. కొన్ని పార్టీలు కార్పొరేట్ సంస్థలకు ఇచ్చేవి రాయితీలని పేదలకు ఇచ్చే వాటిని ఉచితాలనే భావన విడనాడాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ప్రజావేదిక నాయకుడు కృష్ణకుమార్, డేనియల్ ధనేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వాలకు బీసీలపై ఎందుకీ వివక్ష..!

### -బీసీహక్కుల సాధనే లక్ష్యంగా పోరుయాత్ర

ఎడ్యుకేషన్ కేయూ, డిసెంబరు 15 ప్రభాతవార్త :
బీసీ హక్కుల సాధనకై డిసెంబరు 2వ తేదీనుంచి జనవరి 8వ తేదీ వరకు పాలమూరు నుంచి పట్నం వరకు 33జిల్లాల్లో కొనసాగుతున్న బీసీ విద్యార్థి, యువజనుల పోరుయాత్ర గురువారం హన్మకొండ జిల్లాకు చేరుకోగా ఆర్ట్స్ అండ్ సైన్స్ కాలేజీ ఆడిటోరియంలో బీసీ విద్యార్థి యువజన పోరుయాత్ర సభ బీసీ విద్యార్థి సంఘం కేయూ ఇన్‌చార్జి అరెగంటి నాగరాజు అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్‌గౌడ్ మాట్లాడుతూ జనాభాలో 60శాతం ఉన్న బీసీలపై పాలకుల వివక్ష విడనాడాలని, రాష్ట్రంలో ప్రైవేటు యూనివర్శిటీలు అనుమతించి విద్యను వ్యాపారం చేశారని, ప్రైవేటు యూనివర్శిటీలను ఈ రాష్ట్ర ప్రభుత్వం రద్దు చేయకపోతే 2023లో ఎస్సీ,ఎస్టీ, బీసీ మైనార్టీలంతా ఓటు ఆయుధంగా చేసుకుని ఈ ప్రభుత్వానికి బుద్దిచెబుతామని అన్నారు. ఎమ్మెల్యేలు, మంత్రులు, ముఖ్యమంత్రులు జీతాలు పెంచుకుంటున్నారే తప్ప హాస్టల్ గురుకులాల్లో విద్యార్థులు స్కాలర్‌షిప్పులు ఎందుకు పెంచడం లేదని ప్రశ్నించారు. అన్నివర్గాల ప్రజలను చైతన్యవంతం చేసి అధికారం వైపు నడిపించాలన్నదే బీసీ సంక్షేమ సంఘం



లక్ష్యం అని అన్నారు. ఈ మేరకు విద్యార్థులు అన్నివర్గాల ప్రజలు చైతన్యవంతులు కావాలని, ఇంకా ఓటు బ్యాంకుగా మిగులుతారో అధికారం చేపడుతారో ఆలోచించుకోవాలని కోరారు. కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ బైరి రవిక్రిష్ణ, వరంగల్ ఉమ్మడి జిల్లా అధ్యక్షులు వడ్లకొండ వేనుగోపాల్‌గౌడ్, రాష్ట్ర ఉపాధ్యక్షులు దాడి మల్లయ్య, బీసీ విద్యాంతుల వేదిక ఉమ్మడి జిల్లా కన్వీనర్ డాక్టర్ చిర్ర రాజుగౌడ్, బీసీ సంక్షేమ సంఘం జిల్లా కార్యదర్శి తాళ్ల సంపత్‌కుమార్, రాష్ట్ర నాయకులు తాటికొండ విక్రమ్, కనకకాల శ్యాం, సబ్బు అనిల్‌కుమార్, దాడి రమేష్, రాసూరి రాజేష్, జిల్లానాయకులు కాసగాని అశోక్, చిర్ర సుమన్, ఒడితల రాము, రమేష్, మధు, జ్ఞాని, జితేందర్, బోసు, అనిల్, రాజు పాల్గొన్నారు.

# హన్మకొండ వార్త

## అవగాహనతో ప్రాంగణ నియామకాలు..



ఎడ్యుకేషన్ కేయూ, డిసెంబరు 15 ప్రభాతవార్త :
అవగాహనతో ప్రాంగణ నియామకాలు అని కేయూ రిజిస్ట్రార్ ఆచార్య టి.శ్రీనివాసరావు అన్నారు. విశ్వవిద్యాలయ సెనెట్‌హాల్‌లో గురువారం సాఫ్ట్ పాత్ సిస్టమ్స్ వారి ప్రాంగణ నియామకాల అవగాహన సదస్సులో ముఖ్య అతిథిగా పాల్గొని విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు. సాఫ్ట్‌పాత్‌తో కుదుర్చుకున్న అవగాహన ఒప్పందంలో భాగంగా నేడు ఆ సంస్థ మానవ వనరుల అభివృద్ధి సంచాలకులు నరేన్ ఆధ్వర్యంలో నిర్వహించిన సదస్సులో రిజిస్ట్రార్ మాట్లాడారు. కాకతీయ విశ్వవిద్యాలయ ఇంజనీరింగ్, జియాలజి, కంప్యూటర్స్‌లో ప్రాంగణ నియామకాలు జరిగినట్లు, ముందు ముందు మరిన్ని సంస్థలు క్యాంపస్‌లో ప్రాంగణ నియామకాలు చేపట్టనున్నట్లు ఆచార్య శ్రీనివాసరావు తెలిపారు. సాఫ్ట్‌పాత్ సంస్థ మానవ వనరుల అభివృద్ధి సంచాలకులు నరేన్ పవర్‌పాయింట్ ద్వారా కన్సల్టెన్సీ, రిక్రూట్‌మెంట్, సైబర్ సెక్యూరిటి, స్టాఫింగ్, మెషిన్ లెర్నింగ్‌లో ఉన్న ఈ అవకాశాలు తెలిపారు. ఈ సంస్థ ద్వారా ఎంపిక చేసిన విద్యార్థులకు శిక్షణ ఇవ్వనున్నట్లు ఎంపికైన విద్యార్థులు వరంగల్‌లోని ఉద్యోగాలు ఇస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో క్యాంపస్ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య బి.సురేష్‌లాల్, కామర్స్ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య పి.వరలక్ష్మి పాల్గొనగా, సాఫ్ట్‌పాత్ సిస్టం నుంచి సితార, లిడియ నూతన్, శృతి తదితరులు పాల్గొన్నారు.

## కేయూ రసాయనశాస్త్ర విభాగ పాఠ్యప్రణాళిక అధ్యక్షురాలిగా డాక్టర్ జ్యోతి

ఎడ్యుకేషన్ కేయూ, డిసెంబరు 15 ప్రభాతవార్త :



కేయూ రసాయనశాస్త్ర విభాగ పాఠ్యప్రణాళిక అధ్యక్షురాలిగా విభాగ సహా ఆచార్యులు డాక్టర్ ఎస్.జ్యోతి నియామకం ప్రస్తుత పాఠ్య ప్రణాళిక అధ్యక్షులు ఆచార్య ఎన్.వాసుదేవరెడ్డి నుంచి బాధ్యతలు స్వీకరించారు. డాక్టర్ జ్యోతి ప్రస్తుతం పరీక్షల విభాగ అదనపు పరీక్షల నియంత్రణ అధికారిగా పనిచేస్తున్నారు. ఈమె పర్యవేక్షణలో ఇద్దరు పీహెచ్‌డీ పట్టాపొందారు. ఐదుగురు పీహెచ్‌డీ పరిశోధన చేస్తున్నారు. పలువురు బోధనా, బోధనేతర సిబ్బంది, పరిశోధకులు, విద్యార్థులు డాక్టర్ ఎస్.జ్యోతిని అభినందించారు.

## సర్దార్ వల్లబాయ్‌పటేల్‌కు ఘన నివాళి అర్పించిన నాయిని

ప్రభాతవార్త ప్రతినిధి- హన్మకొండ:
భారతదేశ మొదటి ఉప ప్రధాని సర్దార్ వల్లబాయ్ పటేల్‌కి హన్మకొండ జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నాయిని రాజేందర్‌రెడ్డి ఘనంగా నివాళ్లర్పించారు. భారతదేశ మొట్టమొదటి ఉప ప్రధాని సర్దార్ వల్లబాయ్‌పటేల్ వర్ధంతి సందర్భంగా హన్మకొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో హన్మకొండ జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నాయిని రాజేందర్ రెడ్డి ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళ్లర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారతదేశపు ప్రముఖ స్వాతంత్ర్య సమరయోధులలో ఒకరు ఉక్కు మనిషి సర్దార్ వల్లబాయ్ పటేల్ అన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ పోతుల శ్రీమాన్, జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు బంక సరళ, జిల్లా ఎస్సి డిపార్టుమెంట్ చైర్మన్ డాక్టర్ పెసరు రామకృష్ణ, గ్రేటర్ వరంగల్ మైనార్టీ కాంగ్రెస్ చైర్మన్ మిర్జా అజీజుల్లాబగ్, తదితరులు పాల్గొన్నారు.




# అభివృద్ధి పనులు చేయలేకపోతున్నాం..

- కలెక్టర్ హామీ ఇచ్చాధైర్యంగా ఉండండి
- మన ఊరు మన పాఠశాల సమీక్షలో మండల స్పెషల్ ఆఫీసర్



**చెన్నారావుపేట, డిసెంబర్ 15, ప్రభాతవార్త**
గతంలో చేసిన అభివృద్ధి పనులకే బిల్లులు రాక ఇబ్బంది పడుతున్నందున ఇకపై పాఠశాల అభివృద్ధి పనులు చేయడం తమవల్ల కాదంటూ ప్రజా ప్రతినిధులు అసహనం వ్యక్తం చేయగా కలెక్టర్ హామి ఇచ్చాడు. ధైర్యంగా ఉండాలంటూ మండల స్పెషల్ ఆఫీసర్ పేర్కొన్న సంఘటన చెన్నారావుపేటలో నెలకొంది. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో గురువారం మన ఊరు మనబడి అభివృద్ధి పనులపై గురువారం సమీక్షా సమావేశం ఏర్పాటు చేశారు. ఇందుకు మండలం లోని వివిధ గ్రామాల ప్రజా ప్రతినిధులు, విద్యా కమిటీ చైర్మన్లు ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు హాజరయ్యారు. మండల స్పెసల్ ఆఫీసర్ డాక్టర్ బాలకృష్ణ, ఆధ్వర్యంలో సమీక్షా కొనసాగి ంది. ముందుగా ఆ గ్రామాల వారిగా పాఠశాల అభివృద్ధి పనులు ఎలా కొనసాగుతున్నాయో తెలుసుకున్నారు. దీపిపై చేస్తున్న సమీక్షలో పలు గ్రామాల సర్పంచ్‌లు అభ్యంతరాలు వ్యక్తం చేశారు. గ్రామ సర్పంచ్‌ల సహకారంతో అభివృద్ధి పనులు చేయాలని చెప్పడంతో ఇందుకు వారు నిరాకరించారు. ఇప్పటికే గ్రామాల్లో ఎన్నో రకాల అభివృద్ధి కార్యక్రమాలు చేశామన్నారు. వాటికే పెట్టుబడి పెట్టిన ఇప్పటి వరకు నిధులు రావడ ంల ఏదన్నారు. అలాంటిది మూలిగే నక్కపై తాడిపండు పడ్డట్లుగా పాఠశాల అభివృద్ధి పనులు అంటగట్టడం సరికాదని మనో గతనాన్ని వెల్లడించారు. దీనిపై మండల స్పెషల్ ఆఫీసర్ స్పందిస్తూ అభివృద్ధికి గ్రామ సర్పంచ్ కేంద్ర బిందువు అన్నారు. అందరి సమన్వయంతోనే కృషి చేయాలన్నారు. పాఠశాల అభివృద్ధి పనుల కు నిధులు అందుబాటులో ఉన్నాయన్నారు. పనులు చేయగానే వారికి నిధులు వస్తాయ న్నారు. దీనిపై జిల్లా కలెక్టర్ హామి ఇచ్చినందున పనులు చేసేందుకు సర్పంచ్‌లు ముందుకు రావాలన్నారు. సర్పంచ్‌లు, ఎస్ఎంసి చైర్మన్లు, పాఠశాల హెచ్ఎంలు సమన్వయంతో వ్యవహరిం చాలన్నారు. దీనిపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి పెట్టినందున మన ఊరు మనబడి అభివృద్ధి పనులు వేగవంతం చేయాలన్నారు. త్వరలోనే జిల్లా స్థాయిలో సమీక్షా ఉంటున్నందున మండ లాన్ని పురోగతిలో ఉంచాలన్నారు. ఎలాంటి ఇబ్బందులు ఉన్నా వాటిని పరిష్కరించేందుకు తాము అందుబాటులో ఉన్నామన్నారు. అందరి సహకారంతోనే పనులను పూర్తి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల నోడల్ అధికారి సృజన్‌తేజా, ఎంపిడివో ప్రకాష్, సంబందిత డీఈ రాజశేఖర్‌తో పాటు వివిధ గ్రామ సర్పం చ్‌లు ఎస్ఎంసీ చైర్మన్లు ప్రధానోపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## పేద కుటుంబంలో పెళ్లికి ఆర్థిక సహాయం చేసిన పెద్ది స్వప్న



**నర్సంపేట, డిసెంబర్ 15, ప్రభాతవార్త**
నర్సంపేట మండలంలోని గుంటూరు పల్లి గ్రామ పంచాయతీ శివారు బీమ్లా తండాకు చెందిన బానోతు శారద-ఈరు ల కూతురు శిరీష వివాహంకు జడ్పీ ఫ్లోర్ లీడర్ పెద్ది స్వప్నకి ఆహ్వాన పత్రిక అందించి వారి కుటుంబ దయనీయ పరిస్థితి వివరించగా స్వప్న స్పందించి 10 వేల రూపాయల ఆర్థిక సహాయం అందించారు. అదేవిధంగా పెళ్లి తప్పనిసరిగా హాజరువుతానని తెలిపారు. పేద కుటుంబానికి ఆర్థిక సహాయం అందించినందుకు కుటుంబ సభ్యులు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. అదేవిదంగా తండా గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు కొమ్ము రమేష్ యాదవ్, పుట్టపాక రవి, మోటూరు రవి, ఎంపీటీసీ బండారి శ్రీలత-రమేష్, గుంటూరు పల్లి గ్రామ పార్టీ అధ్యక్షుడు శ్రీను, కొర్ర వాగ్య, పెళ్లి కూతురు కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## వదూవరులను ఆశీర్వదించిన టిపిసిసి సభ్యులు



**నెక్కొండ, డిసెంబర్ 15, ప్రభాతవార్త**
నెక్కొండ మండల కేంద్రానికి చెందిన అంగన్‌వాడి టీచర్ తాళ్లపెల్లి అరుణ కుమారుడు తాళ్లపల్లి నూతన్ సంయుక్తల వివాహ రిసెప్షన్‌కి టిపిసిసి సభ్యులు సొంటిరెడ్డి రంజిత్‌రెడ్డి హాజరై శుభాకాంక్షలు తెలిపారు. వారి వెంట కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు పెండ్యాల హరిప్రసాద్, ఓబీసీ సెల్ ప్రధాన కార్యదర్శి రాచకొండ రఘు, ఈదునూరి సాయి, కృష్ణ, మూసిన శ్రీనివాస్, యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు రావుల మహిపాల రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## వికలాంగుల పొదుపు సంఘాలను ఏర్పాటు చేయాలి

**నల్లబెల్లి, డిసెంబర్ 15, ప్రభాతవార్త**
తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వికలాంగుల సంక్షేమం కోసం ఆసరా పెన్షన్‌లను అందించి ఆర్థికంగా ఆదుకుంటుందని గ్రామీణ అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో ప్రతి మండల కేంద్రంలో ఐకెపి ద్వారా వికలాంగుల పొదుపు సంఘాలను ఏర్పాటు చేయాలని తెలంగాణ రాష్ట్ర వికలాంగుల సమితి వరంగల్ జిల్లా అధ్యక్షులు అడ్డ రాజు ప్రభుత్వాన్ని కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి మండల కేంద్రంలో మహిళా పొదుపు సంఘాలు ఏర్పాటు చేసినట్లు అదేశాఖ ఆధ్వర్యంలో ప్రతి గ్రామంలో ఉన్న వికలాంగులకు పొదుపు సంఘాలను ఏర్పాటు చేసి గ్రామైఖ్య సంఘాలు, మండల సమైఖ్యగా ఏర్పాటు చేసి బ్యాంకులలో ఖాతాలు తెరిపించి వికలాంగుల పొదుపు సంఘాలను ఆర్థిక సాధారికత, అభివృద్ధి సాధించడానికి ప్రభుత్వం కృషి చేయాలన్నారు. అదేవిధంగా స్వల్పకాలిక రుణాలు, రాయితీ రుణాలు, బ్యాంకుల ద్వారా వికలాం గులకు మంజూరి చేసి స్వయం ఉపాధి కల్పనకు శిక్షణ తరగతులను ఇచ్చి వారి ఆర్థికాభివృద్ధికి బాటలు వేయాలని ప్రభుత్వాన్ని కోరారు.

## మన ఊరు మన బడి పనులు వేగవంతం చేయాలి



**దుగ్గొండి, డిసెంబర్ 15, ప్రభాతవార్త**
తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన మన ఊరు మన బడి నిర్మాణ పనులు వేగవంతంగా పూర్తి చేయాలని మండల ప్రత్యేకాధికారి శ్రీనివాసరావు అన్నారు. మండల పరిషత్ కార్యాలయంలో గురువారం సర్పంచ్‌లకు ప్రధానోపాధ్యాయులకు, పాఠశాల చైర్మన్‌లకు మన ఊరు మనబడిపై సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాఠశాలలో మౌళిక వసతులు కల్పించే విధంగా పాటుపడాల న్నారు. అందమైన పాఠశాలగా తీర్చిదిద్దాలన్నారు. పాఠశాలలో అన్ని వసతులు కల్పించే విధంగా కృషి చేయాలన్నారు. డిసెంబర్ 31లోగా పాఠ శాల పనులు పూర్తి అయ్యే విధంగా చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి కాట్ల కోమల భద్రయ్య, ఎంపిడివో కృష్ణప్రసాద్, డీఈ ఇజ్జగిరి, ఎంఇవో చదువుల సత్యనారాయణ, పిఆర్ఎఇ వెంకటేశ్వర్లు, ఎంపివో శ్రీధర్‌గౌడ్, సర్పంచ్‌లు, మొగ్గం మహేందర్, ఓడేటి తిరుపతిరెడ్డి, తోకల మంజుల నర్సింహారెడ్డి, పాశం పోశాలు, ఉపసర్పంచ్ యాదగిరి సుధాకర్, ఎంపిటిసిలు బండి జగన్నాథం, మోర్తాల రాజు, ప్రధానోపాధ్యాయులు ప్రవీణ్‌కుమార్, వెంకటేశ్వర్లు, నాగేశ్వరచారి, కనకయ్య, కర్ణకంటి రామ్మూర్తి, సతీష్‌కుమార్, రమేష్, పద్మశ్రీ, పంచాయతీ కార్యదర్శులు సతీష్, యాస్మిన్, వినోద్‌కుమార్, అశోక్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## అంబరాన్ని అంటిన అయ్యప్ప పడిపూజ సంబరాలు



**నల్లబెల్లి, డిసెంబర్ 15, ప్రభాతవార్త**
శ్రీధర్మశాస్త్ర అయ్యప్పస్వామి పడిపూజా కార్యక్రమం నల్లబెల్లి మండల కేంద్రంలో అంబరాన్ని అంటింది. అయ్యప్పస్వాముల భజనలు, శరణు గోశలతో మండల కేంద్రం మారుమ్రోగింది. మండల కేంద్రానికి చెందిన మాజీ సొసైటి డైరెక్టర్, గురుస్వామి సట్ల శ్రీనివాస్‌గౌడ్ కుమారుడు చందుగౌడ్ పుట్టిన రోజు సందర్భంగా మహాపడిపూజ కార్యక్రమాన్ని గురువారం నిర్వహించారు. గురుస్వామి రాహెసాబ్, పూజలు నిర్వహించి అయ్యప్పస్వామికి సకల అభిషేకాలు చేయడంతో పాటు ప్రత్యేక పడిపూజా కార్యక్రమాన్ని సకల పుష్పాలతో అయ్యప్పసహిత సకల దేవతలను ఆహ్వానపరిచారు. అనంతరం భక్తి శ్రద్దలతో స్వామివారికి నెయ్యి, విభూది, చందనం, కుంకుమాభిషేకంతో పాటు అరువన్నపాయసంతో అభిషేకం నిర్వహించి ప్రసాద వితరణ చేపట్టారు. ఈ నేపథ్యంలో మాజీ సీనియర్ గురుస్వాములు, అయ్యప్పస్వాములు శరణుగోషతో పాటు భక్తి పాటలతో మండల కేంద్రం పులకించిపోయింది. ఈ కార్యక్రమంలో ఎంపిపి ఊడ్గుల సునిత ప్రవీణ్‌గౌడ్, డాక్టర్ ఉప్పునూతుల జ్యోతి, వ్యాపార సంఘం బాద్యుడు నీల శ్రీనివాస్‌గుప్తా, గురుదండం అంఖితుడు సీనియర్ గురుస్వామి గంగిశెట్టి శ్రీనివాస్‌గుప్తా, వివిధ గ్రామాల అయ్యప్పస్వాములు, స్థానిక అయ్యప్ప స్వాములు, భక్తులు తదితరులు పాల్గొన్నారు. అనంతరం మహాన్నదాన కార్యక్రమాన్ని చేపట్టారు.

## హమాలీ కార్మికుల కూలీ రెట్లు పెంచాలి



**నర్సంపేట, డిసెంబర్ 15, ప్రభాతవార్త**
హమాలీ కార్మికుల కూలీ రెట్ల ఒప్పందం ఈ నెల 21తో గడువు ముగుస్తున్నందున రాబోయే రెండు సంవత్సరాలకు నూతన ఒప్పందం చేసుకోవాలని అఖిలపక్ష కార్మిక సంఘాల రైస్ మిల్ అసోసియన్ అధ్యక్షుడు ఇరుకు కోటేశ్వర్ రావుకు నోటిసు ఇవ్వడం జరిగింది. హమాలీ కార్మికులకు ప్రస్తుతం ఇస్తున్న రేట్లపైన 50 శాతం పెంచి ఇవ్వాలని ప్లాస్టిక్ బస్తాలను నిషేధించాలని వరంగల్ ఛాంబర్ ఆఫ్ కామర్స్ ఆధ్వర్యంలో రేట్ల గురించి జరిగే చర్చలలో కార్మిక సంఘాల భాగస్వామ్యం ఉండాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఐఎఫ్టియు న్యూ రాష్ట్ర అధ్యక్షుడు మొడెం మల్లేశం, బిఆర్ఎస్‌కెవి జిల్లా అధ్యక్షుడు గోనే యువరాజు, సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి అనంతగిరి రవి, హమాలీ యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు కొల్లూరి లక్ష్మీనారాయణ, రాష్ట్ర ఉపాధ్యక్షుడు గుండెబోయిన కొమురయ్న, ఏఐటియూసి జిల్లా సహాయ కార్యదార్శి గుంపెల్లి మునీశ్వర్, ఐఎఫ్టియు జిల్లా సహాయ కార్యదర్శి బరిగల కుమారస్వామి, సిఐటియు జిల్లా నాయకులు హన్మకొండ శ్రీధర్, హమాలీ డివిజన్ అధ్యక్షుడు బొల్లం ప్రసాద్, ఏఐఎఫ్టీయూ న్యూ జిల్లా కార్యదర్శి రుద్రారం ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

# రామప్పలో బ్లైండ్ టర్న్ పొంచి ఉన్న ప్రమాదం

- గతంలో కారు ప్రమాదం
- స్పీడు బ్రేకర్లు వేసి నివారించవచ్చు

వెంకటాపూర్, డిసెంబర్ 15, ప్రభాతవార్త : ప్రపంచ ప్రసిద్ధి చెందిన రామప్ప దేవాలయం, రామప్ప సరస్సుకు వెళ్లే మార్గంలో మూల మలుపు ప్రమాదకరంగా ఉంది. ప్రమాద కరమైన మూలమలుపుతో నిత్యం ప్రమాదాలు జరుగుతున్నాయి. నిత్యం వందల సంఖ్యలో పర్యాటకులు వివిధ రకాల వాహనాల్లో రామప్ప దేవాలయనికి వచ్చి దైవదర్శనం చేసుకుంటారు. అనంతరం దేవాలయానికి కిలో మీటరు దూరంలో ఉన్న రామప్ప సరస్సు వద్దకు వెళతారు. అయితే రామప్ప సరస్సుకు వెళ్లే



మార్గంలో కట్టపైకి ఎక్కే ప్రదేశంలో అతి ప్రమాదకరమైన మూలమలు ఉంది. ఎదరుగా వచ్చే వాహనాలు కనిపించక పోవడం, కట్టపై నుండి కిందికి ఏటవాలుగా ఉండటంతో వాహనాలు వేగం రావడంతో ఎదురుగా వచ్చే వాహనాలు కనిపించడం లేదు. దీనితో ప్రమాదాలు జరుగుతున్నాయి. ఏ మాత్రం ఆదమరిచిన ప్రమాదాలు జరుగడంతో పాటు ప్రక్కనే ఉన్న రామప్ప కాలువలో వాహనాలు పడే ప్రమాదం కూడా ఉంది. రామప్ప కట్ట నుండి క్రిందికి దిగుతున్న చోట ఒకటి స్పీడు బ్రేకర్ ఏర్పాటు చేసినప్పటకీ దానితో ఫలితం లేదు. మూల మలుపు వద్ద రెండు వైపుల రెండు చోట్ల స్పీడు బ్రేకర్లు వేసినట్లయితే ప్రమాదాలు జరుగకుండా నివారించ వచ్చు ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి వెంటనే స్పీడు బ్రేకర్లు ఏర్పాటు చేసి ప్రజల ప్రాణాలను కాపాడాలని పలువురు కోరుతున్నారు.

ములుగు వార్త

## దేశ ఐక్యతను ప్రపంచానికి చాటి చెప్పిన సర్దార్ పటేల్

**బిఆర్ఎస్ మండల ప్రసిడెంట్ లింగాల రమణారెడ్డి**



ములుగు, డిసెంబర్ 15, ప్రభాతవార్త : స్వాతంత్ర్య సమరయోధులు తొలి ఉప ప్రధాని భారత దేశ ఐక్యతను ప్రపంచానికి చాటి చెప్పిన మహనీయులు సర్దార్ వల్లబాయి పటెల్ అని బిఆర్ఎస్ వెంకటాపూర్ మండల ప్రసిడెంట్ లింగాల రమణారెడ్డి అన్నారు. సర్దార్ వల్లబాయి పటేల్ వర్ధంతి సందర్భంగా వెంకటాపూర్ ప్రజల పక్షాన ఆయన సర్ధార్ వల్లబాయి పటేల్‌కు ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారతదేశం సమగ్రత కోసం పటేల్ చేసిన కృషి గుర్తు చేశారు. ఉక్కు సంకల్పంతో భారత సమైక్య స్ఫూర్తిని కాపాడేందుకు సిఎం కేసిఆర్ నాయకత్వంలో బిఆర్ఎస్ పార్టీ ఆవిర్భవించిందని అన్నారు.

# వైకుంఠరతం గ్రామపంచాయతీకి అందజేత

ఖానాపురం, డిసెంబర్ 15, ప్రభాతవార్త

మండలంలోని దబ్బీర్‌పేట గ్రామం లో మొగుళ్ల రాకేష్ ప్రసన్న అన్నా చెల్లెలు గత సంవత్సరం క్రితం రోడ్డు ప్రమాదంలో మరణించగా వారి సంవత్సరికం సందర్భంగా దబ్బీర్‌పేట గ్రామపంచాయతీకి వారి జ్ఞాపకార్థం వారి నానమ్మ మొగుళ్ల సాంబలక్ష్మి, మేనమామ రాచర్ల నాగరాజు, వైకుంఠ రతనాన్ని గ్రామపంచాయతీకి అందించారు. ఈ కార్యక్రమంలో కుటుంబ సభ్యులు, గ్రామ సర్పంచ్ ఎంపిటిసి స్థానిక ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.



## బస్సు డ్రైవర్స్ ఆధ్వర్యంలో బియ్యం పంపిణి



చెన్నారావుపేట, డిసెంబర్ 15, ప్రభాతవార్త

మండల కేంద్రం చెన్నారావుపేటలో పాఠశాల బస్సు డ్రైవర్ ఆధ్వర్యంలో గురువారం బియ్యం పంపిణి చేశారు. చెన్నారావుపేటకు చెందిన పున్నం లచ్చులు ఇటీవలే అనారోగ్యంతో మృతిచెందారు. ఇతని కుమారుడు స్థానిక సిద్దార్థ గురుకులం విద్యాలయంలో డ్రైవర్‌గా పనిచేస్తున్నాడు. ఈ మేరకు సిద్దార్థ విద్యాసంస్థల బస్సు డ్రైవర్స్ యూనియన్ ఆధ్వర్యంలో బాదిత కుటుంబానికి 50 కిలోల బియ్యాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో పాశం మల్లికార్జున్, లక్క రాజు, కనుకుల వేణు, బాదావత్ రమేష్, స్వామి, మంచాల రాఘవులు, అనిల్‌కుమార్, అజ్మీర ప్రశాంత్, స్వామి తదితరులు పాల్గొన్నారు.

## రెండో రోజు కొనసాగిన నిరవధిక సమ్మె



నర్సంపేట, డిసెంబర్ 15, ప్రభాతవార్త

నిరవధిక సమ్మె రెండో రోజు నర్సంపేట పట్టణం యందు సివిల్ సప్లై గోదాము ప్రాంగణంలో ఏఐటీయూసీ అనుబంధ సంస్థగా రాష్ట్ర సివిల్ సప్లై గోదాం సంఘం రాష్ట్ర కమిటీ ఆదేశాల మేరకు నర్సంపేట పట్టణం యందు నర్సంపేట అధ్యక్షులు గడ్డే నాగేశ్వరరావు ఆధ్వర్యంలో ముఖ్య అతిథిగా రాష్ట్ర అధ్యక్షులు గుంపెల్లి మునీశ్వర్ పాల్గొని సమ్మెలో కూర్చున్న కార్మికులకు మెడలో పూలదండలు సమర్పించి కార్మికుల నినాదాలతో మాట్లాడుతూ ప్రభుత్వం మాయొక్క డిమాండ్స్ పెడచెవిన పెడుతూ కార్మికులకు అనేక రకాలుగా అన్యాయం చేస్తుందని తెలుపుచూ తక్కువ సమయంలో మా యొక్క డిమాండ్స్ పూర్తి చేసి కార్మికుల కుటుంబాలకు న్యాయం చేయాలని కొరుతూ తగు న్యాయం జరిగేంత వరకు సమ్మె కొనసాగిస్తామనీ అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్. నరసింగం, కే. మల్లయ్య, కే. సాంబయ్య, గడ్డే నాగేశ్వరరావు, ఎం. మహేందర్, జి. కుమారస్వామి, బి. ఐలయ్య, ఏ. మల్లయ్య, ఎం. రవి, పి. వెంకన్న, టి, కుమారస్వామి, ఎం, మహేందర్, ఆర్. సతీష్, యాదగిరి, వీరస్వామి, యాకస్వామి, కిషోర్, బాబు, నాగరాజు, వెంకటేష్, రాజేందర్, భాస్కర్, శివకుమార్, రమేష్, అనిల్, రాజు, శ్రీను, నరేష్‌లు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు పోటీతత్వాన్ని అలవర్చుకోవాలి



చెన్నారావుపేట, డిసెంబర్ 15, ప్రభాతవార్త

పాఠశాల స్థాయి నుండే విద్యార్థులు పోటీ తత్వాన్ని అలవర్చుకోవాలని తొలిమెట్టు నోడల్ ఆఫీసర్ ఫ్లైరెన్స్ అన్నారు. స్థానిక కస్తూగాంధీ బాలికల గురుకులంలో జిల్లా విద్యాశాఖ ఆదేశాల మేరకు చైల్డ్ రైట్స్‌పై గురువారం అవగాహన సదస్సు నిర్వహించారు. వీటితో పాటే విద్యార్థులకు ఉపాన్యాస, వ్యాసరచన, చిత్రలేఖనం నిర్వహించారు. నోబెల్ బహుమతి గ్రహిత కైలాష్ సత్యర్థి వరంగల్‌కు వస్తున్నందున మండల స్థాయి పోటీల్లో విద్యార్థులు ఆసక్తిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పాఠశాల స్థాయి నుండే విద్యార్థినీలు పోటీతత్వాన్ని అలవర్చుకోవాలన్నారు. ప్రతిభ గల విద్యార్థులకు తమవంతు సహకారం ప్రోత్సాహం ఎల్లప్పుడు ఉంటుందన్నారు. ఈ పోటీల్లో గెలుపొందిన విజేతలకు వరంగల్‌లోని శంబూనిపేట హైస్కూల్‌లో జరిగే జిల్లా స్థాయి పోటీల్లో పాల్గొంటారన్నారు. ఈ కార్యక్రమంలో గురుకులం స్పెషల్ ఆఫీసర్, సోషఫ్ ఫోరం కన్వీనర్ రవి, ఉపాధ్యాయులు సబిత, సరస్వతి, తేజస్విని, రాజమణి, వెంకట్, ఎంఆర్సి సిబ్బంది, సిఆర్‌పిలు, పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ కార్యాలయం ప్రారంభానికి హాజరైన బుచ్చయ్య

ములుగు, డిసెంబర్ 15, ప్రభాతవార్త :

న్యూఢిల్లీ లో భారత రాష్ట్ర సమితి నూతన కార్యాలయం ప్రారంభోత్సవానికి తెలంగాణ రాష్టం నుండి రైతు బంధు సమితి రాష్ట్ర అధ్యక్షులు పల్ల రాజేశ్వర్ రెడ్డి ఆధ్వర్యంలో జిల్లా అధ్యక్షులు పల్ల బుచ్చయ్య హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సిఎం కేసిఆర్ దూర దృష్టితో జాతీయ స్థాయి పార్టీ నెలకొల్పడం భారతీయులకు ఎంతో అవసరమని అన్నారు. దేశంలో ఎన్నో సహజ వనరులు ఉన్నప్పటికీ కేంద్ర ప్రభుత్వం పట్టించుకోవడం లేదని ఆయన ఆరోపించారు. దేశాన్ని బిజెపి, కాంగ్రెస్ పార్టీ లు 60 సంవత్సరాలు పాలించారని ప్రజలకు ఒరిగింది ఏమి లేదని తెలిపారు. బిఆర్ఎస్ పార్టీ ఢిల్లీలో గులాబీ జెండా ఎగురవేస్తుందని ఆయన పేర్కొన్నారు. ఆయన వెంట వరంగల్ రైతు బంధు సమితి అధ్యక్షులు బిక్షపతి, అన్ని జిల్లాల అధ్యక్షులు పాల్గొన్నారు.

## అంగన్‌వాడి సెంటర్‌ను ప్రారంభించిన సర్పంచ్

నర్సంపేట, డిసెంబర్ 15, ప్రభాతవార్త

పట్లణంలోని లక్నెపల్లి గ్రామంలో మినీ అంగన్‌వాడి సెంటర్‌ను సర్పంచ్ గొడిశాల రాంబాబు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ లక్నెపెల్లి గ్రామంలో అంగన్‌వాడి సెంటర్లో పిల్లలకు ఇబ్బంది ఉండేది. ఇప్పుడు మినీ అంగన్‌వాడి సెంటర్ ఏర్పాటుతో ఆ ఇబ్బంది లేకుండా పోయిందని ఆయన అన్నారు. ఎక్కడి పిల్లలు అక్కడే ఉండేటట్టు మనీ అంగన్‌వాడి సెంటర్ ఏర్పాటు ఐనందుకు పిల్లల యొక్క తల్లిదండ్రుల సంతోషాన్ని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడి సూపర్‌వైజర్ పారిజాతం అంగన్‌వాడి టీచర్లు విజయ, కవిత, ప్రవళిక ఈ కార్యక్రమంలో అంగన్‌వాడి సూపర్‌వైజర్ పారిజాతం, అంగన్‌వాడి టీచర్స్ విజయ, కవిత,



ప్రవళిక, పంచాయతీ కార్యదర్శి నరహరి అనిత వార్డు మెంబర్ మీడిమలాపు కృష్ణకుమారి, గ్రామ ప్రజలు, గొడిశాల అశోక్, పిండి శ్రీను, కొడారి రజాక్, ఆశావర్కర్ కల్పన పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి పోటీలకు జాకారం సోషల్ వెల్ఫేర్ విద్యార్థి



**ములుగు, డిసెంబర్ 15, ప్రభాతవార్త :** రాష్ట్రస్థాయి క్రాస్ కంట్రీ పోటీలకు జాకారం సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల విద్యార్థి జన్ను రిషిక్ ఎంపికయ్యారు. ములుగు జిల్లా అథ్లెటిక్ అసోసియేషన్ ఆధ్వర్యంలో గురుకుల పాఠశాలలో ఈ నెల 13 న నిర్వహించిన జిల్లా స్థాయి పోటీల్లో 6 కెఎం క్రాస్ కంట్రీ పోటీల్లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచి ఎంపికయ్యారు. అండర్ 18 విభాగంలో మహబూబాద్ జిల్లాలో ఈ నెల 17న జరుగబోయే రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొననున్నారు. ఈ సందర్భంగా ఎంపికైన విద్యార్థితో పాటు ఫిజికల్ డైరెక్టర్ రవిని, పీఈటి భాస్కర్‌ను ఉపాధ్యాయ బృందం అభినందించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ జూలూరి యాదగిరి, వైస్ ప్రిన్సిపాల్ పిచ్చిరెడ్డి, జూనియర్ వైస్ ప్రిన్సిపాల్ జె. శ్రీధర్ రావు, అధ్యాపకులు కె. సురేష్ బాబు, పి. రాంరెడ్డి, ప్రభాకర్, వి. రవి, ఆర్. సత్యం, రామచంద్రం, బాలకృష్ణ, రాజు నాయక్, వినోద్ కుమార్, కుమారస్వామి, వినయ్ కుమార్, మమత, డా. ఆంజనేయులు, సదయ్య, మురళి, మహేందర్, అశోక్, సాంబయ్య, భాస్కర్, మహేష్ ఏసీటి అభినందించారు.

## కేంద్రీయ విద్యాలయ అభివృద్ధికి చర్యలు

### జిల్లా కలెక్టర్ కె. శశాంక

**మహబూబాబాద్, డిసెంబర్ 15, ప్రభాతవార్త:** కేంద్రీయ విద్యాలయ అభివృద్ధికి తప్పనిసరిగా చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ కె. శశాంక అన్నారు. గురువారం జిల్లా కేంద్రంలోని మూడు కోట్ల సెంటర్ వద్ద ఉన్న సిగ్నల్ కాలనీలోని కేంద్రీయ విద్యాలయాన్ని కలెక్టర్ కె. శశాంక సందర్శించి వివిధ సమస్యలపై అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా విద్యాలయ ప్రిన్సిపల్ హర్జిత్ కౌర్ విద్యాలయంలో 389 మంది విద్యార్థినీ విద్యార్థులు విద్యనభ్యసిస్తున్నారని అద్దె భవనం కావడం వలన సౌకర్యాలు సమకూర్చలేకపోతున్నామని కలెక్టర్‌కు తెలిపారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ వైద్యాధికారులు పిల్లల ఆరోగ్యం పట్ల జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో రమేష్, జిల్లా వైద్యాధికారి హరీష్ రాజ్, తహశీల్దార్ నాగభవాని, విద్యాధికారి శ్రీరాములు, రోడ్డు భవనాల శాఖ జిల్లా అధికారి తనేశ్వర్, తదితరులు పాల్గొన్నారు.



## జిల్లాలో ఆయిల్‌ఫామ్ ప్లాంటేషన్ లక్ష్యాలను పూర్తిచేయాలి



### జిల్లా కలెక్టర్ సిహెచ్. శివలింగయ్య

**ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :** కలెక్టరేట్ మినీ కాన్ఫరెన్స్ హాల్‌లో జిల్లాలో ఆయిల్‌పామింగ్‌పై గురువారం సంబంధిత అధికారులు, అదనపు కలెక్టర్ ప్రఫుల్‌దేశాయ్‌తో కలిసి జిల్లా కలెక్టర్ సిహెచ్. శివలింగయ్య సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ఇప్పటికే 351మంది రైతులు 1430 ఎకరాలలో ఆయిల్‌ఫామ్ సాగు చేస్తున్నారని జిల్లా లక్ష్యం 6046ఎకరాలని, ఈ వారంలో 3వేల ఎకరాలు లక్ష్యం పూర్తి చేయాలన్నారు. మిగిలిన రైతుల వెంటనే డీడీలు చెల్లించేందుకు సంబంధిత సిబ్బంది చర్యలు తీసుకుని మిగిలిన లక్ష్యం వెంటనే పూర్తి చేయాలన్నారు. మరింత సమాచారం రైతులకు చేరేవిధంగా వారికి అవగాహన కల్పించాలని అన్నారు. మైక్రో ఇరిగేషన్ పరికరాల కంపెనీ ప్రతినిధులు హార్టికల్చర్ అధికారులు, వ్యవసాయ అధికారులు సమన్వయంతో కలిసి పనిచేయాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. ఆయిల్‌ఫామ్ పంట సాగుకు గాను మొక్కలకు ఎరువులకు అంతరపంటల సాగుకు మొదటి సాలుగు సంవత్సరాలలో 27801రూపాయలు ఒక ఎకరానికి రాయితీ ఇవ్వబడుతుందని, అలాగే ఆయిల్‌ఫామ్ సాగుకు గాను అవసరమయ్యే బిందుసేద్యం పరికరాలను సబ్సిడీ ఇవ్వడం జరుగుతుందన్నారు. అనంతరం జిల్లా కలెక్టర్ ఆయిల్‌ఫామ్ రైతుల సమాచారం అవగాహన బుక్‌లెట్‌ను ఆవిష్కరించారు. సమీక్ష సమావేశంలో జిల్లా ఉద్యానవన అధికారి కెఆర్.లత, ఆయిల్‌ఫెడ్ ఇన్‌చార్జి రామకృష్ణ, జిల్లా వ్యవసాయశాఖ అధికారి వినోద్‌కుమార్, ఏడీఏ పరుశరాం, మండల వ్యవసాయ అధికారులు, మైక్రో ఇరిగేషన్ బిందు సేకరణ పరికరాల కంపెనీ ప్రతినిధులు పాల్గొన్నారు.

## నేను ఒకరి జేబులోంచి డబ్బులు తీసుకునేవాన్ని కాదు..!

### జీవితాంతం నియోజకవర్గ అభివృద్ధికి కృషిచేస్తా

### ఎమ్మెల్సీ కడియం శ్రీహరి

**స్టేషన్‌ఘన్‌పూర్, డిసెంబరు15 ప్రభాతవార్త :** రాష్ట్రంలో సీఎం కేసీఆర్ ఆటలకు పెద్దపీట వేస్తున్నారని ఎమ్మెల్సీ కడియంశ్రీహరి అన్నారు. కడియం ఫౌండేషన్ సౌజన్యంతో కడియం యువసేన ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న మండలంలోని నమిలిగొండ గ్రామంలో గురువారం నిర్వహిస్తున్న ఉమ్మడి వరంగల్‌జిల్లా మెగా క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభ కార్యక్రమంలో రైస్ మిల్లర్స్ అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు బెలిదె వెంకన్న అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశంలో కడియం శ్రీహరి ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. సీఎం కేసీఆర్ చొరవతో ప్రతీ నియోజకవర్గంలో ఒకస్టేడియం, ప్రతీ గ్రామంలో క్రీడాప్రాంగణాలు ఏర్పాటు చేసుకోవడం జరిగిందన్నారు. స్టేషన్‌ఘన్‌పూర్ మండలకేంద్రంలో కూడా స్టేడియం మంజూరైందని దాని పనులు పూర్తి కావాల్సి ఉందని, వాటి పనుల పురోగతికి అవసరమైతే సీఎంను కలిసి కావాల్సిన బడ్జెట్ మంజూరు అయ్యేలా చూస్తానని హామీ ఇచ్చారు. అలాగే తమ కడియం ఫౌండేషన్ ఎన్నో సామాజిక కార్యక్రమాలలో పాలుపంచుకుంటుందన్నారు. ఉమ్మడి వరంగల్ జిల్లాలోని క్రీడాకారులను, యువత ప్రోత్సహించాలనే ఉద్దేశంతోనే ఇలాంటి టోర్నమెంట్‌లను నిర్వహిస్తున్నామని చెప్పారు. అందులో ప్రథమ బహుమతి రూ.50,116, ద్వితీయ బహుమతి రూ.30,116లు అందించడం జరుగుతుందన్నారు. పేదరికంలో పుట్టిన తాను ప్రజల ఆశీర్వాదంతోనే తాను ఈస్థాయిలో ఉన్నానని తెలిపారు. దళిత పేద విద్యార్థుల పై చదువులకోసం సహకారం అందించడం జరిగిందని, తాను ఇతర జేబులలోంచి డబ్బులు తీసుకునే వాడిని కాదని, తన జేబులోంచే ఇతరులకు డబ్బులు ఇవ్వడం జరుగుతుందన్నారు. తాను ఇప్పటివరకు ఎక్కడ తప్పుచేయలేదని, నీతి నిజాయితీగా ఉన్నానని, కార్యకర్తలు తల దించుకునే పనులు చేయబోనని ప్రాణం ఉన్నంతవరకు తనకు రాజకీయ జీవితాన్ని ఇచ్చిన నియోజకవర్గ ప్రజల అభివృద్ధికి కృషిచేస్తానన్నారు. క్రీడాకారులు క్రీడాస్ఫూర్తితో ఆడి రాష్ట్ర, జాతీయస్థాయిలో రాణించాలని కోరారు. అలాగే సంక్రాంతికి చాగల్లు గ్రామంలో రాష్ట్రస్థాయి కబడ్డీ క్రీడలు నిర్వహించి మొదటి బహుమతిగా రూ.1లక్ష ఇస్తానని ప్రకటించారు. అనంతరం క్రీడలు ప్రారంభించి ఎమ్మెల్సీ బ్యాటింగ్ చేసి క్రీడాకారులలో ఉత్సాహాన్ని నింపారు. ఈ టోర్నమెంట్‌లో దాదాపు 90టీములు పాల్గొన్నాయని నిర్వాహకులు తెలిపారు. కార్యక్రమం లో జిల్లా సీనియర్‌నాయకులు చింతకుంట్ల నరేందర్‌రెడ్డి, సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షులు పోగుల సారంగపాని, ఉపాధ్యక్షుడు అనుమాల మల్లేశం, సర్పంచ్ డ్యాగల ఉప్పలస్వామి, ఎంపీటీసీ బూర్ల లతశంకర్, రజాక్‌యాదవ్, జిల్లానాయకులు కోతిరాములు, గాదెసుధాకర్‌బాబు, రాజేష్‌నాయక్, కడియం యువసేన అధ్యక్షులు ఎలమకంటి నాగరాజు పాల్గొన్నారు.



## బై బ్యాక్ విధానంలో జనుము విత్తనాల కొనుగోలు



**భూపాలపల్లి, డిసెంబర్ 15, ప్రభాతవార్త** తెలంగాణ రాష్ట్ర విత్తనాభివృద్ధి సంస్థ వరంగల్ శాఖ ఈ సీజన్‌లో యాసంగిలో జనుము విత్తనాలను రైతులతో బై బ్యాక్ విధానంలో కొనుగోలు చేయటం జరుగుతుందని జయశంకర్ భూపాలపల్లి జిల్లా వ్యవసాయాధికారి విజయ్‌భాస్కర్ అన్నారు. గత సంవత్సరం కూడా రైతుల నుండి జనుము విత్తనాలు కొనుగోలు చేయటం జరిగిందని, ఈ సారి కూడా అదే విధానంలో కొనుగోలు చేస్తామని, ఇందు కోసం మండల వ్యవసాయ అధికారిని లేదా తెలంగాణ రాష్ట్ర విత్తనాభివృద్ధి సంస్థ రీజినల్ మేనేజర్ బయ్యు రఘు నెంబర్ 9849908759లో సంప్రదించాలని కోరారు. విత్తనాల ఎంపికలో రైతులు జాగ్రత్తలు పాటించాలని, తెలంగాణ విత్తనాభివృద్ధి సంస్థ టిఎస్ సీడ్స్ బ్రాండ్ పేరుతో అందిస్తుందని అన్నారు. నాణ్యమైన మినుము, పొద్దుతిరుగుడు, నువ్వులు, మొక్కజొన్న వివిధ రకాల విత్తనాలు మండల కేంద్రాల్లోని సహకార సంఘాలు, ఆగ్రోస్ రైతు సేవా కేంద్రాల్లో అందుబాటులో ఉంటాయని, రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## కంటివెలుగును విజయవంతం చేయాలి



**భూపాలపల్లి, డిసెంబర్ 15, ప్రభాతవార్త:** జనవరి 18 నుండి చేపట్టిన కంటి వెలుగు కార్యక్రమంను జిల్లాలో విజయవంతం చేయాలని జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ భవేశ్‌మిశ్రా అధికారులను ఆదేశించారు. గురువారం జిల్లా వైద్య ఆరోగ్య శాఖ కార్యాలయంలో మండల అభివృద్ధి అధికారులు, మున్సిపల్ కమీషనర్, ఎంపిఓ, వైద్య ఆరోగ్య పంచాయతిరాజ్ అధికారులతో కంటి వెలుగు కార్యక్రమంపై సమీక్ష నిర్వహించారు. జనవరి 18 నుండి చేపట్టే కంటి వెలుగుపై గ్రామ స్థాయిలో తీసుకుపోయి కార్యక్రమంను విజయవంతం చేసేందుకు ప్రణాళికలను సిద్ధం చేసుకోవాలని సూచించారు. ఈ సమీక్షలో జిల్లా అదనపు కలెక్టర్ టిఎస్ దివాకర, డిఎంఅండ్‌హెచ్‌ఓ డాక్టర్ శ్రీరాం, వైద్య ఆరోగ్య శాఖ అధికారులు పాల్గొన్నారు.

## చికాగో టూ రామప్ప



**వెంకటాపూర్, డిసెంబర్ 15, ప్రభాతవార్త :** ప్రపంచ ప్రసిద్ధి చెందిన రామప్ప దేవాలయాన్ని చికాగో నుండి రాబర్ట్, పెడ్రిక్, అలెక్స్‌లు వచ్చి రామప్ప దేవాలయాన్ని సందర్శించారు. ఆలయ పూజారులు సాదరంగా ఆహ్వానించి రామలింగేశ్వరుడి సన్నిధిలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం గైడ్ గోరంట్ల విజయ్ ఆలయ ప్రాశస్త్యం గురించి వారికి వివరించారు. వారి వెంట సతీష్, రోహన్‌లు ఉన్నారు.

# ఉచిత వైద్య శిబిరంకు అశేష స్పందన




◆32వ డివిజన్ కార్పొరేటర్ పల్లం పద్మ రవి

◆33వ డివిజన్ మస్కమల్ల అరుణ సుధాకర్

**వరంగల్ ప్రభాతవార్త డిసెంబర్ 15:**
లయన్స్ క్లబ్ ఆఫ్ వరంగల్ ఆపద్బంధు ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత మెగా హెల్త్ క్యాంప్ కు స్థానిక ప్రజల నుండి అశేశ స్పందన రావడం సంతోషముని 32వ డివిజన్ కార్పొరేటర్ పల్లం పద్మ రవి 33వ డివిజన్ మస్కమల్ల అరుణ సుధాకర్ లు అన్నారు. గురువారం లయన్స్ క్లబ్ ఆఫ్ వరంగల్ ఆపద్బంధు ఆధ్యక్షులు లయన్ అడెపు రమేష్ తండ్రి కీ. శే. ఆడెపు రాజేందర్ 15 వర్ధంతి సందరర్భంగా



ఆకారపు వీరలక్ష్మి గవర్నమెంట్ స్కూల్ సిరంగి రాజారాం తోట వరంగల్ నందు ఉచిత మెగా హెల్త్ క్యాంప్ నిర్వహించారు. శరత్ మ్యాక్స్ విజన్ కంటి హస్పటల్ వారిచే 150 మందికి కంటి పరిక్షలు ఎస్.వి డయాగ్నొస్టిక్ వరంగల్ ఆధ్వర్యంలో మద్ది సతీష్ ల్యాబ్ టెక్నిషియన్ నాగరాజు చే 210 మందికి ఉచిత డయాబెటిస్ స్రీనింగ్ చేయడం జరిగింది. సాయి శ్రీ మల్టి స్పెషాలిటి డెంటల్ క్లినిక్ డా. రాయపూరి రాజేష్ చే 105 మందికి ఉచిత దంత పరీక్షలు నిర్వహిఒచారు. డా.రాజామొగిళి చే సుమారుగా 149 మందికి బి.సి స్రీనింగ్ చేయడం జరిగింది. స్వమం కృషి అనాద వృద్ద ఆశ్రమము వరంగల్ లో అన్న ప్రసాద వితరణ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ ఆఫ్ వరంగల్ లో ఆపద్బందు చార్టర్ ప్రెసిడ్ంట్ లయన్ పిల్లల మర్రి కోశాధికారి లయన్ పూసాల సత్యనారయణ లయన్ సూరజ్ గౌడ్ లయన్ సిరి పోతుల ప్రవీణ్ బుదారపు సాంబయ్య పాల్గొన్నారు.

# అవగాహనతోనే ఎయిడ్స్ పై నియంత్రరణ

**డీఎంహెచ్ఓ డా.కె.వెంకట రమణ**



**వరంగల్ ప్రభాతవార్త డిసెంబర్ 15:**
సమాజంలో అవగాహనతోనే ఎయిడ్సె పై నియంత్రణ చేయగల మని జిల్లా వైద్యాధికారి డా.కె. వెంకట రమణ అన్నారు. గురు వారం స్థాపిక ఏవివి డిగ్రీ కళాశాలలో వరంగల్ జిల్లా మెడికల్ అండ్‌హెల్త డిపార్ట్మెంట్ అవగాహన తోనే ఎయాడ్స్ పై నియంత్రణ ఆధ్వర్యంలో వరంగల్ జిల్లా స్దాయిలో డిగ్రీ కళాశాల విద్యార్ధులకు ఎయాడ్స్ టిబి రక్తం పై క్విజ్ మాస్టర్ ఆర్గనైజర్ గా ఏవివి కళాశాల ఎన్.ఎస్.ఎస్ ప్రోగామ్ ఆఫీసర్ కోడిమాల శ్రీనివాస్ రావు అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా వరంగల్ జిల్లా వైద్య అధికారి డా.కె. వెంకటరమణ విద్యార్ధులను ఉద్దేశించి మాట్లాడుతూ హెచ్ఐవి ఎయిడ్స్ ను నిరోధించవచ్చుని అన్నారు. ఈ కార్యక్రమంలో ఈ పోటీలో ఏవివి డిగ్రీ కళాశాల విద్యార్ధులు కె.హరిక సింధులు మొదటి బహుమతి రెండవ బహుమతి నాస్ ఫాతిమా సన గవర్న మెంట్ డింరగీ కళాశాల రంగశాయిపేట మూడవ బాహుమతి పొందారు. మొదటి బాహుమతి విజేతలలు రాష్ట్ర స్దాయిలో జరిగే క్విజ్ కాంపిటిషన్లో పాల్గొంటారని తెలి పారు. ఈ కార్యక్రమంలో డిస్టిక్ మెడికల్ అండ్‌హెల్త డిపార్ట్మెంట్ సిబ్బంది డా.నరసింహ రెడ్డి ఫిజియో థెరపిస్టు ఈ.రామకృష్ణ సూపర్వైజర్ అనిల్‌కుమార్, డెమో వరంగల్ డిఎం హెచ్వీ డిగ్రీ కాలేయ ఏవో.సుదిలక్ష్మి, ప్రోగ్రాం ఆఫిసర్ దామోదం, వివిధ కళాశాల విద్యార్ధులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ప్రజా సంగ్రామ ముగింపు సభకు బిజెపి నాయకులు




**మామునూర్ ప్రభాతవార్త డిసెంబర్ 15:**
ప్రజా సంగ్రామ ముగింపు సభకు బిజెపి నాయకులు గురువారం రోజున ఎస్ఆర్ఆర్ కాలేజ్ గ్రౌండ్ కరీనంగర్ లో తెలంగాణ రాష్ట్ర బిజెపి అధ్యక్షులు బండి సంజచ్ కుమార్ కరీనంగర్ ఎంపి ముదలు పెట్టిన ఐదవ విడత ప్రజా సంగ్రామ యాత్ర ముగింపు సభకు పరకాల నియోజకవర్గ ఇంచార్జి పెసరు విజయ్ చందర్ రెడ్డి ఆదేశాల మేరకు ముగాంపు సభకు సంఘీభావం తెలుపాడానికి గ్రేటర్ వరంగల్ 17వ డివిజన అధ్యక్షుడు నవీన్ కుమార్ యాదవ్ అధ్వర్యంలో డివిజన్‌లోని బిజెపి నాయకులతో కలిపి బస్సులో బయలుదేరడం జరిగింది. నిమోజకవర్గ సోషల్ మీడియా కన్వీనర్ ఊరుకొండ రాకేష్ కుమార్ కృష్ణం రాజు సత్యనారయణ కోటేశ్వర్ రాజేష్వరుణ్ సతీష్ అరుణ్ అజిత్ స్దఈప్ బిజెపి కార్యకర్తలు పాల్గొన్నారు.

# డా.ఆర్ఎస్ ప్రవీణకుమార్‌ను కలిసిన రైతు సంఘం నాయకుడు కిషన్‌రావు



**నడికూడ,ప్రభాతవార్త:**
నడికూడ మండలం చర్లపల్లి గ్రామంలో ఓ ఫంక్షన్ కార్యక్రమానికి భహుజన్ సామాజ్ పార్టీ రాష్ట్ర కోఆర్డినేటర్ డా.ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ హాజరయ్యారు.ఇందులో భాగంగా తెలంగాణ రాష్ట్ర బిసి రైతు విభాగం అధ్యక్షుడు వరికెల కిషన్‌రావు కలిసి రైతుల సమస్యలపై ఆయనతో చర్చించారు.ప్రభుత్వం వ్యవసాయానికి మొదటి ప్రధాన్యత అని అంటూనే రైతుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందని రైతుల పక్షాన ఉండాలని కోరినట్లు కిషన్‌రావు తెలిపారు.ఈ సందర్భంగా కిషన్‌రావు మాట్లాడుతూ పండించిన పంటలు కనీస గిట్టు బాటు ధర రాక అప్పులు ఇచ్చిన బ్యాంకులు రైతులను పీడిస్తున్నాయని రైతులు ఆత్మహత్యలు చేసుకుంటున్నారని అన్నారు.పంట నష్టం జరిగిన రైతులకు కనీసం నష్టపరిహారం కూడా ప్రభుత్వం చెల్లించలేదన్నారు.రాష్ట్ర ప్రభుత్వం వెంటనే రైతు రుణమాఫీ చేసి నష్టపోయిన రైతులకు పరిహారం అందించాలని ఆయన డిమాండ్ చేశారు.లేకపోతే రాబోయే ఎన్నికల్లో ప్రభుత్వానికి బుద్ధి చెబుతారని పేర్కొన్నారు.

# బిఎన్ఆర్‌కెఎస్ జనరల్ బాడి సమావేశం

**హజరైన పంకెర్ల కుమారస్వామి**



**మామునూర్ ప్రభాతవార్త డిసెంబర్ 15:**
భవన నిర్మాణ రంగాల కార్మిక సంఘం జిల్లా సమావేశం గురువారం హన్మకొండ జిల్లా అధ్యక్షుడు మూల వీర నర్సింహులు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా బిఎన్ఆర్‌కెఎస్ రాష్ట్ర కార్యదర్శి పంకెర్ల కుమారస్వామి హజరై కార్యక్రమం ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కమిటీని ఉద్దేశించి మాట్లాడుతూ జిల్లా కార్మికులందరూ కలుపుగోలుగా ఉంటూ కలిసి నడుచుకొని సంఘ నియామాలతో ముందుకు పోవాలని తెలిపారు. బిఎస్ఆర్‌కెఎస్ సంఘ భవన నిర్మాణనికి ప్రతి కార్మికుడు అండగా నిలబడాలని కోరారు. సంఘం యొక్క సభ్యత్వలు సంభంధిత గడువు లోపు పూర్తి చేయాలని తెలిపారు. కార్మికుల సౌలభ్యం కోసం అందరికి అందుబాటులో ఉండడానికి జిల్లా నూతన కార్యాలయ విషయం అలాగే ఈనెల19,20 న జరిగే శిక్షణ తరగతుల గురించి చర్చిచడం జరిగింది ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు బొంకూరి అయిలయ్య జిల్లా ప్రధాన కార్యదర్శి మహ్మద్ అజీముద్దీన్ జిల్లా ప్రచార కార్యదర్శులు జెరిపోతుల చిక్షపతి తాటికాయల శంకర్ దేవురుప్పుల బిక్షపతి ఇండ్ల బుగుతయ్య హన్మకొండ డివిజన్ అధ్యక్షుడు గొల్లన నరేందర్ కాటభోయిన పరమేశ్వర్ కార్యికులు తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర కబడ్డి పోట్టీలకు ఎంపికైన చంటి



**భీమదేవరపల్లి ప్రభాతవార్త డిసెంబర్ 15:**
రాష్ట్ర స్దాయి కబడ్డి పోటీలకు కొత్త కొండ విద్యార్ది చంటి ఎంపికయ్యాడు. కొత్త కొండ గ్రామానికి చెందిన వడ్డెర కులానికి చెందిన సంపంగి శ్రీనివాస్ రజిత దంపతుల కుమారుడైన సంపంగి చంటి కొత్త కొండ జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యాను అభ్యసిస్తూ ఇటీవల జరిగిన జిల్లా స్దాయి సబ్ జూనియర్ కబడ్డి పోటీలో అత్యుత్తమ ప్రతిభ కనబరించి ఎంపికైనట్టు వ్యాయామ ఉపాద్యాయుడు పచునూరు సునీల్ కుమార్ తెలిపారు. ఎంపికైన విద్యార్ధిని మండల కబడ్డీ అసోసోయేషన్ మాచర్ల కుమారస్వామి గౌడ్ సీనియర్ క్రీడాకారులు ఎస్ రవీందర్ శ్రీనివాస్ రావు కృష్ణ కర్ణాకర్ వెంకన్న వెంకటస్వామి పాఠశాల ఉపాధ్యా యిలు అభినందించారు.

# జిల్లా కార్మికుల నాయకుల ముఖ్య సమావేశం



**మామునూర్ ప్రభాతవార్త డిసెంబర్ 15:**
గురువారం రోజున భవన నిర్మాణ రంగాల కార్మికు సంఘం వరంగల్ జిల్లా కమిటి సమావేశానికి రాష్ట్ర ప్రచార కార్యదర్శి జిల్లా ఇంచార్జి వేముల కొండ సంపత్ ముఖ్య అతిధాగా పాల్గొన్నారు. కార్మికుల మధ్య సేహ్న భావన్ని పెంచుతువదని కార్మిక సమస్యలపై చర్చించి పరిష్కారించుకోవచ్చు అని అన్నారు. జిల్లా కార్మికుల అందుభాటులో ఉండడానికి కార్యలయం ఏర్పాటు చేసుకోవాలని తెలిపారు. అలాగే జిల్లా అధ్యక్షుడు చిలువేరు రాజేందర్ అధ్వర్యంలో ఏర్పాటైన సమావేశంలో పలు తీర్మానాలు చేశారు. ఈ నెల శిక్షణ తరగతులను 19,20 తేదిన జరుగుతాయని జిల్లానుండి పాల్గొనాలని తెలిపారు. మండల గ్రామాల కమిటి లు పూర్తి చేయాలని నూతన సభ్యత్వాలు మొదలు పెట్టాలని తెలిపారు. వరంగల్ జిల్లా లొ బిఎన్ఆర్‌కెఎస్ బలోపేతం కావడానికి సభ్యత్వాలు ముఖ్మ మనే విషయం గుర్తించుకొని సంఘం కోసం పాటు పడాలని కమిటి సభ్యలకు తెలిపారు ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యాక్షులు మల్లం రమేష్‌పటేల్ ఎం శ్రీను పాషా తదాతరులు పాల్గొన్నారు.

# లయన్స్ క్లబ్ వారి ఉచిత మెగా హెల్త్ క్యాంప్



**పోచమ్మమైదాన్, డిసెంబర్ 15, ప్రభాతవార్త**
లయన్స్‌క్లబ్ ఆఫ్ వరంగల్ ఆధ్వర్యంలో ఉచిత మెగా హెల్త్ క్యాంప్ గురువారం లయన్స్‌క్లబ్ ఆఫ్ వరంల్ ఆపద్బంధు అధ్యక్షులు లయన్ ఆడెపు రమేష్ తండ్రి కీర్తి శేషులు ఆడెపు రాజెందర్ 15వ వర్ధంతి సందర్భంగా ఆడెపు రమేష్, ఆకారపు వీర లక్ష్మి గవర్నమెంట్ స్కూల్; సింగిరాజారం తోట వరంగల్ నందు ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు ఉచిత మెగా హెల్త్ క్యాంప్‌ను నిర్వహించారు. శరత్ మ్యాక్స్ విజన్ కంటి హాస్పటల్ వారిచే 105 మందికి ఉచిత దంత పరీక్షలు, డాక్టర్ రాజమొగిళిచే సుమారుగా 149 మందికి బీపీ స్క్రీనింగ్ చేయడం జరిగింది. అంతేకాకుండా మధ్యాహ్నం స్వయం కృషి అనాథ వృద్ధ ఆశ్రమం వరంగల్‌లో మహాఅన్న ప్రసాద వితరణ కూడా చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో 32వ డివిజన్ కార్పొరేటర్ పల్లం పద్మ రవి, 33వ డివిజన్ కార్పొరేటర్ ముష్కమల్ల అరుణ లయన్ పిల్లలమర్రి శ్రీధర్, క్లబ్ అధ్యక్షులు లయన్ ఆడెపు రమేష్, కోశాధికారి లయన్ పూసాల సత్యనారాయణ, లయన్ సూరజ్ గౌడ్, లయన్ సిరిపోతుల ప్రవీణ్, బుదారపు సాంబయ్య, పాల్గొన్నారు.

# విద్యార్థులు నూతన ఆవిష్కరణలు సృష్టించాలి

**- ఎమ్మెల్యే డాక్టర్ టి.రాజయ్య**

జనగామ టౌన్, డిసెంబరు15 ప్రభాతవార్త




విద్యార్థులు నూతన ఆవిష్కరణలు సృష్టించాలని స్టేషన్‌ఘన్‌పూర్ ఎమ్మెల్యే డాక్టర్ టి.రాజయ్య అన్నారు. గురువారం జనగామ పట్టణంలోని సాన్‌మారియా హైస్కూల్‌లో రెండురోజుల జిల్లా స్థాయి సైన్స్‌ఫెయిర్ ముగింపు వేడుకల్లో ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే రాజయ్య పాల్గొని మాట్లాడుతూ విద్యార్థులు నూతన ఆవిష్కరణలు సృష్టించాలని, అందుకు ఉపాధ్యాయుల గైడెన్స్ అవసరం అన్నారు. అన్ని వృత్తుల కెల్లా ఉపాధ్యాయ వృత్తి ఉన్నతమైనదని, ఉపాధ్యాయులు లేకుంటే తాను ఈస్థానంలో ఉండేవాడినికాదని గుర్తు చేసుకున్నారు. జిల్లా వ్యాప్తంగా ఈ సైన్స్‌ఫెయిర్‌లో పాల్గొన్న విద్యార్థులు భవిష్యత్‌లో గొప్పస్థాయిలో ఉండాలని ఆయన ఆకాంక్షించారు. జిల్లా కలెక్టర్ సిహెచ్.శివలింగయ్య మాట్లాడుతూ విద్యార్థుల నైపుణ్యతను ఉపాధ్యాయులు గుర్తించాలని, ప్రకృతికి సంబంధించిన అన్ని విషయాలు వారికి బోధించాలని అన్నారు. విద్యార్థులు నూతన ఆవిష్కరణ వైపు మొగ్గుచూపాలని అందుకు ప్రకృతి ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని, భూమి దానియొక్క విలువలు తెలుసుకోవాలన్నారు. పర్యావరణ సమతుల్యం, భూమి శాస్త్రీయత, తదితర అంశాలపై పిల్లలకు అవగాహన కల్పించాలన్నారు. ఈ సైన్స్ ఫెయిర్‌లో రాష్ట్రస్థాయికి ఏడుగురు విద్యార్థులు ఎంపికైనట్లు తెలిపారు. భవిష్యత్‌లో మిరిన్న విజయాలు సాధించాలని ఆయన విద్యార్థులకు తెలిపారు. ఈ సైన్స్‌ఫెయిర్ ముగింపు కార్యక్రమంలో ప్రదర్శించిన సంస్కృతిక, వైజ్ఞానిక కార్యక్రమాలు పిల్లలను ఆకట్టుకున్నాయి. అనంతరం సైన్స్‌ఫెయిర్‌లో పాల్గొన్న ఉత్తమ ప్రదర్శనలు, ఎగ్జిబిటర్స్‌కు మెమొంటోలు, శాలువాలతో సన్మానం చేశారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ ప్రఫుల్‌దేశాయ్, పురపాలక సంఘం చైర్‌పర్సన్ పోకల జమున, డీఈవో కె.రాము, జిల్లా సైన్స్ అధికారిణి గౌసియాబేగం, నేషనల్ సైన్స్‌ఫెయిర్ మెంబర్ సుభ్రత్‌రాయ్ పాల్గొన్నారు.

జనగామ వార్త

## గ్రామ సమస్యలను సీఎంకు విన్నవించిన ఓబులాపూర్‌సర్పంచ్



**జఫర్‌గడ్, డిసెంబరు15 ప్రభాతవార్త :**
మండలంలోని ఓబులాపూర్ గ్రామ సమస్యలను సీఎం కేసీఆర్ దృష్టికి తీసుకవెళ్లడం జరిగిందని గ్రామసర్పంచ్ గార్లపాటి నీరజారెడ్డి తెలిపారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామంలోపలు అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడంకోసం నిధులు అందే విధంగా గ్రామంలో పార్టీ బలోపేతం గురించి సీఎంకు విన్నవించడం జరిగిందన్నారు. సానుకూలంగా స్పందించిన సీఎం గ్రామ అభివృద్ధికి నిధులు మంజూరు చేస్తానని, గ్రామంలో పార్టీకోసం ప్రతీ ఒక్కరు కృషిచేయాలని తెలిపారన్నారు. అదేవిధంగా మండల పీఏసీఎస్ చైర్మన్ తీగల రుణాకర్‌రావు సీఎం కేసీఆర్‌ను మర్యాదపూర్వకంగా కలిసి వినతిపత్రం అందించారన్నారు. కార్యక్రమంలో గార్లపాటి నరేందర్‌రెడ్డి పాల్గొన్నారు.

## పేదలకు భరోసా సీఎం రిలీఫ్‌ఫండ్..



**పాలకుర్తి డిసెంబరు15 ప్రభాతవార్త :**
పేదల సంక్షేమంకోసమే సీఎం రిలీఫ్ ఫండ్ ఉపయోగపడుతుందని రాష్ట్ర పంచాయతీరాజ్‌శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు అన్నారు. గురువారం మండలకేంద్రంలోని ఎమ్మెల్యేక్యాంపు కార్యాలయంలో 25మంది లబ్ధిదారులకు సీఎంఆర్‌ఎఫ్ చెక్కులను పంపిణీ చేశారు. అనంతరం వివిధ గ్రామాల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ సీఎం కేసీఆర్ ఆధ్వర్యంలోనే గ్రామాలు అభివృద్ధి చెందాయని, బారాస పార్టీతో దేశ రాజకీయ పార్టీలకు వణుకు పుట్టిందని అన్నారు. గ్రామాలలో మిగిలి ఉన్న పనులను త్వరగా పూర్తిచేయాలని ప్రజాప్రతినిధులను ఆదేశించారు. సీఎం కేసీఆర్ చేపడుతున్న అభివృద్ధిని ప్రజలకు తెలుపాలని పార్టీకోసం ప్రతీ కార్యకర్త పనిచేయాలని వారికి అండగా నేనుంటానని తెలిపారు. దేశంలోని బీజేపీ రైతులను మోసం చేసిందన్నారు. దేశంలో మరో చరిత్ర సృష్టించేందుకే బారాస ఆవిర్భవించిందని సీఎం కేసీఆర్ నాయకత్వంలో పార్టీ బలపడుతుందన్నారు. అనంతరం మండలంలోని పెద్దతండా బి గ్రామానికిచెందిన గణేష్ కరాటే పోటీలో ఇంటర్నేషనల్ గోల్డ్ మెడల్ సాధించడంతో మంత్రి దయాకర్‌రావు శాలువాకప్పి ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

## లబ్ధిదారుల విషయంలో అభ్యంతరాలను తెలియపర్చాలి



**స్టేషన్‌ఘన్‌పూర్, డిసెంబరు15 ప్రభాతవార్త :**
మండలంలోని కొత్తపల్లి గ్రామంలో డబుల్‌బెడ్‌రూం ఇండ్ల లబ్ధిదారుల ఎంపిక కొరకు సర్పంచ్ గోవిందు ఆనందం అధ్యక్షతన మొదటి గ్రామసభ ఏర్పాటు చేశారు. గురువారం నిర్వహించిన ఈ సభలో తహసీల్దార్ పూల్‌సింగ్ చౌహాన్ పాల్గొని మాట్లాడారు. రెవెన్యూ అధికారుల సర్వేలో ఎంపిక చేసిన 35మంది లబ్ధిదారుల పేర్లను గ్రామసభలో చదివి వినిపించారు. అసలు ఇండ్లు 30మాత్రమేనని, లబ్ధిదారుల జాబితా విషయంలో ఎవరికైనా ఏమైనా అభ్యంతరాలు ఉంటే లిఖిత పూర్వకంగా వ్రాసి ఇవ్వాలని చెప్పారు. అభ్యంతరాలను మరల సరిచూసుకుని తిరిగి రెండవ గ్రామసభ నిర్వహించి లబ్ధిదారుల ఎంపిక పూర్తిచేస్తామని తహసీల్దార్ తెలియచేశారు. ఈ సభలో ఆర్‌ఐలు పంచాయతీ సెక్రటరీ, గ్రామసర్పంచ్, ఉపసర్పంచ్ ముక్కెర మహేందర్, పంచాయతీ కార్యదర్శి వేణుగోపాల్, వార్డుసభ్యులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

## కేసీఆర్ కుటుంబ బాలన అంతం కొరకే సంగ్రామ యాత్రలు

**-బీజేపీ ర్త్రాషనాయకులు మాదాసు వెంకటేశ్**



**స్టేషన్‌ఘన్‌పూర్, డిసెంబరు15 ప్రభాతవార్త :**
ఐదవ విడత ప్రజాసంగ్రామ యాత్ర ముగింపు సభకు స్టేషన్‌ఘన్‌పూర్ నియోజకవర్గం అన్ని మండలాల నుంచి బహిరంగ సభకు బీజేపీ కార్యకర్తలు గురువారం పెద్దఎత్తున తరలివెళ్లారు. సభకు వెళ్లే వాహనాలను బీజేపీ రాష్ట్ర నాయకులు మాదాసు వెంకటేశ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా డివిజన్‌కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ కేసీఆర్ కుటుంబ అవినీతి పాలనను అంతమొందించాలనే లక్ష్యంతో బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు బండిసంజయ్ నాలుగు విడతల ప్రజాసంగ్రామ యాత్రలను విజయవంతం చేసి గురువారం ఐదవ విడత ప్రజాసంగ్రామ ముగింపు యాత్ర బహిరంగ సభను కరీంనగర్ నడిబొడ్డున ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఇప్పటివరకు 56నియోజకవర్గాలు 13పార్లమెంట్ స్థానాలను తాకుతూ 120రోజులుగా 1403కిలోమీటర్ల పాదయాత్రను చేయడం జరిగిందన్నారు. సీఎం కేసీఆర్ సర్కార్ ఎన్ని అడ్డంకులను సృష్టించినా విజయవంతంగా కొనసాగడం చాలా సంతోషకరమని మాదాసు వెంకటేశ్ అన్నారు. ఈ కార్యక్రమంలో స్టేషన్‌ఘన్‌పూర్, జఫర్‌గడ్ మండలాధ్యక్షులు, జిల్లా నాయకులు బుర్ర తిరుపతి, ఎస్సీసెల్ స్టేషన్‌ఘన్‌పూర్ మండల అధ్యక్షుడు ఐలపాక శ్రీనివాస్, జాఫర్‌గడ్ ఎస్సీసెల్ మండల అధ్యక్షుడు సారయ్య, బీజెవైఎం జనగామ జిల్లా ప్రధాన కార్యదర్శి కొలనుపాక శరత్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## నిజమైన లబ్ధిదారులకు తేల్చండి..

**- సర్పంచ్ బొల్లపెల్లి మంజుల**



**రఘునాథపల్లి, డిసెంబరు15 ప్రభాతవార్త :**
మండలంలోని కోమల్ల గ్రామంలో ప్రభుత్వం పేదలకు పంపిణీ చేసిన ఇండ్ల స్థలాల్లో నిజమైన లబ్ధిదారులను వెలికితీయాలని సర్పంచ్ బొల్లపెల్లి మంజుల అధికారులను వేడుకున్నారు. 443సర్వే నంబర్‌లో ప్రభుత్వం పేదలకు ఇళ్లస్థలాలు కేటాయించిన విషయం విధితమే. కానీ అందులో అవకతవకలు జరిగాయని, అధికారులు వెంటనే స్పందించి నిజమైన లబ్ధిదారులను గుర్తించాలని, తనపై ఆరోపణలు అవాస్తవమని సర్పంచ్ మంజుల ఖండించారు.

## రేపు మండల సర్వసభ్య సమావేశం

**రఘునాథపల్లి, డిసెంబరు15 ప్రభాతవార్త :**
ఈనెల 17(శనివారం)న మండల సర్వసభ్య సమావేశం నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో మహమ్మద్ హాషీం తెలిపారు. ఉదయం 11గంటలకు జరిగే సమావేశానికి ఎంపీపీ మేకల వరలక్ష్మీ అధ్యక్షతన జరిగే కార్యక్రమానికి మండలంలోని ఎంపీటీసీలు, సర్పంచ్‌లతోపాటు మండలంలోని సంబంధిత అధికారులు సకాలంలో హాజరు కావాలని ఎంపీడీవో తెలిపారు.

## మృతుడి కుటుంబానికి ఆర్థికసాయం



**జఫర్‌గడ్, డిసెంబరు15 ప్రభాతవార్త :**
మండలంలోని తిమ్మంపేట గ్రామానికిచెందిన బొద్దున కలమ్మ అనారోగ్యంతో మరణించడంతో మృతురాలు కుటుంబానికి గ్రామసర్పంచ్ ఆర్థికసాయం అందచేశారు. ఈసందర్భంగా మృతురాలు భౌతికకాయాన్ని సందర్శించి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి వారికి రూ.3500ఆర్థికసాయం అందచేశారు. కార్యక్రమంలోఉపసర్పంచ్ రేణుక సతీష్, వార్డుసభ్యులు జోగు స్వామి, విద్యాకమిటీ చైర్మన్ కుంభోజి మహదేవ్, మాజీ చైర్మన్ నర్సింగోజు స్వామి, షరీఫ్, తుల్లాకుమార్, తాటికాయల భాస్కర్, మోషే తదితరులు పాల్గొన్నారు.

## టెక్నీషియన్‌అసోసియేషన్ నూతన కమిటీ

**జనగామ టౌన్, డిసెంబరు15 ప్రభాతవార్త :**
జనగామ పట్టణంలో జనగామ మొబైల్ టెక్నీషియన్ అసోసియేషన్ వారు నూతన కమిటీని ఎన్నుకున్నారు. ఈసందర్భంగా జనగామ పట్టణ నూతన మొబైల్ టెక్నీషియన్ అసోసియేషన్ అధ్యక్షులుగా చెవ్వ సంపత్, ఉపాధ్యక్షులుగా కవిడినవి మల్లేశ్, పూస రాజు, కార్యదర్శిగా ఎండి.రఫిక్, కోశాధికారిగా నోముల శ్రీశైలం, సహాయ కార్యదర్శిగా ఎండి.యాకూబ్‌బాబాలను ఎన్నుకున్నారు.




## చెకుముకిలో రాష్ట్ర స్థాయి ప్రధమ బహుమతి

కాటారం, డిసెంబర్ 15, ప్రభాతవార్త



మండల కేంద్రంలోని గిరిజన సంక్షేమ గురుకుల బాలుర కళాశాల విద్యార్థులు చెకుముఖిలో రాష్ట్ర స్థాయి బహుమతి గెలుపొందినట్లు కళాశాల ప్రిన్సిపాల్ హరిగొప్పుల రాజేందర్ తెలిపారు. ఇటీవల రాజన్న సిరిసిల్ల జిల్లాలో నిర్వహించిన రాష్ట్ర స్థాయి సైన్స్ చెకుముఖి పోటీలలో ఇంగ్లీష్ మీడియం ప్రభుత్వ పాఠశాల విభాగంలో కళాశాలకు చెందిన విద్యార్థులు ఆర్ హరిప్రసాద్, బి యాకూబ్, టి వరుణ్ హార్దిక్ అత్యంత ప్రతిభ కనబరచి రాష్ట్ర స్థాయి బహుమతులను గెలుపొందినట్లు తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ సిరిసిల్ల శ్రీనివాస్, ఉపాధ్యాయులు శ్రీలత, సంధ్యారాణి, రాజయ్య, గోపాలక్రిష్ణ, సంతోష్, నాగేశ్వర్‌రావు తదితరులు పాల్గొన్నారు.

## నర్సరీని సందర్శించిన ఎంపిడివో

కాటారం, డిసెంబర్ 15, ప్రభాతవార్త



కాటారం మండలంలోని చింతకాని నర్సరీని గురువారం ఎంపిడివో పెద్ది ఆంజనేయులు సందర్శించారు. ఉపాధి హామీ పథకంలో భాగంగా నర్సరీని పరిశీలన చేసి బ్యాగ్ ఫిల్లింగ్ పనులను త్వరగా చేపట్టాలని ఆదేశించారు. ఆయన వెంట కరుణాకర్ పాల్గొన్నారు.

## బీజేపిలో చేరిన నాయకులు

కాటారం, డిసెంబర్ 15, ప్రభాతవార్త



బీజేపి రాష్ట్ర నాయకులు చందుపట్ల సునిల్‌రెడ్డి ఆద్వర్యంలో గురువారం బీజేపి రాష్ట్ర అద్యక్షుడు బండి సంజయ్ సమక్షంలో తెలంగాణ రాష్ట్ర ఉద్యమకారులు తెరాస మాజీ ఉమ్మడి కరీంనగర్ అధికార ప్రతినిధి, మాజీ కాటారం మండల అద్యక్షుడు బండం వసంతరెడ్డి, మాజీ మండల ఉపాద్యక్షుడు నాగుల తిరుపతిరెడ్డి, మాజీ కార్యదర్శి దోమల సమ్మయ్య, ఖమ్మంపల్లి సంజీవ్ చేరారు. ఈ కార్యక్రమంలో నాయకులు బొమ్మన భాస్కర్‌రెడ్డి, పూసల రాజేంద్రప్రసాద్, ఉడుములు వెంకట్‌రెడ్డి, సాదుల శ్రీనివాస్ పాల్గొన్నారు.

## పిఎస్‌ను తనిఖీ చేసిన ఎస్పీ

మొగుళ్లపల్లి, డిసెంబర్ 15, ప్రభాతవార్త

జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని మొగుళ్లపల్లి పిఎస్ ను గురువారం జిల్లా ఎస్పీ సురరేందర్‌రెడ్డి తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కార్యాలయంలోని రికార్డులతో పాటు ఇతర అంశాలపై సమీక్ష నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డీఎస్పీ రాములు, సిఐ పులివెంకట్, ఎస్ శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

## ఆశా వర్కర్‌కు సన్మానం

మహాముత్తారం, డిసెంబర్ 15, ప్రభాతవార్త



మహాముత్తారం మండలంలోని గండికామారం గ్రామానికి చెందిన ఆరల్లి సునిత ఉత్తమ ఆశా వర్కర్‌గా ఎంపికైన సందర్భంగా పలువురు అభినందనలు తెలిపారు. ఆరల్లి సునిత సీనీయర్ సిటిజన్ కేయూ రిటైర్ట్ ప్రోపేసర్ కోదండరామారావు, అవినీతి నిరోదక సంస్థ జ్వాల అధినేత సుంకర ప్రశాంత్ సహచట్టం జయశంకర్ భూపాలపల్లి జిల్లా అద్యక్షుడు చర్లపల్లి వెంకటేశ్వర్లుగౌడ్, మహాముత్తారం మండల అద్యక్షుడు మొక్కల వెంకటస్వామి ఆద్వర్యంలో గురువారం మొమెంటో అందజేశారు.

## బహిరంగ సభకు తరలిన నాయకులు

మహాముత్తారం, డిసెంబర్ 15, ప్రభాతవార్త




బీజేపి రాష్ట్ర అద్యక్షుడు బండి సంజయ్ ఆద్వర్యంలో కరీంనగర్‌లో నిర్వహించే బహిరంగ సభకు మహాముత్తారం మండలం నుండి గురువారం బీజేపీ నాయకులు, కార్యకర్తలు తరలివెళ్లారు. కరీంనగర్‌లో జరిగే బహిరంగ సభకు బీజేపీ జాతీయ అద్యక్షుడు జేపి నడ్డా హాజరు అవుతున్నందున మండలం నుండి 50 మంది కార్యకర్తలు మండల పార్టీ అద్యక్షుడు పిలుమరి సంపత్, పసుల శివపూర్ణచందర్, తాటి పోషణ, హర్ష, నవీన్, బొబ్బిలి, శ్రీకాంత్, బండ శ్రీకాంత్, జాడీ రమేష్, మానేటి శేఖర్, లక్ష్మణ్ పాల్గొన్నారు.

## టీబీజీకేఎస్ వైస్ ప్రసిడెంట్‌గా దళితులకు అవకాశం కల్పించాలి

భూపాలపల్లి, డిసెంబర్ 15, ప్రభాతవార్త

తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం భూపాలపల్లి ఏరియా వైస్ ప్రసిడెంట్‌గా దళితులకు అవకాశం కల్పించాలని ఎంహెచ్‌పిఎస్ నాయకులు గడపె చక్రపాణి, నాయకులు బత్తుల వెంకటేష్ గురువారం విడుదల చేసిన ప్రకటనలో కోరారు. సింగరేణి వ్యాప్తంగా 11 డివిజన్‌లలో అగ్రకులాలకు చెందిన వారు వైస్ ప్రసిడెంట్‌గా కొనసాగుతున్నందున భూపాలపల్లి ఏరియాకు మాత్రం దళిత వర్గానికి కేటాయించాలని ఇప్పటికే వర్కింగ్ ప్రసిడెంట్ కవిత, వరంగల్ ఎంపి దయాకర్‌ను కలసి విన్నవించటం జరిగిందని వెల్లడించారు. ఈ విషయంలో యూనియన్ నాయకత్వం ఆలోచించాలని దళితులకు అవకాశం కల్పించాలని కోరారు.

## కనీస వేతనాలను అమలు చేయాలి

గార్ల, డిసెంబర్15 ప్రభాతవార్త:

సివిల్ సప్లై, జిసిసి హమాలీ కార్మికులకు ఒప్పందం ప్రకారం కనీస వేతనాలను అమలు చేయాలని సిఐటియు జిల్లా కార్యదర్శి కుంట ఉపేందర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సివిల్‌సప్లై, జిసిసి హమాలీ కార్మిక సంఘాల జాయింట్ యాక్షన్ కమిటి పిలుపు మేరకు సివిల్ సప్లై హమాలీకార్మిక యూనియన్ అనుబంధ సంఘం ఆద్వర్యంలో స్థానిక సివిల్ సప్లైగోడౌన్ వద్ద చేపట్టిన రెండవ రోజు సమ్మెను సందర్శించి మాట్లాడారు. సివిల్‌సప్లైలో అమలు అవుతున్న సౌకర్యాలను వర్తింపచేయాలని, ఎగుమతి దిగుమతి ధరలను ఏరియర్స్‌తో సహచెల్లించాలని, ఈఎస్ఐ, ప్రమాదభీమా 10లక్షలు అమలు చేయాలని డిమాండ్ చేశారు. హమాలీకార్మికులకు సంక్షేమబోర్డు ఏర్పాటు చేసి బోనస్ 10వేలకు పెంచాలని, పనిప్రదేశాలలో మరుగుదొడ్ల సౌకర్యం కల్పించాలని, రిటైర్‌మెంటు మెనిఫిట్స్, రెండుజతల యూనిఫాం, కుట్టుకూలికింద 13వందల రూపాయలు చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈసమ్మెకార్యక్రమంలో సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు అంబటి వీరస్వామి, మండల కన్వినర్ కందునూరి శ్రీనివాస్, నాయకులు ఇస్తారి, రమేష్, లక్ష్మీ, నారాయణ, ముత్తయ్య, వెంకటేష్, నగేష్, వెంకన్న, అంజీ, ప్రవీణ్, ఉప్పయ్య, సందీప్, రాము, కుమార్, తదితరులున్నారు.

## నేటి నుండి వైభవంగా ప్రారంభం కానున్న ధనుర్మాసవ్రత మహోత్సవాలు

### -జనవరి11న గోదాదేవి అమ్మవారి కూడార్ై ఉత్సవం

### -14భోగి పర్వధినాన గోధరంగనాధుల కళ్యాణం

గార్ల, డిసెంబర్15 ప్రభాతవార్త:

దేశంలోనే అరుదుగా వెలిసే గోదాదేవి సమేత శ్రీలక్ష్మీనారాయణ స్వామివారు జిల్లాలోనే చరిత్ర ప్రసిద్ది గాంచిన మండల కేంద్రంలోని శ్రీలక్ష్మీ నారాయణస్వామి ఆలయంలో ధనుర్మాసవ్రత మహోత్సవాలు శుక్రవారం రాత్రి గం.06.15ని.లకు వైభవంగా ధనుర్మాస ప్రారంభం కానున్నట్లు ఆలయ వంశపారంపర్య అర్చకులు కాండూరి లక్ష్మీనారాయణ చారీలు గురువారం తెలిపారు. జనవరి 15వరకు నెలరోజుల పాటు శ్రీలక్ష్మీనారాయణ స్వామివారి ఆలయంలో నిర్వహించబడే ధనురా ్మస వ్రతమహోత్సవాలకు భక్తుల దర్శనం కోసం అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు అధిక సంఖ్యలో భక్తులు పూజా కార్యక్రమాలలో పాల్గొని ఆశిస్సులు పొందాలని కోరారు. ప్రతి ఏటా ఈ ఆలయంలో మార్గశిర మాసంలో ధనుర్మాస ఉత్సవాలు, పూజా కార్యక్రమాలు చేస్తు 14న శనివారం భోగిన చైత్రశుద్ధమి పౌర్ణమినాడు శ్రీగోదారంగనాథుల కళ్యాణం, ఉగాదినాడు పంచాంగ శ్రావణం, ఈశ్రావణమాసంలో గోదాలక్ష్మీకి లక్షలక్ష్మీ కుంకుమార్చనలు ఘనంగా నిర్వహించడం అనావాయితీ. కోరుకున్న భక్తులకు కొంగు బంగారమైన శ్రీలక్ష్మీనారాయణస్వామి దేవాలయంలో ధనుర్మాస ఉత్సవాలలో భాగంగా ఈనెల16 శుక్రవారం రాత్రి గం.06.15ని.లకు ధనుర్మాస ఆరంభం. మొదటి పాశుర విన్నపము తీర్థప్రసాద వినియోగము. 18న ఆదివారం ఉదయం గం.09.15ని.లకు హన్‌మాన్‌చాలీసా 41పర్యాయములు. 23న శుక్రవారం ఉదయం 10.30గం.లకు గోదాలక్ష్మీ అమ్మవారికి మహిళాభక్తులచే సామూహిక లక్ష్మీ సహస్రనామ కుంకుమ పూజ. 25న ఆదివారం ఉదయం 11గంటలకు స్వామివారికి, అమ్మవారికి శ్రీపుష్పయాగం. 2023జనవరి1న ఆదివారం నూతన ఆంగ్ల సంవత్సరాది సందర్భంగా స్వామివారికి, అమ్మవారికి ప్రత్యేక పూజలు, ఉదయం 8గం.లకు హనుమాన్‌చాలీసా 108పర్యాయములు. 2న సోమవారం ముక్కోటి ఏకాదశి ఉదయం 5గం.లకు ఉత్తరద్వార దర్శనము. ఉదయం 10గం.లకు విష్ణుసహస్రనామ స్తోత్ర పారాయణ 108పర్యాయములు. 3న మంగళవారం ఉదయం10గం.లకు హరేరామ నామసంకీర్తన, ద్వాదశి పార్వాణ. 8న ఆదివారం రాత్రి 6గం.లకు గోదాలక్ష్మీ అమ్మవారికి దీపోత్సవము. 10న మంగళవారం నుండి 12న గురువారం వరకు అద్యయనోత్సవములు. 11న బుధవారం ఉదయం 11గం.లకు గోదాదేవి అమ్మవారికి కూడార్ైఉత్సవం. 108గంగాళములతో దివ్య పాయసనైవేద్యం. 12న గురువారం రాత్రి6గం.లకు పరమపదోత్సవం. 14న శనివారం ఉదయం 10గం.లకు గోదారంగనాధుల కళ్యాణము. 15న ఆదివారం మకర సంక్రాంతి ప్రత్యేక పూజలతో ధనుర్మాస వ్రతమహోత్సవములు ముగుస్తాయని వంశపారంపర్య ఆలయ అర్చకులు శ్రీకాండూరి లక్ష్మీనారాయణ చార్యులు తెలిపారు. ప్రతి రోజు ఉదయం 6.15గం.ల నుండి 7గం.ల వరకు భక్తుల గోత్రనామాలతో అర్చన, సాయంత్రం 6గం.ల నుండి 7.30గం.ల వరకు ఆరాధన భజనకార్యక్రమాలు అనంతరం తీర్ధప్రసాద వినియోగం కలదు. ప్రతి శుక్రవారం ఆలయంలో రాత్రి 6గం.ల నుండి 6.30గం.ల వరకు గోదాలక్ష్మీ కుంకుమ పూజలు నిర్వహించబడునని తెలిపారు. త్రికాలాల్లో దైనందిన కార్యక్రమాలతో ఆలయంలో దూప, దీప నైవేద్యాలతో విజయాలను చేరూర్చాలని, సిరిసంపదలు కలుగ జేయాలని, కన్యలకు కళ్యాణమస్తు అని దీవేన అందించాలని దేవాలయం చుట్టు 11 ప్రదక్షణలు చేసి స్వామివారికి, లక్ష్మీదేవికి, గోదాదేవికి వస్త్రాలు సమర్పించి ఒడినింపి వివిధ పూజలు నిర్వహిస్తు భక్తిశ్రద్ధలతో 9దశాబ్దాలుగా కొలవడం జరుగుతుందని అర్చకులు తెలిపారు. ధనుర్మాసవ్రత నెలరోజులు భక్తులు గోత్రనామాలతోపూజలు జరుపబడునని, అమ్మవారికి చీరలు సమర్పించు భక్తులు ఒకరోజుముందుగా ఇవ్వాలని, భక్తులు ఈధనుర్మాసోత్సవాలకు అధికసంఖ్యలలో పాల్గొని స్వామివారికృపకు ప్రాప్తులు కాగలరని ఆయన కోరారు.



# బల్దియా సిబ్బందికి ట్రాఫిక్ రూల్స్‌పై అవగాహణ కార్యక్రమం

**-పాల్గొన్న బల్దియా, ట్రాఫిక్, లా అండ్ ఆర్డర్ అధికారులు**

**2పోచమ్మమైదాన్, డిసెంబర్ 15, ప్రభాతవార్త**

గ్రేటర్ వరంగల్ మహా నగరపాలక సంస్థ కమీషనర్ ఆదేశాల మేరకు మున్సిపల్ హెల్త్ అధికారి డాక్టర్ రాజేష్ ఆధ్వర్యంలో గురువారం కొత్తవాడలోని పద్మశాలి కమ్యూనిటీ హాల్‌లో సుమారు 200 మంది పారిశుధ్య కార్మికులకు ట్రాఫిక్ మట్వాడ సీఐలచే ట్రాఫిక్ సైబర్ నేరాలపై అవగాహ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ట్రాఫిక్ సీఐ బాబు లాల్, లా అండ్ ఆర్డర్ సీఐ రమేష్ సంబంధింత వాహన చట్టం పలు అంశాలపై పారిశుధ్య కార్మికులు, జవాన్లకు అవగాహణ కల్పించారు. అనంతరం మున్సిపల్ హెల్త్ ఆఫీసర్ మాట్లాడుతూ తడి, పొడి చెత్తను వేరు చేసి అందిచాలని, పొడిచెత్తపై అవగాహణ కల్పిస్తూ నగరం లోని రహదారుల మీద గాని డ్రైనేజీలలో, ఎక్కడి పడితే అక్కడ చెత్త వేయకుండా అవగాహణ కల్గించడంతో పాటు స్వచ్ఛ ఆటోల ద్వారా ప్రతి ఇంటి నుంచి వెలువడే చెత్తను తడి పొడి చెత్తలుగా వేరుచేసి అందించేలా ప్రజలను ప్రోత్సహించాలని తడి చెత్తను కంపోస్ట్ ఎరువుగా మార్చి ఆదాయం పొందే అవకాశం ఉందని, పొడి చెత్తను పునర్ వినియోగం (రీసైక్లింగ్) ద్వారా వస్తువులను పునరుత్పత్తి చేయవచ్చని తెలిపారు.



ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ ఎస్సైలు సిలువేరు డేవిడ్, రావెళ్ల రామారావు, మట్టెవాడ ఎస్సై మహేందర్, సానిటరీ ఇన్స్పెక్టర్లు ఎల్లస్వామి, ధరమ్‌సింగ్, గోల్కొండ శ్రీను, నిరంజన్ వెంకన్న, ఇస్రం శ్రీను ఐటీసీ డెలిగేట్స్ పవన్ కిరణ్, సానిటరీ జవాన్లు, పాల్గొన్నారు.




## మృత కుటుంబానికి చెక్ పంపిణీ



**భూపాలపల్లిరూరల్, డిసెంబర్ 15, ప్రభాతవార్త**

భూపాలపల్లి పట్టణంలోని కాంగ్రేస్ పార్టీ కార్యాలయంలో గురువారం కాంగ్రేస్ కార్యకర్త మృతి చెందగా భీమా చెక్ మృత కుటుంబానికి నియోజక వర్గ ఇంచార్జీ గండ్ర సత్యనారాయణరావు అందజేశారు. పట్టణంలోని సిఆర్ నగర్‌కు చెందిన మిర్యాల శంకర్ గత కొన్ని నెలల క్రితం చనిపోగా అతడు కాంగ్రేస్ పార్టీలో క్రీయాశీలక కార్యకర్తగా సభ్యత్వం తీసుకోగా భీమా ద్వారా వచ్చిన రూ. 2 లక్షల చెక్‌ను మృతుని భార్య అమృతకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రేస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గోన్నారు.

## బండి సంజయ్ బహిరంగ సభకు ఎర్రబెల్లి ప్రదీప్‌రావు



**ప్రభాతవార్త, పోచమ్మమైదాన్**

గ్రేటర్ వరంగల్ జిల్లా తూర్పు నియోజకవర్గం నుంచి బీజేపి తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్ చేపట్టిన 5వ విడత ప్రజాసంగ్రామ యాత్ర ముగింపు సందర్భంగా కరీంనగర్‌లో ఏర్పాటు చేసి భారీ బహిరంగ సభకు బీజేపి రాష్ట్ర నాయకులు ఎర్రబెల్లి ప్రదీప్ ఆధ్వర్యంలో వరంగల్ తూర్పు నుంచి భారీగా ప్రజలు తరళిన నేపథ్యంలో 30 బస్సులు 20 కార్లలో తూర్పు నియోజకవర్గం బీజేపి నాయకుల వాహనాలను గ్రేటర్ వరంగల్ మున్సిపాలిటీ వద్ద జెండా ఊపి ప్రారంభించిన బీజేపి రాష్ట్ర నాయకులు వరంగల్ అర్బన్ కో ఆపరేటివ్ బ్యాంక్ చైర్మన్ ఎర్రబెల్లి ప్రదీప్ రావు. ఈ కార్యక్రమంలో బీజేపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో దిష్టిబొమ్మ దగ్ధం



**భూపాలపల్లి, డిసెంబర్ 15, ప్రభాతవార్త**

కేంద్ర మైనార్టీ మినిష్టర్ స్మృతి ఇరానీ రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తూ కేంద్ర ప్రభుత్వ దిష్టిబొమ్మను గురువారం జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలో ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో దగ్ధం చేశారు. పట్టణంలోని అంబేద్కర్ సెంటర్ వద్ద జరిగిన ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు సోత్కు ప్రవీణ్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం మౌలానా అజాద్ పేరిట మైనార్టీ పరిశోధక విద్యార్థులకు ఇచ్చే ఫెలోషిప్‌ను రద్దు చేయడాన్ని నిరసిస్తూ కేంద్ర ప్రభుత్వ దిష్టిబొమ్మను దగ్ధం చేయటం జరిగిందని వెల్లడించారు. 1989లో ప్రారంభమైన ఈ విధానంను రద్దు చేయటం సరైంది కాదని అన్నారు. రిసెర్చ్ చేసే విద్యార్థులకు నెలకు 35 వేల స్కాలర్‌షిప్‌ను అందించగా రద్దు వలన సంబందిత విద్యార్థులు నష్టపోయే ప్రమాదం ఉందన్నారు. ఇందుకు భాద్యత వహించి కేంద్ర మంత్రి రాజీనామా చేయాలని, లేని ఏడల దేశ వ్యాప్తంగా ఆందోళన కార్యక్రమాలను చేపట్టడం జరుగుతుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు నేరేళ్ల జోసప్, పోతుల పవన్, ఒద్దుల సాకేత్‌రెడ్డి, పంగ మహేందర్, పవన్, అలీంపాష, ప్రవీణ్ పాల్గోన్నారు.

## అయ్యప్పలకు అందుబాటులో గోపురాలు, పడిమెట్లు



**పోచమ్మమైదాన్, డిసెంబర్ 15, ప్రభాతవార్త**

శ్రీ హరిహరపుత్ర అయ్యప్ప పడి పూజా కార్యక్రమానికి అయ్యప్ప భక్తులకు సౌకర్యార్థం శ్రీ శబరిమల అయ్యప్ప సేవ సమాజం అయ్యప్ప సుమాంజలి వరంగల్ వారి సౌజన్యంతో నూతనంగా గోపురాలు, పడిమెట్లు తయారు చేయించి సామాన్య భక్తులకు అయ్యప్పలకు అందుబాటులోకి తేవడం, శబరిమలైలో ఉన్న స్వామి వారి పడిమెట్లు ఆలయ గోపురం మాదిరిగా చేయించడం జరిగిందని భక్తులు వీటిని సద్వినియోగం చేసుకొని స్వామి కృపకు పాత్రులు కాగలరని సూచించారు. ఈ కార్యక్రమంలో శబరిమల అయ్యప్ప సేవ సమాజం, పరపతి సంఘం అయ్యప్ప సమాజం పూజా విధానం పుస్తకం నిర్వాహకులు గందె నవీన్ శ్రీరాములు సురేష్, ఆకుతోట సంజు, ఆకినపెల్లి శ్రీనివాస్, గుండవరపు వెంకటేశ్వర్లు, కన్నా, దయాసాగర్, మనోజ్ తదితరులు పాల్గొన్నారు.

## కలెక్టర్ కార్యాలయం ముందు ఆశా వర్కర్ల ధర్నా

**భూపాలపల్లి, డిసెంబర్ 15, ప్రభాతవార్త**



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆశా వర్కర్ల సమస్యలను తక్షణమే పరిష్కరించాలని సీఐటియు అనుబంద తెలంగాణ ఆశా వర్కర్స్ యూనియన్ కార్యదర్శి బందు సాయిలు, చెన్నూరు రమేష్, జిల్లా ప్రధాన కార్యదర్శి మెటు కొండ లక్ష్మి డిమాండ్ చేశారు. సీఐటియు ఆద్వర్యంలో భూపాలపల్లి కలెక్టర్ కార్యాలయం ముందు గురువారం ధర్నా కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా మాట్లాడుతూ పెండింగ్‌లో ఉన్న కంటివెలుగు, లెప్రసీ, టీబీ డబ్బులను వెంటనే చెల్లించాలని, ప్రభుత్వం ప్రవేశపెడుతున్న అన్ని పథకాలను ప్రజల వద్దకు తీసకువెళుతున్న ఆశా వర్కర్ల డిమాండ్లను సానుకూలంగా స్పందించి అమలు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీఐటియు నాయకులు కంపేటి రాజయ్య, సరిత, వసంత, మంగ, వినోద, దుర్గ, నాగలత, దీప, శారద తదితరులు పాల్గోన్నారు. ఆశా వర్కర్లు చేపట్టిన ధర్నా కార్యక్రమంకు భూపాలపల్లి నియోజక వర్గ కాంగ్రేస్ పార్టీ ఇంచార్జీ గండ్ర సత్యనారాయణరావు మద్దతు పలికి వారి డిమాండ్లు పరిష్కరించాలని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వంను డిమాండ్ చేశారు.

## మీడియా మిత్రులకు తెలియ జేయునది ఏమనగా



**ప్రభాతవార్త**

ధర్మాసాగర్ మండలం ముప్పారం గ్రామానికి చెందిన వస్కుల శ్రీనివాస్ గ్రామ పంచాయితి సిబ్బందిగా విధులు నిర్వహిస్తూ ఉండేవాడు. శ్రీనివాస్ దంపతులకు ఒక కూతురు కుమారుడు ఉన్నాడు. భార్య భర్తల మధ్య తగాదాలతో భార్యపిల్లలను వదిలి తన తల్లిగారింటికి వెల్లింది. తిరిగి ఇంటికి రావడం లేదు గత కొన్ని నెలలుగా మనస్థాపానికి గురైన శ్రీనివాస్ ఇద్దరు పిల్లను తీసుకుని గురవారం రాత్రి సాయిపేట శివారులోని ధర్మాసాగర్ చెరువులోకి దూకి పిల్లలతో సహా ఆత్మహత్య యత్నానికి పాల్పడుతుండగా విది నిర్వహనలో బాగంగా వస్తున్న కాజీపేట ఎసిని శ్రీనివాస్ సిఐ రమేష్ సిబ్బందితో కలిసి వారిని కాపాడి సమస్య పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు.

## ముమ్మరంగా పోలీసుల తనిఖీలు

**చెన్నారావుపేట, డిసెంబర్ 15, ప్రభాతవార్త**

మండల కేంద్రం చెన్నారావుపేటలో పోలీసులు గురువారం ముమ్మరంగా తనిఖీలు చేపట్టారు. ఎస్ఐ తోట మహేందర్ ఆధ్వర్యంలో నర్సంపేట నెక్కొండ ప్రధాన రహదారిపై తనిఖీలు కొనసాగించారు. ముఖ్యంగా వాహనదారులకు డ్రంక్ అండ్ డ్రైవ్ నిర్వహించారు. రోజు రోజుకు రోడ్డు ప్రమాదాలు పెరుగుతున్న నేపథ్యంలో పోలీసులు దానిపై ప్రత్యేక దృష్టి సారించారు. ఈ మార్గంలో వెలుతున్న వాహనదారులను ఆపి తనిఖీలు చేపట్టారు. ముఖ్యంగా హెల్మెట్, మధ్యం సేవించడంపైన్నే పోలీసులు ప్రత్యేక దృష్టి సారించారు. వాహనదారులను ఆపి తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ హెల్మెట్ ధరించి ప్రాణాలను కాపాడుకోవాలన్నారు. మధ్యం సేవించి వాహనాలు నడపడం నేరమన్నారు. అతివేగం మధ్యం సేవించి నడపడం మంచిది కాదన్నారు. ఇందుకు పోలీసు చట్టాలు కఠినంగా ఉన్నందున ప్రయాణికులు అప్రమత్తంగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది గణేష్, శివశంకర్ తదితరులు పాల్గొన్నారు.

# మానుకోట కీర్తి కిరీటం గేయ రచయిత చక్రి

మహబూబాబాద్ నెహ్రూసెంటర్, ప్రభాతవార్త: మానుకోట కీర్తి కిరీటం చక్రి తెలంగాణ జాతీయ బిసి సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి శంతన్ రామరాజు అన్నారు. గురువారం జిల్లా కేంద్రంలోని 9వ వార్డు శ్రీరాం నగర్ బిసి కాలనీలో చక్రధర్ (చక్రి) 8వ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ 1974 జూన్ 15న మండలంలోని కంబాలపల్లిలోని గ్రామంలో అతి సామాన్య కుటుంబంలో జన్మించిన చక్రి స్వయం కృషితో



అంచెలంచెలుగా ఎదిగి సినీ సంగీత సామ్రాట్‌గా సినీ రంగంలో ఒక ఖ్యాతిని ఏర్పరచుకొని మానుకోట కీర్తిని విశ్వవ్యాప్తం చేసిన ఘనకీర్తి చక్రికే దక్కుతుందని కొనియాడారు. చక్రి విద్యార్థిగా ఉన్న సమయంలో ఏబివిపిలో విద్యార్థి నాయకుడిగా ఉండి తనతో కలిసి విద్యారంగ సమస్యల పట్ల ఎన్నో ఆందోళన కార్యక్రమాలు నిర్వహించినట్లు చక్రితో తనకున్న స్నేహబంధాన్ని గుర్తు చేసుకున్నారు. ఏదేమైనా చిన్న వయస్సులో సినీ జగత్తులో తనకంటూ ఒక పేజీని లిఖించుకొని తిరిగిరాని లోకానికి వెళ్లారన్నారు. ఈ కార్యక్రమంలో సాగర్ రామరాజు, ఘంటా శ్రీనివాసరావు, పొన్నం బాలక్రిష్ణ, కొలువుల మల్లేష్, తాడూరి భద్రయ్య, తదితరులు పాల్గొన్నారు.

## మహబూబాబాద్ వార్త



మహబూబాబాద్, తొర్రూరు

## జోడో యాత్రకు 100 రోజులు

### మానుకోటలో కాంగ్రెస్ అద్వర్యంలో ప్రదర్శన



ప్రభాతవార్తప్రతినిది మహబూబాబాద్

రాహుల్ గాందీ చేపట్టిన జోడో యాత్ర గురువారం నాటికి 100రోజులు పూర్తి కావడంతో అ యాత్రకు మద్దతుగా కాంగ్రెస్ పార్టీ ఎస్టీసెల్ రాష్ట్ర కార్యదర్శి

వెంకట్ నాయక్ నాయకత్వంలో గురువారం జిల్లాకేంద్రంలోని నర్సంపేటరోడ్డునుండి అంబెద్కర్ సెంటర్ వరకు ప్రదర్శన చేపట్టారు. రాహుల్ చేపట్టిన జోడో యాత్రలో ప్రారంభంనుండి రాహుల్‌తో కలిసి మన జిల్లావాసి కాంగ్రెస్ అనుబంద అల్ ఇండియా అదివాసి జాతీయ ఉపాద్యక్షుడు బెల్లయ్యనాయక్ ఈయాత్రలో కొనసాగుతున్నాడు. దీంతో ఈ ప్రాంతంలోని కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు నాయకులు ఈయాత్ర ద్విగిజయంగా కొనసాగాలని కోరుతూ ప్రదర్శన చేశారు. మన జిల్లావాసి రాహుల్ యాత్రలో ఉంటూ తాను 100రోజులు పూర్తి చెయ్యడం సంతోషంగా ఉందని పట్టుదలతో జోడో యాత్రలో ముందుకు సాగుతున్న బెల్లయ్యనాయక్‌ను కాంగ్రెస్ కార్యకర్తలు అబినందనలు తెలిపారు. 100రోజులు పూర్తి అయిన సందర్బంగా ఈయాత్రకు సంఘీబావంగా కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పెద్దఎత్తున పాల్గొన్నారు.

## స్వచ్ఛ సర్వేక్షన్ బ్రాండ్ అంబాసిడర్‌గా రాజమౌళి



మహబూబాబాద్, డిసెంబర్ 15, ప్రభాతవార్త: స్వచ్ఛ సర్వేక్షన్ 2023 కార్యక్రమంలో భాగంగా జిల్లా కేంద్రంలో మున్సిపల్ కార్యాలయంలో స్వచ్ఛ సర్వేక్షన్ బ్రాండ్ అంబాసిడర్‌గా మహబూబాబాద్ మండలంలోని జంగిలిగొండ గ్రామానికి చెందిన జబర్దస్త్ కమెడియన్ గడ్డం రాజమౌళిని గురువారం ఎన్నుకోవడం జరిగింది. ఈ సందర్భంగా రాజమౌళి మాట్లాడుతూ ఈ నా ఎన్నికకు సహకరించిన ప్రతి ఒక్కరికి పేరుపేరున కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమీషనర్ ప్రసన్న రాణి, స్వచ్ఛ సర్వేక్షన్ నోడల్ ఆఫీసర్ శ్రీధర్, హెల్త్ అసిస్టెంట్ లత, వార్త జిల్లా ఛీఫ్ బ్యూరో మద్దినేని గుట్టయ్య, మనోహర్, గాయకుడు బండ వెంకన్న, మున్సిపల్ సిబ్బంది, పాల్గొన్నారు.

## సమన్వయంతో విధులు నిర్వహించాలి




మరిపెడ, డిసెంబర్ 15, ప్రభాతవార్త: ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో పనిచేస్తున్న ఆశా ఆరోగ్య కార్యకర్తలు సమన్వయంతో విధులు నిర్వహించి ప్రభుత్వ దావఖానాలపై ప్రజలకు నమ్మకం కల్గించేవిధంగా వ్యవహరించాలని జిల్లా ఉపవైద్యాధికారి అంబరీష అన్నారు. గురువారం మున్సిపాలిటీ కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో డా॥ రవినాయక్ ఆధ్వర్యంలో మరిపెడ, ఉగ్గంపల్లి, దంతాలపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో పనిచేస్తున్న ఆశా, ఆరోగ్య కార్యకర్తలకు మూడు రోజులు శిక్షణ తరగతులను తొర్రూరు డిప్యూటి వైద్యాధికారి మురళీధర్‌తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ ఆశా, ఆరోగ్య కార్యకర్తల ప్రాథమిక ఆరోగ్య బుగ్మతలు, వృద్ధాప్యంలో వచ్చే వ్యాధులు, ఆకస్మికంగా వచ్యే వ్యాధులైన అల్సర్, గ్యాస్ వ్యాధులపై పూర్తి స్థాయిలో అవగాహన కలిగి ఉండాలన్నారు. మాతా శిశు సంరక్షణపై ప్రత్యేక శ్రద్ధ చూపాలన్నారు. ఈ కార్యక్రమంలో నోడల్ అధికారి మంగమ్మ, సిబ్బంది కృష్ణార్జున్, శ్రీనివాస్, కోటేశ్వరి, కళావతి, రాధాకుమారి, రమణ, శాంత, తదితరులు పాల్గొన్నారు.

## సమాజ సేవలో స్వచ్ఛంద సంస్థలు ముందుండాలి

మహబూబాబాద్ రూరల్, డిసెంబర్ 15, ప్రభాతవార్త:



సమాజంలో ఏదో ఒక రూపంలో స్వచ్ఛంద సంస్థలు తమ వంతు బాధ్యతగా ప్రజలకు సేవలందించాలని ఎమ్మెల్యే బానోత్ శంకర్ నాయక్ అన్నారు. గురువారం జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఇటీవల ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని నెల్లూరి జిల్లాలో ప్రపంచ మానవ హక్కుల దినోత్సవాన్ని పురస్కరించుకొని సమాజసేవ పురస్కార ఉత్తమ అవార్డును జిల్లా కేంద్రానికి చెందిన సంఘ జిల్లా వర్కింగ్ చైర్మన్ ఇరుగు సతీష్‌ను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ జిల్లా యూత్ అధ్యక్షులు యాళ్ల మురళీధర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

..........................

## ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం



కురవి, డిసెంబర్ 15, ప్రభాతవార్త: రైతులు తాము పండించిన వరి ధాన్యాన్ని దళారులను ఆశ్రయించకుండా కొనుగోలు కేంద్రాలకు తరలించాని మార్కెట్ కమిటీ చైర్మన్ బజ్జూరి ఉమా పిచ్చిరెడ్డి అన్నారు. గురువారం కొత్తూరు సి గ్రామంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన అనంతరం ఆయన మాట్లాడుతూ రైతులు పండించిన ధాన్యాన్ని శుభ్రం చేసి ఆరబెట్టి ఆ ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు ఆశ్రయించకుండా అందులోని తేమ శాతాన్ని పరిశీలించిన అనంతరం రైతులు కేంద్రాలకు తరలించాలన్నారు. రైతులు తమ పట్టాదారు పాస్ పుస్తకం, బ్యాంకు ఖాతా, ఆధార్ కార్డు ఐకెపి సిబ్బంది అందచేసినట్లైతే రైతుల ఖాతాలోకి నేరుగా జమ అవుతా యన్నారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసి బండి వెంకట్ రెడ్డి, ఎంపీపి పద్మావతి రవి నాయక్, సర్పంచ్ గంగాధర్ రెడ్డి, పాల్గొన్నారు.

## గణిత శాస్త్రంలో విద్యార్థుల ప్రతిభ



కురవి, డిసెంబర్ 15, ప్రభాతవార్త: మండల స్థాయిలో గణిత శాస్త్రంపై విద్యార్థుల్లో ప్రతిభను వెలికితీసేందుకు నేరడ హైస్కూల్ నందు విద్యార్థులకు పోటీ పరీక్షలు నిర్వహించారు. గురువారం హైస్కూల్‌లో గణితశాస్త్ర పితామహుడు రామానుజన్ గణిత శాస్త్ర ప్రావీణ్యాన్ని గురించి వివరించారు. మోక్షగుండం విశ్వేశ్వరయ్య సొసైటీ మెంబర్ సయ్యద్ ఖాజా విద్యార్థులకు పోటీపరీక్షలు నిర్వహించిన అనంతరం అందులో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో మాధవాచారి, ఇంచార్జి ప్రధానోపాధ్యాయులు ఎండి వహీద్, సలీం, లక్ష్మయ్య, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణలో కాషాయ జెండాను ఎగరనివ్వం

### సీపీఎం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం

తిరుమలాయపాలెం, , ప్రభాతవార్త : రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో మతతత్వ బీజేపీ పార్టీని ఓడించేందుకు ముందుకి వచ్చే అన్ని శక్తులతో కలిసి ముందుకు వెళ్తామని సీపీఎం తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం అన్నారు. పిండిప్రోలు గ్రామంలో గురువారం పార్టీ సమావేశంలో తమ్మినేని మాట్లాడుతూ మత విద్వేశాలను రెచ్చగొడుతున్న కాషాయ జెండాను తెలంగాణ రాష్ట్రంలో ఎగరనివ్వమన్నారు. భారతీయ రాష్ట్ర సమితి కూడా బీజేపీకి వ్యతిరేకంగా పోరాడిన బీఆర్ఎస్‌తో కూడా కలిసి పోటీ చేస్తామని స్పష్టం చేశారు. వీర తెలంగాణ సాయుధ పోరాట వారసత్వమున్న తెలంగాణ రాష్ట్రంలో మతోన్మాద బీజేపీని ప్రజలు కచ్చితంగా వ్యతిరేకిస్తారని మునుగోడు ఉప ఎన్నికల్లో నిరూపించబడిందని తెలిపారు. రానున్న అసెంబ్లీ ఎన్నికల్లోను అలాంటి ఫలితాలే వస్తాయని ఆశాబావం వ్యక్తం చేశారు. పొత్తు ఉన్నా లేకున్నా పాలేరు నియోజకవర్గంలో సీపీఎం అభ్యర్ధి పోటీ చేస్తాడని కార్య కర్తలు అందరూ సిద్దంగా ఉండాలని పిలుపునిచ్చారు. 98కుటుంబాలు తమ్మినేని వీరభద్రం సమక్షంలో సీపీఎం పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో బండి రమేష్, షేక్ బషీరుద్దీన్, అంగిరేకుల నర్సయ్య, నాగేశ్వరరావు, పద్మనాభల సుధాకర్, పాల్గొన్నారు.

## గణిత ప్రతిభా పాటవ పరీక్ష

బయ్యారం డిసెంబరు 15 ప్రభాతవార్త:



తెలంగాణ గణిత ఫోరం బయ్యారం మండల శాఖ అద్వ ర్యం లో గురువారం జడ్‌పిఎస్ఎస్ పాఠశాలలో మండల స్థాయి గణిత ప్రతిభా పాటవ పరీక్ష నిర్వహించారు. ఇందులో ఇంగ్లీష్ మీడియం విద్యార్థి డి నంద కిషోర్‌కు మొదటి బహుమతి, యస్ విష్ణువర్దన్‌కు ద్వితీయ బహుమతి, ఏ అర్జున్‌కు తృతీయ బహుమతి ఈముగ్గురు విద్యార్థులు కూడా జడ్‌పిఎస్ఎస్ బయ్యారం కు చెందిన వారు కాగ, తెలుగు మీడియంలో జడ్‌పిఎస్ఎస్ వెంకట్రాంపురం చెందిన జి లక్ష్మికి మొదటి బహుమతి, కెజి బివిబయ్యారం, జడ్‌పిఎస్ఎస్ ఉప్పలపాడుకు చెందిన ఓ.సంధ్య, ఎన్. ప్రవలికలు సంయుక్తంగా గెలుచుకున్నారు. ఈకార్యక్రమంలో గణిత ఫోరం మండల అధ్యక్షుడు వి. లింగరాజు, ఫోరం బాద్యులు కొమిరె ఉప్పలయ్య, ఈ.రామనాధం, ఈ. లక్ష్మి, నారాయణ, టి శ్రీదేవి, కే.మహేందర్, సిహెచ్ మధు పాల్గొన్నారు.

## ఎఐపికెఎస్ రాష్ట్రకమిటి సభ్యుడిగా ఉమ్మగాని

బయ్యారం డిసెంబరు15 ప్రభాతవార్త:



ఈనెల 14న కొత్తగూడెం జిల్లాకేంద్రంలో రాష్ట్ర జనరల్ కౌన్సిల్ జరగగా ఈకౌన్సిల్‌లో బయ్యారంకు చెందిన ఉమ్మగాని సత్యంను అఖిల బారతప్రగతిశీల వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర సభ్యునిగా ఎన్ను కున్నారు. సత్యం గత అనేక సంవత్సరాలుగా యంఎల్ పార్టీలో పనిచేస్తూ అనేక నిర్బందాలను పోలీసుల చిత్రహింసలను భరించి జైళ్లకు వెళ్లినా, పార్టీనే అంటిపెట్టుకుని ఉన్నాడు. ఎన్‌డి నుండి విడిపోయి ప్రజాపంథాగా ఏర్పడగా సత్యం ప్రజాపంథా పార్టీవైపుగా ఉన్నాడు. జిల్లానాయకుడుగా ఎదిగిన సత్యంను ప్రజాపంథా అనుబంద ఎఐపికెఎస్ రాష్ట్రకమిటి సభ్యుడిగా ఎన్నుకున్నారు.

## బిర్యానీ సెంటర్ ప్రారంభం

బయ్యారం డిసెంబరు 15ప్రభాతవార్త:



బయ్యారం మండల కేంద్రంలోని బస్టాండ్ సెంటర్‌లో గురువారం అర్.కె బిర్యానీ సెంటర్‌ను టిఆర్ఎస్ జిల్లానాయకులు అంగోత్ శ్రీకాంత్ నాయక్ ప్రారంబించారు.

# తొర్రూరు వార్త

## ఘనంగా సర్దార్‌వల్లభాయి పటేల్ వర్ధంతి

*నెల్లికుదురు, డిసెంబర్ 15, ప్రభాతవార్త*



భారతదేశ ఉక్కు మనిషిగా పేరుగాంచిన సర్దార్‌వల్లభాయి వర్ధంతి వేడుకను మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ మండల మైనార్టీ సెల్ అధ్యక్షులు ఎండి అజ్గర్‌అలీ అధ్వర్యంలో సర్దార్‌వల్లభాయి పటేల్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నిర్వహించగా, ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా విచ్చేసిన మండల అధికార ప్రతినిధి మౌనేందర్, కిసాన్‌సెల్ మండల అధ్యక్షులు సలుగు పూర్ణచందర్‌లు పాల్గొని మాట్లాడుతూ......ఇంగ్లాండులో బారిష్టర్ పట్టాపుచ్చుకుని స్వదేశానికి తిరిగివచ్చి దేశంలో జరుగుతున్న జాతీయోద్యమానికి ఆకర్షితుడై, బ్రిటీష్ వారికి వ్యతిరేఖంగా మహాత్మగాంధీ నేతృత్వంలో జరుగుతున్న స్వాతంత్రోద్యమంలో పాలుపంచుకున్నాడన్నారు. 1931లో జరిగిన భారత జాతీయ కాంగ్రెస్ మహాసభకు అధ్యక్షత వహించారన్నారు. స్వాతంత్ర్యానంతరం జవహార్‌లాల్ నెహ్రూ మంత్రి మండలిలో హోంశాఖ మంత్రిగా, ఉప ప్రధాన మంత్రిగా విధులు నిర్వహించాడన్నారు. ఈ రోజున ఆయన స్మృతులను తలచుకుంటూ వర్ధంతిని జరపుకోవడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు వరిపెల్లి పూర్ణచందర్, ఎచ్ మల్లేష్, తూళ్ళ ప్రణయ్, ఆకుల కోంరెల్లీ, ఎస్టీసెల్ నాయకులు గుగులోతు మంగిలాల్, లాల్‌సింగ్, తిరుపతి, జై భీం గ్రామశాఖ అధ్యక్షులు రజిని, ఇస్లావత్ రామోజీ తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి ఎన్ఎస్ఎస్ యూత్ ఫెస్టివల్‌కు ఎంపికైన నిహారిక

*లక్ష్మీదేవిపల్లి, డిసెంబర్ 15 - ప్రభాతవార్త:*

కాకతీయ యూనివర్సిటీ బుధవారం నిర్వహించిన ఎన్ఎస్ఎస్ యూనివర్సిటీ యూత్ ఫెస్టివల్‌లో మండలంలోని వివేకవర్ధని డిగ్రీ, పీజీ కళాశాల విద్యార్థిని వై.నిహారిక క్లాసికల్ డాన్స్ విభాగంలో ప్రథమ స్థానంలో నిలిచింది. అదే విధంగా రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైంది. ఈ నెల 16,17 తేదీల్లో జరిగే యూనివర్సిటీ స్థాయి పోటీల్లో పాల్గొననున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థిని నిహారికను కళాశాల చైర్మన్ లయన్ ఎంవీ చౌదరి, సీఈవో చైతన్యకృష్ణ, ప్రిన్సిపాల్ సతీష్, డీన్ సాయికృష్ణ, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం కో అధికారి మల్లేష్, ప్రవీణ్, వెంకటేశ్వరరావులు పాల్గొన్నారు.

## శ్రీవెంకటేశ్వరస్వామికి సింహాసనం మకరతోరణం బహుకరణ

*గార్ల, డిసెంబర్15 ప్రభాతవార్త:*



గార్ల శ్రీవెంకటేశ్వరస్వామికి హైదరాబాద్‌కు చెందిన భక్తులు ఆలేటి రాంమ్మూర్తి ఇంధిర దంపతులు, స్వామివారికి సింహాసనంను, మండల కేంద్రానికి చెందిన భక్తులు పుల్లఖండం సతీష్‌కుమార్ ఉమాదేవి దంపతులు, వేమిశెట్టి శ్రీనివాస్ కవిత దంపతులు, పుల్లఖండం వేణుగోపాల్ కవిత దంపతలు, పుల్లఖండం వేణుగోపాల్ మాధవి, దంపతులు, రమేష్‌బాబు, మల్లేశ్వరీ కలిసి స్వావారికి వెండిమకరతోరణాన్ని బహుకరించారు. గురువారం స్థానిక వెంకటేశ్వరస్వామి ఆలయంలో స్వామివారిని దర్శించుకొని అభిషేకాలు జరిపించి పట్టువస్త్రాలు సమర్పించి పూలమాలలతో ప్రత్యేకంగా అలంకరించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ అర్చకులు రామాయణం మధుస్వామి ప్రత్యేక పూజలు నిర్వహించి వేదమంత్రోత్సరణాలతో భక్తులు సమర్పించిన సింహాసనం, మకరతోరణాన్ని స్వామివారికి అలంకరించారు. పుల్లఖండం రాంబాబు, పుల్లఖండం విద్యాసాగర్, కనకశేఖరం, తదితరులున్నారు.

## ముక్కోటి ఏర్పాట్లను పరిశీలించిన ఆర్డీవో, తహసిల్దార్

*భద్రాచలం ప్రభాతవార్త:*



భద్రాచలంలో జనవరి 1,2వ తేదీలలో జరిగే ముక్కోటి, తెప్పోత్సవం మహోత్సవాలు అత్యంత ఘనంగా నిర్వహించనున్నారు. తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మక ప్రత్యేక ఏర్పాటు, ఈ యేడు పెద్ద ఎత్తున భక్తులు వస్తారనే అంచనాతో భద్రాచలంలో సకల ఏర్పాట్లు చేయడం జరుగుతుంది. అందులో భాగంగా గురువారం భద్రాచలం రెవెన్యూ డివిజనల్ అధికారిణి రత్న కళ్యాణి, భద్రాచలం తహసీల్దార్ శ్రీనివాస్ యాదవ్‌లు రామ భక్తుల రాకకై వారి వాహనాలకు పార్కింగ్ ప్రాంతాలను పరిశీలించారు. భక్తులకెవ్వరికి ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా ప్రత్యేక చర్యలు చేపడుతున్నట్లు తెలియజేశారు. పార్కింగ్ ప్రాంతాలుగా ఐదింటిని గుర్తించారు. బ్రిడ్జి పాయింట్లు రెండు, మిధిలా స్టేడియం వెనుక మరొకటి, మార్కెట్ యార్డ్‌లో ఒకటి, కొత్త మార్కెట్ మరొకటి, కూనవరం రోడ్డులో ఒకటి ఇలా వాహనాల పార్కింగ్‌కు మొత్తం ఐదిటిని గుర్తించినట్లు తెలియజేశారు.

## వీరస్వామి కుటుంబానికి ఆర్థిక సాయం

*బూర్గంపహాడ్ ప్రభాతవార్త:*



బూర్గంపహాడ్ మండల కేంద్రంలోని గౌతమ్‌పురం కాలనీకి చెందిన కేసుపాక వీరస్వామి ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. మృతుని కుటుంబానికి గురువారం కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ యువ నేత బట్ట మల్లయ్య చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ బట్ట విజయ్‌గాంధీ నగదు రూపంలో ఆర్థిక సాయం అందజేశారు. కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. కాంగ్రెస్ పార్టీ కుటుంబానికి అండగా ఉంటుందని తెలిపారు. స్థానిక వార్డు సభ్యులు డేగల ధర్మయ్య, స్థానిక యూత్ ఐకాన్ భజన ప్రసాద్, సారధి, హరీష్ యాదవ్, వెంకీ, మహేష్, అజయ్, జంపన్న, సాయి, వంశి పాల్గొన్నారు.

## దీక్షలు పూర్తిచేసుకుని శబరిమల యాత్రకు బయలుదేరిన అయ్యప్ప స్వాములు

*బూర్గంపహాడ్ ప్రభాతవార్త:*



మండల కేంద్రంలో అయ్యప్ప మాల ధారణ వేసుకున్న స్వాములు దీక్ష పూర్తి చేసుకొని గురువారం మధ్యాహ్నం శబరిమల యాత్రకు బయలుదేరారు. రమేష్ గురుస్వామి ఆధ్వర్యంలో 41 రోజులపాటు ప్రత్యేక శ్రద్ధలతో పూజలు నిర్వహించి అయ్యప్పను స్మర్మించుకుంటూ పవిత్రమైన దీక్షను పూర్తిచేసుకున్నారు. విజయవంతంగా దీక్షను ముగించుకొని శబరిమల తీర్ధయాత్రలకు ఇరుముళ్ళు నెత్తిన ఎత్తుకొని గ్రామ పురవీధులలో పాదయాత్రగా ఊరేగింపు నిర్వహించారు. స్వామి, మహిళలు, గ్రామస్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## ఘనంగా పొట్టిశ్రీరాములు వర్ధంతి

*పాల్వంచ, డిసెంబర్ 15 - ప్రభాతవార్త:*



తెలుగువారి ముద్దుబిడ్డ అమరజీవి పొట్టిశ్రీరాములు 70వ సంవత్సరం వర్ధంతి సందర్భంగా హైస్కూల్‌రోడ్‌లోని పొట్టి శ్రీరాములు విగ్రహం వద్ద పూలమాల వేసి నివాళులర్పించారు. పాల్వంచ పట్టణ ఆర్యవైశ్య మహాసభ అద్యక్షుడు చలువాది ప్రకాష్ మాట్లాడుతూ... తెలుగు మాట్లాడుతున్న ఆంధ్ర రాష్టం కోసం తన ప్రాణాలను సైతం లెక్కచేయకుండా ప్రాణం పోయేంత వరకు ఆమరణ నిరాహర దీక్ష చేసి తెలుగుభాషా ప్రాతిపదికన ఆంధ్ర రాష్టం ఏర్పడిందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో తాటికొండ సురేష్, పెండ్యాల రోజాలక్ష్మీ, వంకధార కుమార్, ఉప్పల వెంకటేశ్వర్లు, కూల్‌డ్రింక్‌షాప్ వెంకన్న, ఆరెంజ్ మెడికల్ శ్రీనివాస్, బచ్చు మూర్తి, చావా సంతోష్, పెండ్యాల విజేందర్, రమేష్‌లు పాల్గొన్నారు.

## నిజాయితీ కలిగిన నాయకుడిని కోల్పోయాం

### - ఎల్లంకి నారాయణ సంతాపసభలో కూనంనేని

*జూలూరుపాడు, డిసెంబర్ 15 - ప్రభాతవార్త:*




పార్టీ అభివృద్ధి కోసం శ్రమించిన నిజాయితీ గల నాయకుడిని కోల్పోవడం బాధాకరమని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు అన్నారు. జూలూరుపాడులో ఎల్లంకి నారాయణ సంతాపసభను గురువారం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ఈ ప్రాంత కమ్యూనిస్టు ఉద్యమంలో కీలకపాత్ర పోషించి పార్టీ అభివృద్ధి కోసం నిరంతరం శ్రమించాడని, నిజాయతీని నిబద్దత కలిగిన నాయకుడిని కోల్పోయామని, ఆయన మరణం ఈ ప్రాంత కమ్యూనిస్టు పార్టీకి తీరని లోటని, వారి ఆశయ సాధన కోసం కృషి చేయాలని కోరారు. భాగం హేమంతరావు, సాబీర్‌పాషా, చంద్ర నరేంద్రకుమార్, కొండపర్తి గోవిందరావు, దొండపాటి రమేష్, ఎర్రబాబు తదితరులు పాల్గొన్నారు.

## మహాసభలను జయప్రదం చేయండి

*సుజాతనగర్, డిసెంబర్ 15 - ప్రభాతవార్త:*

ఈ నెల 29వ తేదీన ఖమ్మం జిల్లాలో జరిగే వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర మూడవ మహాసభలను జయప్రదం చేయాలని వ్యవసాయ



కార్మిక సంఘం జిల్లా నాయకుడు గండమళ్ల భాస్కర్ పిలుపునిచ్చారు. గురువారం మండల కేంద్రంలో గోడపత్రికలను ఆవిష్కరించారు. జిల్లా కేంద్రంలోని సర్దార్ వల్లభాయ్ పటేల్ స్టేడియంలో ఈ మహాసభలు జరుగుతాయని, విజయవంతం చేయాలని కోరారు.

# అభివృద్ధి గురించి ప్రజలకు వివరించాలి

**బిఆర్ఎస్ ఆత్మీయ సమ్మేళనంలో ఎమ్మెల్యే**

*గూడూరు, డిసెంబర్ 15, ప్రభాతవార్త*



రాష్ట్రంలో టిఆర్ఎస్ ప్రభుత్వం ఆధ్వర్యంలో జరిగిన అభివృద్ధి, అమలు చేస్తున్న సంక్షేమ పథకాల గురించి ప్రజలకు వివరించాలని, ఇందుకొరకు పార్టీ నాయకులు, కార్యకర్తలు గడపగడపకు తిరిగి ప్రతి ఒక్కరిని కలవాలని మహబూబాబాద్ ఎమ్మెల్యే బానోతు శంకర్‌నాయక్ కోరారు. మండలంలోని అప్పరాజుపల్లి గ్రామ శివారులో గురువారం నిర్వహించిన మండల బిఆర్ఎస్ ఆత్మీయసమ్మేళన సభలో ఆయన మాట్లాడారు. మండలంలోని సుమారు 20 గ్రామాల నుండి పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులను సమావేశ పరచిన ఈ కార్యక్రమానికి విచ్చేసిన ఎమ్మెల్యేకు ఘన స్వాగతం పలికారు. అనంతరం జరిగిన సభలో ఆయన మాట్లాడుతూ గ్రామాలలో ఇంటింటికి తిరిగిన సందర్భంగా ఓటర్ల సమస్యలను ఓపిగా అడిగి తెలుసుకోవాలని, చిన్నచిన్న సమస్యలుంటే అక్కడికక్కడే పరిష్కరించి మిగతావి తన దృష్టికి తేవాలని కోరారు. బూత్ కమిటీలను వేసుకొని పార్టీ బలోపేతానికి కృషి చేయాలన్నారు. పార్టీ శ్రేణులు కుటుంబ సభ్యులుగా మెదులుతూ తమకు ఎదురయ్యే సమస్యలను సామరస్యంగా ప్రశాం తంగా పరిష్కరించుకోవాలన్నారు. వచ్చే సాధారణ ఎన్నికల్లో గూడూరు మండలం నుండి బిఆర్ఎస్‌కు భారీ మెజారిటీ లభించేలా కృషి చేయాలని విజ్ఞప్తి చేసారు. ఇదిలా ఉండగా ఆత్మీయసమే ్మళన సభకు ముందు మండలంలోని మర్రిమిట్ట గ్రామంలో బిఆర్ఎస్‌లో చేరికల కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే అక్కడ బిఆర్ఎస్ జెండాను ఎగురవేసారు. పార్టీలో చేరిన వారికి గులాబీ కండువాలు కప్పి ఆహ్వానించారు. ఈ కార్యక్రమాల్లో బిఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు బీరవెల్లి భరత్‌కుమార్‌రెడ్డి, జెడ్పీ కోఆప్షన్ సభ్యుడు ఎండి కాసిం, పిఎసిఎస్ చైర్మన్ చల్ల లింగారెడ్డి, వైస్‌ఎంపిపి ఆరె వీరన్న, పార్టీ మండల అధ్యక్ష, కార్యదర్శులు వెంకటకృష్ణారెడ్డి, సురేందర్, ఎంపిటిసిల ఫోరం అధ్యక్షుడు కిషన్, సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడు ముక్కా లక్ష్మణ్‌రావు, వర్కింగ్ ప్రసిడెంట్ సంపత్‌రావు, రహీం, సమ్మక్క, కటార్‌సింగ్‌లతో పాటు పలువురు ఆ పార్టీ ఎంపిటిసి సభ్యులు, సర్పంచ్‌లు ఇతర ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.



# పేదలకు ఇంటి స్థలాలు కేటాయించి డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు కట్టించాలి

*సారపాక, ప్రభాతవార్త:*



బూర్గంపహాడ్ మండలంలో గోదావరి నది వరద ముంపు బాధితులు ఈనెల 18న సారపాకలో ప్రజా ప్రదర్శన అనంతరం గోదావరి నదిలో జల దీక్ష చేయనున్నట్లు గోదావరి నది వరద ముంపు బాధితుల పోరాట కమిటి, నిరుపేదలకు గృహకల్ప సాధన కమిటి తెలిపారు. మండల పరిధిలోని మణుగూరు క్రాస్ రోడ్ వద్ద గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ.. వరద బాధితుల డిమాండ్లను తక్షణమే పరిశీలించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. జూలై 17న ముఖ్యమంత్రి ఇచ్చిన హామీని వెంటనే నెరవేర్చాలని సారపాక, కృష్ణసాగర్ పరిసర ప్రాంతంలోని ప్రభుత్వ భూమిని శాశ్వత ఇంటి స్థలాలకు కేటాయించాలని డిమాండ్ చేశారు. పినపాక, భద్రాచలం నియోజకవర్గాల పరిధిలో ఇండ్లులేని నిరుపేదలను గుర్తించి ప్రభుత్వ భూములల్లో డబుల్ బెడ్రూమ్ ఇండ్లు కట్టించి ఇవ్వాలని ప్రభుత్వాన్ని కోరారు. రెవెన్యూ, ఫారెస్టు భూముల మధ్య హద్దులను నిర్ణయించాలని, స్వంత ఇంటి స్థలాలున్న వారికి రూ.3 లక్షలు గృహనిర్మాణానికి ఆర్థిక మద్దతుతో 120 రోజులుగా ఇంటి స్థలాల కోసం వరద బాధితులు, ఇతర పేదలు చేస్తున్న సారపాక, మణుగూరు క్రాస్ రోడ్డులో నిరవధిక నిరసన దీక్షకు మద్దతు తెలపాలని కోరారు. ఈ కార్యక్రమంలో అఖిలభారత రైతు కూలీ సంఘం జిల్లా అధ్యక్షులు బానోతు హుక్లా, ప్రగతిశీల మహిళా సంఘం జిల్లా అధ్యక్షురాలు పెదగొని ఆదిలక్ష్మి, సిపిఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ నాయకులు పొన్నంచంద్, జక్కం కొండలరావు, వరద బాధితుల పోరాట కమిటీ అధ్యక్షులు ముత్యాల సత్యనారాయణ, ఉమ్మడి ఖమ్మం జిల్లా నిరుపేదల గృహ కల్ప సాధన కమిటీ అధ్యక్షులు కొండపనేని కృష్ణయ్య, వరద బాధితులు పాల్గొన్నారు.

# షిలోహు మినిస్ట్రీస్ ఆధ్వర్యంలో గ్రాండ్ క్రిస్మస్ వేడుకలు

**-120 మంది పాస్టర్లకు**

**నూతన వస్త్రాలు, బైబిల్స్ అందజేత**

*బూర్గంపహాడ్ ప్రభాతవార్త:*




హైదరాబాద్‌కు చెందిన షిలోహు మినిస్ట్రీస్ వ్యవస్థాపకులు పాస్టర్ మోజెస్ ఆధ్వర్యంలో మండల కేంద్రమైన బూర్గంపహాడ్‌లో గల సీయోను ప్రార్ధనా మందిరంలో గురువారం గ్రాండ్ క్రిస్మస్ వేడుకలు భక్తి ప్రపత్తులతో నిర్వహించారు. ఈ సందర్భంగా బూర్గంపహాడ్, కుక్కునూరు, వేలేరుపాడు, భద్రాచలం, ఎటపాక, విఆర్‌పురం, కూనవరం మండలాలకు చెందిన 120 మంది పాస్టర్లకు క్రిస్మస్ పండుగ సందర్భంగా రూ.2 లక్షల విలువ గల నూతన పట్టువస్త్రాలు, నూతన బైబిల్‌లను పంపిణీ చేశారు. అనంతరం పాస్టర్ మోజెస్ ములక మాట్లాడుతూ.. క్రీస్తు చూపిన ప్రేమను ప్రజలందరికీ పంచాలని, క్రిస్మస్ అంటే క్రీస్తును ఆరాధించటంతో పాటు తమకున్న దాన్ని ఇతరులకు పంచడమేనని ఆయన అన్నారు. దేశాన్ని, రాష్ట్రాలను పరిపాలిస్తున్న పాలకుల కోసం, అధికారుల కోసం క్రైస్తవులు ప్రార్ధనలు చేయాలని ఆయన అన్నారు. ఈ సందర్భంగా ప్రత్యేక గీతాలను ఆలపించారు. ప్రత్యేక ప్రార్ధనలను చేశారు. అదేవిధంగా షిలోహు మినిస్ట్రీస్ వ్యవస్థాపకులు మోజెస్ ములకతల్లి పుష్పమ్మ 83వ పుట్టినరోజు సందర్భంగా ప్రత్యేక కేకును కట్ చేసి, మిఠాయిలు పంచిపెట్టారు. ఈ ప్రార్ధన సమావేశానికి స్థానిక సంఘ కాపరి పాస్టర్ డి.పెద్దారావు అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమంలో షిలోహు మినిస్ట్రీస్ బృందం పాస్టర్ సైమన్, పాస్టర్ టి.జాషువా, బ్రదర్ స్టీవ్ ఏలియట్ ములక, ప్రేమ్‌కుమార్, రత్న లీలా, షాలేమ్ రాజ్, దేవారాజ్, మండలాల పాస్టర్ల టీం లీడర్లు డి.పెద్దారావు, కృపారత్నం, యాకోబు, సతీష్, టీ.ఎం.కుమార్ తదితరులు పాల్గొన్నారు.




## ఘనంగా పొట్టిశ్రీరాములు వర్ధంతి

*చంద్రుగొండ, డిసెంబర్ 15 - ప్రభాతవార్త:*



పొట్టిశ్రీరాములు ఆశయాలను కొనసాగిద్దామని ఆర్యవైశ్య సంఘం మండల అధ్యక్షుడు పసుమర్తి శేషగిరిరావు అన్నారు. గురువారం పొట్టిశ్రీరాములు వర్ధంతి వేడుకల సందర్భంగా బస్టాండ్ సెంటర్‌లోని పొట్టి శ్రీరాములు విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో కుక్కడపు రామారావు, హరి, నరేష్, సంకా కృపాకర్, వనమా శ్రీను, గణేష్, చిట్లూరి నాగేశ్వరరావు, సాయిబాబా, భూపతి శ్రీనివాసరావులు పాల్గొన్నారు.

## మ్యాథ్స్ టాలెంట్ టెస్టులో విద్యార్థుల ప్రతిభ

*చంద్రుగొండ, డిసెంబర్ 15 - ప్రభాతవార్త:*



జిల్లా గణితఫోరం ఆధ్వర్యంలో చంద్రుగొండ జెడ్పీహెచ్ఎస్‌లో మండల స్థాయి గణిత టాలెంట్ టెస్టును నిర్వహించారు. మండలం నుంచి పోకలగూడెం చంద్రుగొండ మద్దుకూరు కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం నుంచి మొత్తం 25 మంది విద్యార్థులు ఇంగ్లీష్ మీడియం తెలుగు మీడియం నుంచి పాల్గొని ప్రతిభ కనపర్చారు. మండలస్థాయిలో చంద్రుగొండ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నుంచి ఒక విద్యార్థిని, ఇంగ్లీష్ మీడియంలో చంద్రుగొండ హైస్కూల్ నుంచి తమన్న, ఎండీనబీలా తహెరి, రేణుశ్రీలు మొదటి స్థానం పొందారు. మ్యాథ్స్ టీచర్లు నరసింహారావు, శకుంతల, నరేష్, బి.రమేష్, పద్మలు నిర్వహించారు. హెచ్ఎం ఆనంద్‌కుమార్, సీనియర్ ఉపాధ్యాయులు మంజుశ్రీలు పాల్గొన్నారు.

## న్యాయవాది మృతికి మాలమహానాడు సంతాపం

*కొత్తగూడెం టౌన్, డిసెంబర్ 15 - ప్రభాతవార్త:*

ప్రముఖ న్యాయవాది గడిపల్లి సూర్యనారాయణ, సీనియర్ నాయకులు బూర్గుల ప్రకాశం మృతదేహాలను మాలమహానాడు నాయకులు సంతాపం తెలిపారు. రామవరంలోని నెహ్రూబస్తీకి చెందిన బూర్గుల ప్రకాశం, పంజాబ్‌గడ్డలోని సుజాతనగర్ ఎంపీడీవో వెంకటలక్ష్మీ భర్త, న్యాయవాది గడిపల్లి సూర్యనారాయణల మృతదేహాలకు పూలమాలలు వేశారు. వారి ఆత్మశాంతి కోసం మౌనం పాటించారు. మాలమహానాడు జిల్లా అధ్యక్షుడు పూల రవీందర్, ధన్బాద్ సర్పంచ్ బానోత్ రాందాస్, శ్రీకాంత్, మూర్తి, మోహన్, శివాలు, సోమరాజు, కృష్ణ, హరినాథ్, రాజు, నారాయణ, విజయ్, కార్తీక్, మాలవమానాడు నాయకులు పాల్గొన్నారు.



## సేంద్రీయ వ్యవసాయంతో అధిక దిగుబడులు

### మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు

**రాయపర్తి, డిసెంబర్ 15, ప్రభాతవార్త**

సేంద్రీయ వ్యవసాయంతో రైతులు అధిక దిగుబడులు పొందచ్చని పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు అన్నారు. గురువారం మండలంలోని రాగన్నగూడెం గ్రామంలో గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో తయారు చేసిన సేంద్రీయ ఎరువును సర్పంచ్ రెంటాల గోవర్దన్‌రెడ్డి, గ్రామస్తులతో కలిసి మంత్రికి అందజించారు. ఈ సందర్భంగా మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం వచ్చాక ముఖ్యమంత్రి కేసిఆర్ నాయకత్వంలో తెలంగాణ గ్రామాల స్వయం సమృద్ధిని సాధిస్తున్నాయని అన్నారు. గ్రామాలు పల్లె ప్రగతిలో గణనీయమైన వృద్ధి సాధిస్తూ అనేక అవార్డులు పొందుతూ.. సేంద్రీయ సాగులోనూ తమ సత్తా చాటుతున్నాయని అన్నారు. సీఎం కేసిఆర్ మార్గదర్శనంలో తెలంగాణ పల్లెలు పచ్చగా మారాయని పసిడి పంటలు పండిస్తున్నాయని, ఇప్పుడు ఆరోగ్య తెలంగాణలో భాగంగా సేంద్రీయ వ్యవసాయంలోనూ ముందగులు వేస్తున్నారని తెలిపారు. సేంద్రీయ ఎరువులు తయారు చేసిన గ్రామస్తులను అభినందించి సేంద్రీయ ఎరువుల ప్యాకెట్ వారి నుంచి కొనుగోలు చేశారు. గ్రామపంచాయతీలు ఈ విధంగా సంపాదించి స్వయం సమృద్ధిలో విలసిల్లాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి జినుగు అనిమిరెడ్డి, జడ్పిటిసి రంగుకుమార్‌గౌడ్, బిఆర్ఎస్ అనిమిరెడ్డి, జడ్పిటిసి రంగుకుమార్‌గౌడ్, బీఆర్ఎస్ మండల పార్టీ మహిళా ఉపాధ్యక్షురాలు నవల, బిఆర్ఎస్ నాయకులు కంది ప్రభాకర్, చింతనెక్కొండ వీరాస్వామి, పంచాయతీ కార్యదర్శి లక్ష్మి పాల్గొన్నారు.



## కేటికే 6వ గనిలోకి దిగిన మైనింగ్ అధికారులు



**కోల్‌బెల్ట్, డిసెంబర్ 15, ప్రభాతవార్త**

భూపాలపల్లి ఏరియాలోని కేటికే 6వ గనిలోకి దిగి పనిస్థలాలను గురువారం మైనింగ్ శాఖ అధికారులు పరిశీలించారు. డిఎంఎస్ మెకానిక్ సుధీర్ బైసారియా ఆద్వర్యంలో అధికారులు సర్ఫేస్ హాలర్‌ను పరిశీలన చేసి మ్యాన్ రైడింగ్ పనితీరును అడిగి తెలుసకున్నారు. అండర్‌గ్రౌండ్‌లోనికి దిగి 1 సీం పనిస్థలాల వద్ద పని చేస్తున్న ఎస్‌డిఎల్ యంత్రాల పనితీరును పరిశీలించారు. ఈ సందర్భంగా రక్షణ సూత్రాలను పాటిస్తున్న వైనంను పరిశీలించగా మైనింగ్ అధికారి వెంట ఎస్ఓటుజిఎం వెంకటయ్య, డీజీఎం రమేష్‌బాబు, ఏజంట్ వెంకటేశ్వర్‌రావు, మేనేజర్ రామ్ భరోస్ మొహతో, సేఫ్టీ ఆఫీసర్ నాగరాజు, ఫిట్ ఇంజనీర్ అరుణ్‌కుమార్, వర్క్‌మెన్ ఇన్స్‌పెక్టర్ శ్రీనివాసరావులు ఉన్నారు.

## పట్టణం పచ్చదనం పరిశుభ్రంగా ఉండేందుకు ప్రణాళికాబద్ధంగా చర్యలు

### పురపాలకసంఘం అభివృద్ధిపై సమీక్షా సమావేశం – జిల్లా కలెక్టర్ సిహెచ్.శివలింగయ్య



**ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :**

జనగామ పట్టణం పచ్చదనం పరిశుభ్రతతో ఉండేందుకు ప్రణాళికాబద్ధంగా చర్యలు తీసుకుంటున్నట్లు జిల్లా కలెక్టర్ సిహెచ్.శివలింగయ్య తెలిపారు. గురువారం కలెక్టరేట్ మినీ కాన్ఫరెన్స్‌హాల్‌లో జనగామ పురపాలకసంఘం అభివృద్ధిపై అదనపు కలెక్టర్ ప్రఫుల్‌దేశాయ్, కమిషనర్ రజితలతో కలిసి జిల్లా కలెక్టర్ శివలింగయ్య సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ పట్టణాల అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటుందని అందులో భాగంగానే అనేక సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలను ప్రవేశపెడుతుందని వాటిని సక్రమంగా అమలుచేసే బాధ్యత క్షేత్రస్థాయి సిబ్బందిపై ఉందన్నారు. పట్టణంలో తెలంగాణ క్రీడాప్రాంగణాల పనులు వెంటనే పూర్తిచేసి వినియోగంలోకి తేవాలన్నారు. పల్లెప్రకృతి వనాలు ప్రతిరోజు సందర్శించి వాటి సంరక్షణ బాధ్యత పక్కాగా అమలు చేయాలని అన్నారు. హరితహారం కార్యక్రమంలో భాగంగా బ్యాగ్ ఫిల్లింగ్, చేసి సీడ్స్ సిద్ధం చేసుకోవాలన్నారు. హరితహారంలో నాటిన మొక్కలను వాటరింగ్ సాసరింగ్, పేనిషింగ్, బయోపేనిషింగ్ చేయాలన్నారు. బృహత్ పల్లె ప్రకృతి వనాలను వెంటనే పూర్తి చేయాలన్నారు. నర్సరీలో డిమాండ్‌లో ఉన్న మొక్కలను ప్లాంటేషన్ సిద్ధం చేయాలని అధికశాతం పండ్ల మొక్కలను నాటాలన్నారు. పట్టణంలో వైకుంఠ ధామం పనులను వెంటనే పూర్తి చేయాలని, వెజ్ నాన్‌వెజ్ మార్కెట్ ప్రాంతంలో ప్లాంటేషన్ పూర్తి చేయాలన్నారు. బస్తీ దవాఖాన సంబంధించిన పనులను త్వరగా పూర్తి చేయాలన్నారు. నగరంలో ఇంటిపనులు, నల్లాపనులు, ట్రేడ్ లైసెన్స్, పురపాలక సంఘం షాపులు, తదితర పన్నుల రూపంలో సంస్థకు రావాల్సిన రెవెన్యూని లక్ష్యంలోగా పూర్తిచేసి నగర అభివృద్ధికి కృషిచేయాలని కలెక్టర్ సంబంధిత సిబ్బందిని ఆదేశించారు. నగరంలో హైదరాబాద్ రూట్, సిద్ధిపేట, హన్మకొండ, సూర్యాపేట రూట్‌లలో జంక్షన్ల అభివృద్ధి చేసి జిల్లాస్వాగత తోరణాలు ఏర్పాటు చేయాలన్నారు. ప్రజల సౌకర్యార్థం పబ్లిక్ టాయిలెట్స్ ఏర్పాటుచేయాలని, డివైడర్లు, సెంట్రల్‌లైటింగ్ సిస్టమ్ వీధిలైట్లు ఎప్పటికప్పుడు తనిఖీ పాడైన విద్యుత్‌స్తంభాలు వేలాడే తీగలు ఉంటే వెంటనే సంబంధిత సిబ్బందికి తెలియపరిచి సరిచేయాలన్నారు. నగరంలో ప్రజల సౌకర్యార్థం వారాంతపు సంతలు ఏర్పాటు చేయాలన్నారు. నగరంలో డ్రైనేజీ వ్యవస్థ సక్రమంగా ఉండేవిధంగా చర్యలు తీసుకోవాలని, ప్రతీరోజు తడి చెత్త పొడిచెత్త వేరుచేసి డంపింగ్‌యార్డుకు తరలించాలన్నారు. నగరంలో జనన, మరణ వివరాలు నమోదు చేయాలన్నారు. ప్రభుత్వం ప్రవేశపెట్టిన టీఎస్‌బీపాస్ ద్వారా దరఖాస్తు చేసుకున్న దరఖాస్తులను పరిశీలించాలన్నారు. ప్లాస్టిక్‌రహిత జనగామ జిల్లాగా జనగామను మార్చాలని, ప్లాస్టిక్ వాడకం తగ్గించేందుకు అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. విధిగా నగరంలో రెస్టారెంట్లలో ఫాస్ట్‌ఫుడ్ సెంటర్లలో ఫుడ్‌సేఫ్టీ తనిఖీలు నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. పురపాలక సంఘానికి వివిధ పన్నుల రూపంలో వచ్చే ఆదాయాన్ని కేటాయించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. జనగామ పట్టణాన్ని పచ్చదనం, పరిశుభ్రత, ఆహ్లాదకరమైన వాతావరణంలో ఉండడానికి అధికారులు సంబంధిత శాఖల సిబ్బంది నిబద్ధతతో పనిచేయాలని కలెక్టర్ ఆదేశించారు. సమీక్ష సమావేశంలో పురపాలక సంఘం డిప్యూటీ ఎగ్జిక్యూటీవ్ ఇంజనీర్ చంద్రమౌళి, టౌన్‌ప్లానింగ్ అధికారి శ్రీధర్‌రెడ్డి, అసిస్టెంట్ ఇంజనీర్ మహిపాల్‌రెడ్డి, రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపాలిటీ అభివృద్ధి పనులను వేగవంతం చేయాలి

### అధికారులను ఆదేశించిన జిల్లా కలెక్టర్ కె. శశాంక



**మహబూబాబాద్, డిసెంబర్ 15, ప్రభాతవార్త:**

మున్సిపాలిటీ అభివృద్ధి పనులను వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ కె. శశాంక అధికారులను ఆదేశించారు. గురువారం జిల్లా కేంద్రంలోని కలెక్టర్ కార్యాలయంలో మున్సిపల్ కార్యకలాపాలపై మున్సిపల్ అధికారులు, రెవెన్యూ, ఇంజనీరింగ్ అధికారులతో అభివృద్ధి పనులపై సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ టిఫ్‌యుఐడి పనులు ప్రగతిని ఇంజనీరింగ్ అధికారులను అడిగి తెలుసుకున్నారు. మున్సిపల్ పనులకు కావల్సిన జిల్లాలోని మున్సిపాలిటీ పరిధిలోని ఆక్రమిత స్థలాలను త్వరితగతిన స్వాధీన పర్చుకోవాలన్నారు. అట్లే యాదవనగర్‌లోని ఖాళీ స్థలంలో వైకుంఠధామాలు, పల్లెప్రకృతి వనం చేపట్టాలన్నారు. అనంతరం వివేకానంద విగ్రహం, మథర్ థెరిస్సా విగ్రహం వద్ద అసంపూర్తిగా ఉన్న పనులను పూర్తి చేయాలన్నారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ అభిలాష అభినవ్, మున్సిపల్ కమీషనర్ ప్రసన్న రాణి, డిఈ ఉపేందర్, ఈఈ రంజిత్, తహశీల్దార్ నాగభవాని, తదితరులు పాల్గొన్నారు.

## ప్రతిభ చాటిన విద్యార్థులకు సన్మానం

**చెన్నారావుపేట, డిసెంబర్ 15, ప్రభాతవార్త**

క్రీడా పోటీల్లో ప్రతిభ చాటిన కస్తూర్బా గాంధీ గురుకులం విద్యార్థులను గురువారం ఘనంగా సన్మానించారు. గురుకులానికి చెందిన అంజలి, సుజాత, కావ్య, లక్ష్మి, అనే విద్యార్థినీలు ఇటీవల జరిగిన రాష్ట్ర స్థాయి హ్యాండ్ బాల్ క్రీడా పోటీల్లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచారు. ఇందులో అంజలి అనే విద్యార్థిని జాతీయ స్థాయి పోటీలకు ఎంపికైంది. ఈ మేరకు గురుకులంలో ఈ క్రీడాకారులకు ఘనంగా సన్మాన సభ చేపట్టారు. బిఆర్ఎస్ మండల యువ నాయకులు కంది కృష్ణచైతన్య ఆధ్వర్యంలో వారిని సన్మానించి జాతీయ స్థాయికి ఎంపికైన విద్యార్థినికి తనవంతు ప్రోత్సాహకంగా రూపాయలు మూడు వేల ఆర్థిక సహాయాన్ని అందించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతంలో ఇలాంటి ప్రతిబ కలిగిన విద్యార్థులకు తమవంతు సహకారం ఎల్లప్పుడు ఉంటుందన్నారు. ఇలాంటి వారిని ప్రోత్సహిస్తున్న ఉపాధ్యాయులను అభినందించారు. జాతీయ స్థాయిలో సైతం మరోసారి సత్తా చాటాలన్నారు. విద్యార్థులు చదువుతలో పాటు క్రీడా రంగాల్లో రాణించాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ కోఆప్షన్ సభ్యుడు ఎండి. రఫి, గురుకులం ప్రిన్సిపాల్ జ్యోతి, ఉపాధ్యాయినీలు తేజస్విని, శాహీనా, మంజుల, సబిత, రాజ్యలక్ష్మి, సరస్వతి, స్థానిక బిఆర్ఎస్ నాయకులు నర్మెట్ట సాంబయ్య, జంగిలి కిరణ్ తదితరలు పాల్గొన్నారు.



## మండల స్థాయిలో ఉన్నత పాఠశాల విద్యార్థులకు పోటీలు

**నల్లబెల్లి, ప్రభాతవార్త**

ఈ నెల 19న నోబెల్ శాంతి బహుమతి గ్రహిత కైలాష్‌సత్యార్థి రాకను పురస్కరించుకొని మండల స్థాయిలో వివిధ అంశాల్లో ఉన్నత పాఠశాల విద్యార్థులకు స్థానిక జిల్లా పరిషత్ సెకండరీ పాఠశాలలో పోటీలు నిర్వహించి విజేతలను ఎంపిక చేసినట్లు స్కూల్ కాంప్లెక్స్ అధికారి, స్థానిక ప్రధానోపాధ్యాయుడు ఏ.రామస్వామి పేర్కొన్నారు. వకృత్వ, వ్యాసరచన, చిత్రలేఖనం విభాగంలో జరిగిన ఈ పోటీ కార్యక్రమంలో వివిధ పాఠశాలల విద్యార్థులు పాల్గొనగా అందులో సీనియర్ జూనియర్ స్థాయిలో ముగ్గురు, ముగ్గురు విజేతలను ఎంపిక చేసినట్లు అనంతరం వారిని అభినందించినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో మేడపల్లి ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు రామచంద్రు, స్కూడేస్ ఉపాధ్యాయులు బుచ్చన్న, అశోక్, కార్యక్రమానికి న్యాయ నిర్ణేతలుగా శమంతా, భద్రినాథ్, స్వర్ణలత, శ్రీధర్‌బాబు, సంతోష్, శోభారాణి, మోహన్‌లాల్, వ్యవహరించారని సిఆర్‌పిలు వివిధ పాఠశాలల ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

## మారుమూల ప్రాంతాలకు మెరుగైన వైద్య సేవలు

### జిల్లా కలెక్టర్ కె. శశాంక

**మహబూబాబాద్, ప్రభాతవార్త:**

జిల్లాలోని మారుమూల ప్రాంతాలకు మెరుగైన వైద్య సేవలు అందేలా వైద్యాధికారులు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ కె. శశాంక ఆదేశించారు. గురువారం జిల్లా కేంద్రంలోని కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో మారుమూల ప్రాంతాలకు వైద్య సేవలు విస్తరింపచేయాలనే ఉద్దేశ్యంతో వైద్యాధికారులతో సమీక్షించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ జిల్లాలోని గూడూరు, గార్ల మండల కేంద్రాలలో ఉన్న ఆరోగ్య కేంద్రాలలో వైద్యసేవలు పనితీరు మెరుగు పర్చాల్సిన అవసరం ఉందన్నారు. జిల్లా కేంద్రంలోని వైద్యులను వారంలో రెండు రోజుల పాటు పిల్లల ఆరోగ్యం దంత వైద్యంపై వైద్య సేవలు అందించే విధంగా ఆసుపత్రిలో విధులు కేటాయిస్తామన్నారు. అదేవిధంగా పోస్టుమార్టం చేసేవిధంగా స్థలాన్ని ఏర్పాటుచేయాలని, ప్రతి ఆసుపత్రిలో రోగుల పరిశీలన తప్పనిసరిగా ఉండాలన్నారు. ఈ సమీక్షలో జిల్లా ఆసుపత్రి పర్యవేక్షకులు డా॥ వెంకట్రాములు, ఆర్ఎంవో వైదేహి, వైద్యులు వీరన్న, రాజేష్, తదితరులు పాల్గొన్నారు.

